RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 25.10.2024 | సంపుటి : 11 సంచిక : 104 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ గైర్హాజరు

భేటి వాయిదా వేసిన కమిటీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ మాధబి పురీ బచ్ గైర్హాజరయ్యారు. దేశంలోని నియంత్రణ సంస్థల పని తీరును సమీక్షించేందుకు సెబీ చీఫ్‌కు పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.

మిగతా 2లో..

దూసుకొస్తున్న 'దానా'

విశాఖపట్నం(జనంసాక్షి): బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుఫాన్.. ఎలాంటి బీభత్సం సృష్టిస్తుందని ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. దానా తుఫాన్ తీవ్ర తుఫాన్‌గా మారిందని వాతావరణశా ఖ అధికారులు అన్నారు.

మిగతా 2లో..

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి
కేబినెట్ సబ్‌కమిటీ

ఉద్యోగ సంఘాల జేఏసీతో సీఎం రేవంత్ రెడ్డి భేటి
పలు అంశాలపై ప్రతినిధులతో చర్చించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి. సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. జెఎసి ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, జేఏసీ ప్రతినిధులు. ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. 'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

ప్రభుత్వంపై నమ్మకముంది

సమస్యల పరిష్కారానికి సీఎం హామీ ఇచ్చారు
ఒకటి రెండు రోజుల్లో ప్రకటన చేస్తామన్నారు: టీజీవో జేఏసీ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం జరిగింది బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చలు జరిగాయి.సీఎస్ శాంతికుమారి, ప్రభుత్వ సలహాదారు కేకే, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు.

మిగతా 2లో..

అభివృద్ధిలో అందర్నీ భాగస్వాముల్ని చేయాలి

మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడే మహిళా సాధికారత : గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
ఐదేండ్లలో సాగులోకి 30 లక్షల ఏకరాల ఆయకట్టు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సమాజంలోని అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లతో కలిసి జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన గురువారం పాల్గొన్నారు. గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా రక్తహీనత శాతాన్ని తగ్గించడం అభినందనీయమని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

పార్ట్ 12లో

– సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి)

సింగరేణి కార్మికులకు తీపికబురు

దీపావళి బోనస్ రూ.358 కోట్ల విడుదలకు డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్(జనంసాక్షి):దీపావళి కానుకగా సింగరేణి కార్మికులకు బోనస్‌ను శుక్రవారమే చెల్లిస్తున్నామని తెలం గాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ రూ.358 కోట్లను విడుదల చేయాలని సింగరేణి సీఎండీ

మిగతా 2లో..

భారాస సర్కారు కుంభకోణాలు
పేలుడు ఖాయం

దీపావళిలోపే పేలుతుంది

- చట్టాలను అతిక్రమించి అడ్డగోలుగా సంపాదించారు
- వారంతా తప్పక ఫలితం అనుభవిస్తారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్(జనంసాక్షి): పదేళ్ల పాలనలో బీఆర్ ఎస్ పార్టీ చేసిన అనేక కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయని ఫోన్ ట్యాపింగ్, ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారన్నారు. వారిని అరెస్టు చేయాలా? లేదా జీవిత కాలం జైల్లో పెట్టాలా? అనేది చట్టం చూసుకుంటుందని మంత్రి తెలిపారు.ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందన్న పొంగులేటి, అది ప్రభుత్వ నిర్ణయం కాదని స్పష్టం చేశారు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి వారు ఫలితాలు అనుభవించారని ఆరోపించారు. నాలుగో రోజు దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న రాష్ట్ర ప్రతినిధుల బృందం, మూసీ సుందరీకరణ తదితర అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేస్తుంది.'గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయి. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారు. కొందరు డబ్బులకు ఆశపడి ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళిలోపే టపాసులా పేలుతుంది. మేము సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే పేలుతుంది. అరెస్టు చేయాలా, జీవిత కాలం జైల్లో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుంది. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుంది. మా నిర్ణయం కాదు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి సంపాదించారు. చట్టాలు అతిక్రమించిన వారు ఫలితాలు

మిగతా 2లో..

ఫిరాయించిన వారికే
ప్రత్యేక గుర్తింపు

ఏఐసీసీకి జీవన్ రెడ్డి లేఖ

హైదరాబాద్(జనంసాక్షి): కేసీఆర్‌లాగే కాంగ్రెస్.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారని అంటూ ఎఐసిసికి రాసిన లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని తెలిపారు.

మిగతా 10లో..

తెలంగాణలో పెట్టుబడులకు
జర్మనీ సంస్థ ఆసక్తి

మంత్రి శ్రీధర్‌బాబుతో రైన్‌ల్యాండ్ ప్రతినిధి బృందం భేటీ

హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రైన్లాండ్‌కు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృదం ఆ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ, వినికల్చర్ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో గురువారం సచివాలయంలో శ్రీధర్ బాబుతో బేటీ అయింది. ఈ సమావేశంలో చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూప్లెర్, హైదరాబాద్ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రసాయనాలు, ఫార్మా ఉత్పత్తి, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వాములు అవడం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై చర్చ జరిగింది. సులభతర వాణిజ్య విధానాలు, తక్షణ అనుమతుల జారీలో తెలంగాణా అగ్రగామిగా ఉందని శ్రీధర్ బాబు ప్రతినిధి బృందానికి తెలిపారు.

మిగతా 2లో..

డ్రగ్స్ నియంత్రణకు
సోల్జర్స్, నియంత్రణ కమిటీలు

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్‌ను, నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేయబోతోంది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయనుంది. ఇప్పటి వరకు డ్రగ్స్ వాడకం నగరాలకు, పట్టణాలకు మాత్రమే పరిమితం అయ్యేది. ఇప్పుడు గ్రామస్థాయికి చేరుకుంది. కొన్ని ప్రాంతాల్లో స్కూల్‌కు సమీపంలో ఉన్న దుకాణాల్లో కూడా డ్రగ్స్ పెడ్లర్లు

మిగతా 2లో..

ఐరాసలో సంస్కరణలు
అనివార్యం

బ్రిక్స్ వేదికగా జైశంకర్ ఉద్ఘాటన

న్యూయార్క్(జనంసాక్షి):ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరం ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు.మరింత సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించేందుకు అంతర్జాతీయ అత్యున్నత సంస్థల్లో సంస్కరణలు తక్షణ అవసరమని ఉద్ఘాటించారు. రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు రోజున ప్రసంగించిన ఆయన ప్రపంచ క్రమం రూపాంతరం చెందుతున్న తీరుకు బ్రిక్స్ ఓ ఉదాహరణ అన్నారు. "ప్రపంచక్రమం ఎంత తీవ్రంగా రూపాంతరం చెందుతుందో

మిగతా 2లో..

ట్రూడోకు స్వపక్షంలోనే
నిరసన సెగలు

రాజీనామా చేయాలని లిబరల్ సభ్యుల డిమాండ్

ఒట్టావా(జనంసాక్షి):కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు.

అవసరమైతే ప్రజలకోసం
జైలుకెళ్తాం

రైతుబంధు, రుణమాఫీ చేయనందుకు నిలదీయాలి
ఆదిలాబాద్ సభలో పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

ఆదిలాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రజలు, రైతుల సంక్షేమం కోసం జైలుకు పోవడానికి కూడా రెడీగా ఉన్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జైలుకు పోవడానికి రెడీ.. ప్రజలు, రైతుల కోసం ఒకట్రెండు ఏండ్లు జైల్లో ఉండేందుకు సిద్ధం. ఎవనీ అయ్యకు భయపడేది లేదు. తప్పకుండా కాంగ్రెస్‌ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయి. అసలు చీటింగ్ కేసులు ఎవరి మీద పెట్టాలి.. తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిన ఈచార్‌సౌబీస్‌గానిమీద కేసులు పెట్టాలి.

మిగతా 2లో..

కేసీఆర్ కనుసన్నల్లోనే కాళేశ్వరం నిర్మాణం

ఆయన ఆదేశాల మేరకే డీపీఆర్‌పై నిర్ణయం జరిగింది
ఉన్నతస్థాయి కమిటీ సూచనల మేరకే మార్పులు చేశాం
కమిషన్ ఎదుట మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు

హైదరాబాద్(జనంసాక్షి): అప్పటి ముఖ్యమంత్రి ఆలోచన మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకే మేడిగడ్డ ఆనకట్టలో నీరు నిల్వ చేసినట్లు విశ్రాంత ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న కమిషన్, ఇవాళ మరోమారు ఆయనను ప్రశ్నించింది. గత విచారణకు కొనసాగింపునకు నల్లా వెంకటేశ్వర్లును జస్టిస్ పీసీ ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. రెండు విడతలుగా చేసిన విచారణలో 128 ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు డీపీఆర్ తయారీ నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది.2016 జనవరిలో అప్పటి ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారుల సమీక్షలో నిర్ణయం జరిగిందన్న వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి

మిగతా 2లో..

అమిత్‌షాతో ఒమర్ అబ్దుల్లా భేటీ

జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణపై చర్చలు!

న్యూఢిల్లీ(జనంసాక్షి): కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా భేటి అయ్యారు. ఈ సమావేశంలో జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇచ్చే అంశంపై చర్చ జరిగింది. ఢిల్లీలో ఈ అరగంట పాటు ఇద్దరి మధ్య చర్చలు జరిగినట్లు సమాచారం. కొత్త ప్రభుత్వం కోసం కేంద్రం పూర్తి మద్దతు ఇస్తామని అమిత్‌షా పేర్కొన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడానికి కేంద్రం సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.ఈమేరకు జాతీయ మీడియా

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25.10.2024

బ్యాక్ స్కేటింగ్‌ను ప్రారంభించిన ఉప్పల

హైదరాబాద్(జనంసాక్షి): రామోజీ ఫిల్మ్ సిటీ నుండి భద్రాచలం వరకు బ్యాక్ స్కేటింగ్‌లో కలకోట రాజేష్ గుప్త ఉమేష్ గుప్త 300 కి.మీ అలాగే టాస్క్ 300 టైమ్స్ రూబిక్స్ క్యూబ్, 40 ట్యూబ్ లైట్ బ్లాస్టింగ్ నాన్ స్టాప్,రిలే రోడ్ స్కేటింగ్ వరల్డ్ రికార్డులో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా రంగంలో అందరూ రాణించాలని అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడల్లో అన్ని విధాలా కృషి చేస్తామని ఆయన అన్నారు.రాజేష్ ఉమేష్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.విజయవంతం కావాలని ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆశించారు.ఈ కార్యక్రమంలో కొచ్ శరత్, తండ్రి నవీన్ కుమార్ , గిన్నిస్ బుక్ రికార్డ్ సభ్యులు నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.

ట్రావెల్స్ సేవలు వినియోగించుకోవాలి

ఎంపీ రఘువీర్‌తో కలిసి 'సౌతర్న్ ట్రావెల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఉప్పల

హైదరాబాద్(జనంసాక్షి):దిల్‌సుఖ్‌నగర్ అన్నపూర్ణ క్లంపెక్స్ లో కృష్ణ మోహన్ ప్రవీణ్ నూతనంగా ఏర్పాటు చేసిన 'సౌతర్న్ ట్రావెల్ కార్యాలయాన్ని నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఎంపీ రఘు వీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రావెల్ రంగాల్లో రాణించాలని ప్రయాణికులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిం చాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలని మరెన్నో బ్రాంచీలు ప్రారంభించాలని ట్రావెల్స్ మరింత సేవలు అందించాలని ఆయన అన్నారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి, ప్రవీణ్,,ఆలపాటి హండ కార్తిక్,దివ్య రామరావు , సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ కనుసన్నల్లోనే కాళేశ్వరం నిర్మాణం



ముఖ్యమంత్రిదేనని, సమీక్షకు పిలిచే వరకు తమకు ఎలాంటి సమాచారం లేదని అన్నారు. డీపీఆర్ కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత మార్పులు జరిగాయా అని జస్టిస్ ప్రశ్నించారు. నిర్మాణ ప్రాంత పరిస్థితి ఆధారంగా కేంద్ర జలసంఘం ఆమోదం పొందిన తర్వాత డీపీఆర్?లో మార్పులు జరిగాయన్న వెంకటేశ్వర్లు, ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాల మేరకు మార్పులు జరిగాయని చెప్పారు. మూడు ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సంస్థ సూచించిందని తెలిపారు. ప్రభుత్వ, అధికారుల ప్రమేయం లేకుండా వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించింది. పలు ప్రశ్నలకు సమాధానంగా అప్పటి ప్రభుత్వాధినేత నిర్ణయాల మేరకే ముందుకెళ్లినట్లు వెంకటేశ్వర్లు కమిషన్?కు తెలిపారు. ప్రాణహిత – చేవేళ్ల పనుల కోసం ఖర్చు చేసిన రూ. 16 వేల కోట్లు వృథా చేయడం ఏ మేరకు సబబని ప్రశ్నించిన కమిషన్, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం కాదా అడిగింది. అప్పటి ప్రభుత్వం విధానపర నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు తెలిపారు. కేవలం 2 లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు కోసం ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తారా? అని కమిషన్ ప్రశ్నించింది.తమ్మిడిహట్టి నుంచి తక్కువ విద్యుత్, రెండు లిఫ్ట్‌లతోనే నీరు వచ్చేది కదా అన్న కమిషన్, మూడు లిఫ్ట్‌లు, భారీ మొత్తంలో విద్యుత్ ఉపయోగించాల్సిన అవసరం ఏముందని అడిగింది. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని వెంకటేశ్వర్లు వివరించారు. రెండు లక్షల అదనపు ఆయకట్టుతో పాటు 18 లక్షల ఎకరాలకు పైగా స్థిరీకరణ కూడా ఉందని తెలిపారు. విశ్రాంత ఇంజినీర్ల సూచనలను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని, ఉద్దేశపూర్వకంగా పక్కన పెట్టారా అని జస్టిస్ పీసీఘోష్ ప్రశ్నించారు. ఆ అంశం తనకు తెలియదని వెంకటేశ్వర్లు చెప్పారు.డీపీఆర్ సమర్పించేందుకు ఆరేళ్ల సమయం ఎందుకు పట్టిందని, కేంద్ర జలసంఘం అనుమతులు లేకుండానే అదనపు టీఎంసీ పనులు ఎందుకు చేపట్టారని కమిషన్ అడిగింది. పైనుంచి ఉన్న ఆదేశాల మేరకు అదనపు టీఎంసీ పనులు చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఎవరి ఆదేశాల మేరకు మేడిగడ్డలో నీరు నిల్వ చేశారన్న కమిషన్ ప్రశ్నకు సమాధానంగా ప్రభుత్వాధినేత ఆదేశాల మేరకు నీరు నిల్వ చేసినట్లు వెంకటేశ్వర్లు తెలిపారు.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ప్రత్యేకమైనవని, పంప్ హౌస్?ల నుంచి నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నిర్మించిన ఆనకట్టలు అని పేర్కొన్నారు. ఓ దశలో నల్లా వెంకటేశ్వర్లుపై ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్ పీసీ ఘోష్, కమిషన్ ఎదుట హాజరైన విషయాన్ని గుర్తు పెట్టుకొని నిజాలు, డాక్యుమెంట్ల ఆధారంగా మాత్రమే చెప్పాలని స్పష్టం చేశారు. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. రేపు మళ్లీ విచారణకు హాజరు కావాలని నల్లా వెంకటేశ్వర్లును కమిషన్ ఆదేశించింది.

ప్రభుత్వంపై నమ్మకముంది

భేటీ అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు తెలిపారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నాం. ఉద్యోగుల సమస్యలు కూడా నాకు తెలుసు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని ప్రకటన చేస్తాం. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తాం. వాటితో పాటు మిగతా అన్ని సమస్యలపై చర్చిస్తాం. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తాం" అని సీఎం హామీ ఇచ్చినట్లు జేఏసీ నేతలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉందని వారు వెల్లడించారు.

భారాస సర్కారు కుంభకోణాలు పేలుడు ఖాయం

అనుభవిస్తాని మంత్రి అన్నారు. దక్షిణ కొరియాలో గత నాలుగు రోజులుగా రాష్ట్ర మంత్రులు పర్యటిస్తున్నారు. అధికారులు ఆ దేశ రాజధాని సియోల్‌లో ముఖ్యమైన హాన్ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌ను ఇటీవల సందర్శించారు. అక్కడ కాలుష్యంలో ఉన్న హాన్ నదిని దక్షిణ కొరియా శుభ్రపరచి మంచి నీటి సరస్సుగా పునరుద్దించింది. ప్రక్షాళన తర్వాత హాన్ నది ఇప్పుడు సియోల్ నగరానికి ఒక ముఖ్యమైన పర్యాటక కేంద్రంగా, జల వనరుగా ఏర్పడింది. ఈ క్రమంలో హాన్ నదిని గమనించిన పొంగులేటి దశల వారీగా మూసీ ప్రక్షాళన చేసి తీరతామని, పరీవాహకంలో నివసించే ప్రతి పేదవాడికీ న్యాయం చేస్తామని తెలిపారు.

ఐరాసలో సంస్కరణలు అనివార్యం

బ్రిక్స్ తెలియజేస్తుంది. ఇదే సమయంలో గతంలోని అనేక అసమానతలు కూడా కొనసాగుతున్నాయి. వాస్తవానికి, కొత్త రూపాలను, గుణాలను ఆయా దేశాలు స్వీకరించాయి. అభివృద్ధి వనరులు, ఆధునిక సాంకేతికతలను అందిపుచ్చుకోవడాన్ని మనం చూడవచ్చు. ప్రపంచీకరణ ప్రయోజనాలు అసమానంగా ఉన్న విషయాన్ని గుర్తించాలి" అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి, అనేక సంక్షోభాలు గ్లోబల్ సౌత్‌పై మరింత భారం మోపాయన్న ఆయన.. ఆరోగ్యం, ఆహారం, ఇంధన భద్రతకు సంబంధించిన ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయన్నారు.సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను గుర్తించడంలో ప్రపంచం గణనీయంగా వెనకబడిపోయే ప్రమాదం ఉందని ఎస్ జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. సమానమైన ప్రపంచ క్రమాన్ని సృష్టించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను సూచించిన ఆయన.. అత్యున్నత సంస్థల యంత్రాంగాలను సంస్కరించాలన్నారు. ప్రత్యేకంగా ఐరాస భద్రతా మండలిలోని శాశ్వత, తాత్కాలిక విభాగాల్లో తక్షణ సంస్కరణలు అవసరమని బ్రిక్స్ వేదికగా ఉద్ఘాటించారు.

సింగరేణి కార్మికులకు తీపికబురు

ఎన్.బలరామ్‌ను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై జరిగిన సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం సమయానికి దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750లు అందుకోనున్నారు. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు ఈ బోనస్ అందనుంది. బొగ్గు పరిశ్రమ కోసం జేబీసీసీఐ విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్‌ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలిచ్చారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిందని సింగరేణి సీఎండీ తెలిపారు.

తెలంగాణలో పెట్టుబడులకు

జర్మనీ సంస్థల ఆసక్తి

నూతన ఆవిష్కరణలు, ఆధునిక తయారీ, పరిశోధనలను ప్రోత్సహించే ప్రపంచ స్థాయి వ్యవస్థను నిర్మించడంపై రాష్ట్రం దృష్టి పెట్టిందని ఆయన వెల్లడించారు. రెండు ప్రాంతాల మధ్య సారూప్యతలను గుర్తించడం ద్వారా, పరస్పర ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తే బాగుంటుందని శ్రీధర్ బాబు సూచించారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా పెట్టుబడులకు తెలంగాణా ప్రపంచ స్థాయి గమ్యస్థానంగా నిలుస్తోందని ఆయన చెప్పారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యతతో పాటు అత్యున్నత మౌలిక సదుపాయాలతో పరిశ్రమ దృష్టిని ఆకర్షిస్తోందని శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ లో జరిగే బయో ఏషియా-2025 సదస్సుకు హాజరు కావాలని శ్రీధర్ బాబు కోరారు. రైన్లాండ్, తెలంగాణా రాష్ట్రాలు ఇకపై 'సిస్టర్ స్టేట్' సహకార సంబంధాలు కలిగి ఉండాలని ఇరు పక్షాలు అంగీకరించాయి. రైన్లాండ్ ను సందర్శించి అక్కడి అభివృద్ధిని పరిశీలించాలని మ్మిట్ బృందం శ్రీధర్ బాబును ఆహ్వానించింది. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర లైఫ్ సైన్సెస్ విభాగం సిఇఓ శక్తి నాగప్పన్ లు పాల్గొన్నారు.

పార్లమెంటరీ కమిటీ సమావేశానికి సెబీ చీఫ్ గైర్హాజరు

దీంతో గురువారం ఆమె కమిటీ ముందు హాజరుకావాల్సి ఉంది. అయితే కొన్ని ముఖ్యమైన కారణాలరీత్యా తాను హాజరుకాలేనని కమిటీకి తెలియజేశారు. దీంతో రివ్యూ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ గైర్హాజరుపై ప్యానెల్‌కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ స్పందించారు. మొదటి కమిటీ సమావేశంలో రెగ్యులేటరీ పనితీరుపై సమీక్షించాలని భావించాం. మీటింగ్ కోసం సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపాం. వారు సమావేశం నుంచి మినహాయింపు కోరారు. కానీ మేం దాన్ని తిరస్కరించాం. ఆ తర్వాత తాను, తన బృందంతో కలిసి మీటింగ్‌కు హాజరవుతామని తెలిపారు. అయితే కొన్ని ముఖ్యమైన కారణాల వల్ల ఆమె దిల్లీకి వచ్చే పరిస్థితి లేదని ఉదయం 9:30గంటలకు మాకు సమాచారం అందింది. ఆమె అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని సమావేశాన్ని వాయిదా వేశాం'అని తెలిపారు.

దూసుకొస్తున్న 'దానా'

అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయం మధ్య.. ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరం వద్ద దాటుతుందని తెలిపారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ఉత్తరాంధ్రపై తుఫాన్ ప్రభావం ఉంటుందని తెలిపారు. ఉత్తరాంధ్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని వెల్లడించారు. కళింగపట్నం,భీమునిపట్నం, విశాఖపట్నం , గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశామని అన్నారు. తుఫాన్ తీరం దాటిన తర్వాత ఉత్తరాంధ్రలో ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని తెలిపారు. అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అన్నారు. ఈ సమయంలో మత్స్యకారులు ఎవరు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరించారు. గురువారం ఒడిశాలో తుఫాన్ తీరం దాటనుంది. తుఫాన్ ప్రభావం జిల్లాపై ఎక్కువగా చూపనుందని.. ఇప్పటికే వాతావరణ శాఖ అంచనా వేసింది. గురువారం బలమైన ఈదురుగాలులు.. గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని వెల్లడించింది. దీంతో జిల్లా అధికారులను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ (08942-240557) ఏర్పాటు చేశారు. ప్రతి మండల కేంద్రంలోనూ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయించారు. తుఫాన్ తీరం దాటాక.. భారీవర్షాలు రెండు రోజుల పాటు కురుస్తాయని.. పైగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట, ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాలపై ఎక్కువగా ప్రభావం ఉంటుందని నివేదికలో వెల్లడైంది. దీంతో ఆయా మండలాల్లో అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అవసరమైతే కంట్రోల్‌రూమ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు గంటలకు ఇచ్ఛాపురం నియోజకవర్గం గురించి ప్రత్యేక బులిటెన్ విడుదల చేయనున్నారు. తీరప్రాంత మండలాల్లో తుపాను ప్రభావాన్ని.. నష్టాన్ని గుర్తించేందుకు.. ఇరవై డ్రోన్లను సిద్ధం చేశారు. సమాచారాన్ని ఎప్పటికప్పుడు గూగుల్ షీట్స్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే నాగావళి, వంశధార, బహుదా నదులు.. సాగునీటి చెరువులు... సముద్ర తీరప్రాంతాల వద్ద ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. తుఫాన్ రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడారు. ప్రజలకు ఏవిధమైన నష్టం కలగకుండా.. సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రణస్థలం మండలం కొవ్వాడ నుంచి ఇచ్ఛాపురం మండలం డొంకూరు సముద్రతీరం వరకు బుధవారం సాయంత్రం నుంచీ ఈదురుగాలులు వీస్తున్నాయి. అలలు ఎగసి పడుతున్నాయి. తుఫాన్ నేపథ్యంలో ప్రధానంగా ఉద్దానం ప్రజలు భయాందోళన చెందుతున్నారు. తితలీ తుఫాన్ సృష్టించిన బీభత్సాన్ని ఇప్పటికీ మరచిపోలేకపోతున్నారు. తాజాగా దానా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకోవడంతో రైతుల్లో ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో హిరమండలం, జలుమూరు తదితర మండలాల్లో వరి పంట కోత దశకు చేరుకుంది. ఈ సమయంలో తుఫాన్ వస్తే.. తమకు పంట నష్టం తప్పదని రైతులు వాపోతున్నారు. ఎకరాకు రూ.25వేలకు పైగా ఖర్చు చేశామని.. పంట చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ ముప్పు వెంటాడుతోందని ఆవేదన చెందుతున్నారు.

తుఫాన్ ప్రభావంతో పలు రైళ్లు రద్దు

తుఫాను కారణంగా ఈ నెల 24, 25 తేదీల్లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే పరిధిలో అనేక రైళ్లు రద్దు చేసినట్లు రైల్వేశాఖ పీఆర్వో ఓ ప్రకటన విడుదల చేశారు. 24న కటక్-పారాదీప్ స్పెషల్, భువనేశ్వర్-ముంబై కోణార్క్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్-ఆనంద్‌విహార్ ఎక్స్‌ప్రెస్, పూరీ-షాలీమార్, న్యూఢిల్లీ-భువనేవ్వర్ ఎక్స్‌ప్రెస్, బెంగుళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్ రద్దు కానున్నాయి. 25న పారాదీప్-పూరీ ఎక్స్‌ప్రెస్, చెన్నై-భువనేశ్వర్ ఎక్స్‌ప్రెస్, షాలీమార్-పూరీ, భద్రక్-ఖరగ్‌పూర్ స్పెషల్ రైళ్లను రద్దు చేసినట్టు ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. దానా తుఫాన్ ప్రభావంతో ఈ నెల 24, 25, 26 తేదీల్లో అటు భువనేశ్వర్, ఇటు విజయవాడ వైపు వెళ్లే 51 రైళ్లను రద్దు చేసినట్టు రైల్వే అధికారులు వెల్లడించారు.

డ్రగ్స్ నియంత్రణకు సోల్జర్స్, నియంత్రణ కమిటీలు

అమ్మకాలు మొదలు పెట్టారు. ఇలా రోజుకో రూపంలో గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయించే ముఠాలను అరికట్టడం పోలీసులకు ప్రభుత్వానికి సవాల్‌గా మారింది. ఒకట్రెండు డిపార్టమెంట్లతో దీన్ని నిర్మూలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా చైతన్యం అవుతున్న వాళ్లు తక్కువమందే ఉంటున్నారు. ప్రజల సహకారంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఓవైపు పెద్దర్లపై ఉక్కుపాదం మోపుతూనే వినియోగ దారులను అరికట్టే ప్రయత్నాల్లో ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ప్రభుత్వ టీచర్లు, ప్రిన్సిపల్, రెవెన్యూ అధికారులను ఇందులో భాగస్వాములను చేయనుంది. వీరితోపాటు వైద్యులు, పారామెడికల్ స్టాఫ్, ఆశా వర్కర్లు, అంగన్వాడీలతో కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. వీళ్లకు డ్రగ్స్ కంట్రోల్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. గ్రామస్థాయిలో పోలీస్ సర్వేలెన్స్‌కు దూరంగా మాదక ద్రవ్యాలు విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారి వివరాలు సేకరించనున్నారు. వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, వాటికి దూరంగా ఉండేలా చేయనున్నారు. ఇలా దశల వారీగా వివిధ ప్రణాళికలు అమలు చేసి డ్రగ్స్‌రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణలో డ్రగ్స్‌పై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. పబ్బులు, ఇతర ప్రైవేటు పార్టీలపై దాడులు చేస్తోంది. అమ్మేవారిపై నిఘా పెట్టారు. కొంటున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. విమానాశ్రయం, బస్టాండ్‌లు, రైల్వేస్టేషన్లలో తనిఖీలు విస్తృతం చేశారు. అనుమానం ఉన్న వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉద్యోగులందరితోపాటు ప్రజలను కూడా భాగస్వాములను చేయాలని ప్రభుత్వం చూస్తోంది.

ట్రూడోకు స్వపక్షంలోనే నిరసన సెగలు

దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ "ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారు" అని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు.ట్రూడో రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయపడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు.చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటీవ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చి సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటీవ్‌లకు ఉండగా.. లిబం ్ల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూ లంగా ఉన్నట్లు తేలింది.ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు.

అవసరమైతే ప్రజలకోసం జైలుకెళ్తాం

రైతుబంధు ఎగ్గొట్టి, రుణమాఫీ చేయనందుకు రైతులు కేసులు పెట్టాలి. 2 లక్షల ఉద్యోగాలని చెప్పి.. ఇప్పటి వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వనందుకు యువత కేసులు పెట్టాలి. ఇలా అన్ని వర్గాలు పోలీసు స్టేషన్ల ముందు లైన్లు కట్టి చీటింగ్ కేసు పెడితే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా ఈ రాష్ట్రంలో మిగలడు అని కేటీఆర్ తెలిపారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ నేతలను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన రైతన్నల ధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్ నుంచి ఉదయం ఏడున్నరకు వెళ్లినం.. కానీ కాంగ్రెస్ పాలన ఎట్ల ఉందంటే.. అన్ని పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. మేడ్చల్ వద్దనే 45 నిమిషాలు పట్టింది. ఇక డిచ్‌పల్లి వద్ద కొందరు మహిళలు రోడ్డుకు అడ్డంగా కూర్చుని ధర్నా చేస్తున్నారు. ఏం కష్టమొచ్చింది అని దిగాను. వాళ్లు పోలీసోళ్ల భార్యలు. వన్ పోలీసింగ్ కావాలని డిచ్‌పల్లి బెటాలియన్ వద్ద ధర్నా చేస్తున్నారు. ధర్నా చేస్తున్న మమ్మల్ని రక్తం కారేలా గుంజుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఆ ఆడబిడ్డలు. అఖరికి కాంగ్రెస్ పాలనలో పోలీసోళ్ల భార్యలు ధర్నాలు చేసే పరిస్థితి.. వారు కూడా పోలీసోళ్ల చేతిలో దెబ్బలు తినే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ మండిపడ్డారు. పోలీసులను కోరుతున్నా.. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. ఇలాంటి కిరాతక పనులు బీఆర్ఎస్ పాలనలో చేయలేదు. మంత్రినో, కంత్రినో ఫోన్ చేస్తే ఆగం కాకండి.. న్యాయం, ధర్మం ప్రకారం నడుచుకోండి. పోలీసులైనా, అధికారులైనా ఎక్స్‌ట్రాలు చేస్తే పేర్లు రాసిపెట్టి మిత్తితో సహా ఇస్తాం. రేవంత్ రెడ్డి రాజు, చక్రవర్తి కాదు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులతోనే కొట్లాడినం.. వీడెంత చిట్టినాయుడు.. గింతంత మనిషి.. వాని చూసి ఆగం కావొద్దు. ఉద్యోగులు పద్ధతి ప్రకారం ఉద్యోగం చేయండి. అతికి పోతే మా టైమ్ వచ్చాక మిత్తితో సహా ఇస్తామని కేటీఆర్ హెచ్చరించారు. దే ఆదిలాబాద్‌లో ఖానాపూర్ చెరువు వద్ద 2 వేల ఇండ్లు కూలగొట్టేందుకు అధికారులు వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఆ ఇండ్లకు పర్మిషన్లు, పట్టాలు ఇచ్చారు. బాధితుడు బొడిగెం గంగన్న నాలుగు తిట్లు తిట్టిండు. ఇల్లు కూలగొడితే ఎవడన్న ఊకుంటాడా..? ఆయన తిట్టిండని ఆయన మీద కేసు పెట్టారు.. జైల్లో పెడుతారట.. వంద రోజుల్లో అన్ని చేస్తానని తప్పించుకున్న లుచ్చాగాళ్ల మీద కేసులు పెట్టాల్నా.? పేదల మీద కేసులు పెట్టాల్నా..? అల్లం బెల్లం ఇస్తామని అడ్డగోలు మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్న లుచ్చాగాళ్లపై చీటింగ్ కేసులు పెట్టాలి. రైతుల మీద కేసులు పెడుతాం అంటే ఊరుకునేందుకు సిద్ధంగా లేమని కేటీఆర్ తేల్చిచెప్పారు. తెలంగాణలో మోసపోయామని, మహారాష్ట్రలో చెప్పి కాంగ్రెస్‌ను ఓడించాలని సరిహద్దు గ్రామా

అక్రమ డిప్యూటేషన్లు రద్దు చేయాల్సిందే..

- 'జనంసాక్షి' కథనంతో కదలిని విద్యార్థి సంఘం నాయకులు, గ్రామస్తులు
- రోడ్డుపై విద్యార్థుల ఆందోళన
- డిప్యూటేషన్ పై వెళ్లిన ఇద్దరు ఉపాధ్యాయులను తిరిగి రప్పించాలని డిమాండ్..
- విద్యార్థులకు న్యాయం చేస్తాం : డీఈవో

జనంసాక్షి
విద్యాశాఖలో అడ్డదారులు

షాద్ నగర్, అక్టోబర్ 24 (జనంసాక్షి) : ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్ లపై జనంసాక్షి దినపత్రిక ప్రచురించిన కథనాలు సంచలనంగా మారాయి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని చౌదర్‌గూడ మండల కేంద్రంలో జిల్లా ఉన్నతస్థాయి పాఠశాలలో పనిచేస్తూ డిప్యూటేషన్ పై వెళ్లిన తెలుగు, ఇంగ్లీషు, ఉపాధ్యాయులను తిరిగి పాఠశాలకు రప్పించాలని వారి డిప్యూటేషన్ ను వెంటనే క్యాన్సల్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు ఉపాధ్యాయులు తమకు ఇష్టం వచ్చినట్టు డిప్యూటేషన్ పై వెళ్లితే విద్యార్థులు తమ చదువును నష్టపోతున్నారని పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతుందని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు 365 మంది విద్యార్థులు ఉండగా ఇద్దరు సబ్జెక్టులో టీచర్లు ఉపాధ్యాయులు ఇలా డిప్యూటేషన్ పై వెళ్తారని ప్రశ్నించారు వీరికి గ్రామస్తులు తోడు కావడంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు ఇదే క్రమంలో స్పందించిన రంగారెడ్డి జిల్లా డిఈఓ సు సుషిందర్ రావు డిప్యూటేశన్ ను క్యాన్సల్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు దీంతో విద్యార్థులు గ్రామస్తులు ఆందోళన విరమించారు.

కానిస్టేబుల్ కుటుంబాల రాస్తారోకో

- 24 గంటల డ్యూటీలతో ఇబ్బందులు పడుతున్నాం
- సివిల్ కానిస్టేబుల్ లాగా డ్యూటీలు ఇవ్వాలని డిమాండ్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 24 (జనంసాక్షి) : బెటాలియన్ లో పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) కుటుంబాలు గుడిపేట రహదారి పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మంచిర్యాల జిల్లా గుడిపేట 13 వ బెటాలియన్ లోకి పనిచేస్తున్న స్పెషల్ పోలీస్ కుటుంబాలు 63 వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేసి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్ లో తమ భర్తలు నెలల తరబడి డ్యూటీలు చేస్తూ కుటుంబాలకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏలాంటి అత్యవసర సమయంలో గాని ఆపద సమయంలో కాని కుటుంబాలకు అందుబాటులో లేకుండా పోతున్నారని పేర్కొన్నారు. నెల రోజులు క్యాంప్ వెళ్తే నాలుగు రోజులు మాత్రమే ఇంటికీ వస్తున్నారని మిగతా రోజులు క్యాంపులకే పరిమితం అవుతున్నారని పేర్కొన్నారు ప్రతి మూడు నెలలకోసారి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్తున్నమని ఆరు నెలల కన్నా ఎక్కడ స్థిరంగా ఉండటం లేదని పేర్కొన్నారు. బెటాలియన్‌లో ఉన్న పిటిక్ తో కూలీలా గా పనిచేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తమ భర్తలకు సివిల్ పోలీసుల లాగా డ్యూటీలు వేయాలని వారు డిమాండ్ చేశారు. రాస్తారోకోతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి.

తెలంగాణలో మోసపోయామని చెప్పండి

- మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను ఓడించమనండి
- హామీలిచ్చి మోసం చేసారని తెలపండి
- ఆదిలాబాద్ సభలో కెటిఆర్ పిలుపు



ఆదిలాబాద్, అక్టోబర్24 (జనంసాక్షి) : తెలంగాణలో మోసపోయామని, మహారాష్ట్రలో చెప్పి కాంగ్రెస్‌ను ఓడించాలని సరిహద్దు గ్రామాల ప్రజలకు కెటిఆర్ పిలుపునిచ్చారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలో ఈ నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ లుచ్చగాళ్లకు ఓటేయొద్దని మహారాష్ట్రలో ఉన్న బంధువులకు, దోస్తులకు గట్టిగా చెప్పండి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లాలోని రామ్‌లీలా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. 'నవంబర్‌లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆదిలాబాద్ వాళ్లకు అక్కడ చుట్టాలు, దోస్తులు ఉంటారు. కాంగ్రెస్ లుచ్చగాళ్ల సంగతి వారికి తెలియజెప్పండి.. మేం మోసం పోయాం.. మీరు మోసపోకండి అని చెప్పండి. రైతు భరోసా, తులం బంగారం, పెన్షన్లు, స్కూటీలు అని కథలు చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేశారు. ఈ కాంగ్రెస్ కు ఓట్లేస్తే మళ్లా మోసం జరుగుతదని గట్టిగా చెప్పాలి' అని కేటీఆర్ సూచించారు. ఆనాడు ఉగ్గుపాలతోనే ఉద్యమాలు నేర్పిన గడ్డ ఆదిలాబాద్.. కుమ్రంభీం పుట్టిన ఈ గడ్డలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే రోజు వస్తదని కేటీఆర్ అన్నారు. రుయ్యాడ గ్రామంలో రైతుల మీద కేసులు పెట్టారని తెలిసింది. రుణమాఫీ మోసాన్ని నిరసిస్తూ దిష్టిబమ్మ కాలపెడితే కేసులు పెట్టారు. వాళ్లను జైల్లో పెడుతారట.. రైతులు బాధపడాల్సిన అవసరం లేదు. మీ కోసం మేం జైలుకు వెళ్తాం.. మీరు ఇదే విధంగా మాకు శక్తినివ్వండి.. కాంగ్రెస్ నాయకులతో మేం కొట్లాడుతాం.. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమంలో కొట్లాడినట్టే రేపు కూడా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదన సరికాదు

- ప్రజలపై భారం మోపే ఆలోచన మానాలి
- చిన్నతరహా పరిశ్రమలకు గుదిబండ కారాదు
- ఇఆర్‌సి ముందు ఎమ్మెల్యే వేముల వాదన

నిజామాబాద్, అక్టోబర్24 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ డిస్కంలు వివిధ కారణాలు చెప్పి18,500 కోట్ల రూపాయల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమైందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. రూ.963 కోట్ల ట్రూ అప్ ఛార్జీలు, రూ.16,364 కోట్ల విద్యుత్ ఛార్జీలు ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,200 కోట్ల విద్యుత్ ఛార్జీల పెంపు కోసం విద్యుత్ సంస్థలు పిటిషన్లు దాఖలు చేశాయి. వాటిని వెంటనే తిరస్కరించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రతిపాదనలపై విద్యుత్తు నియంత్రణ మండలి గురువారం నిజమాబాద్ కలెక్టరేట్ చేపట్టిన బహిరంగ విచారణలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, విజి గౌడ్ తదితరులు పాల్గొని కమిషన్ సభ్యుల ముందు తమ వాదనలు వినిపించారు. ఈ వసందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ ఇళ్లకు వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్స్‌డు ఛార్జీని ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా దాన్ని రూ.50కి పెంచాలని డిస్కంలు కోరటం సరికాదన్నారు. ఇటీవల కాలంలో విద్యుత్ వినియోగం అనేది చాలా పెరిగిపోయింది. ఎండాకాలం వచ్చిదంటే చాలు 300యూనిట్ల విద్యుత్ వినియోగం సాధారణమైందని పేర్కొన్నారు. ఇది ప్రజలపై పెను భారం మోపుతుందని, వారిని ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. పరిశ్రమలన్నింటినీ ఒకే గాటున కట్టాలని భావించటం దుర్మార్గమన్నారు. దీని కారణంగా సిరిసిల్ల, కాటేదాన్ సహా చాలా ప్రాంతాల్లో ప్రభుత్వం ఇచ్చే విద్యుత్ సబ్సిడీలు బంద్ అయ్యే పరిస్థితి ఉంటుందని, దీంతో వేలాది మంది ఉపాధి పై ప్రభావం చూపుతుందని అన్నారు. డిస్కంలు ప్రతిపాదించిన 9 ప్రతిపాదనలను తిరస్కరించాలని, డిస్కంలు చేస్తున్న ప్రతిపాదనల వెనుక ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వమే డిస్కంల పేరుతో ప్రజల నడ్డి విరిచేందుకు దొడ్డి దారిలో ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా డిస్కంలు విద్యుత్ ఛార్జీల పెంపును ప్రతిపాదిం చాయి కానీ ఆయన అందుకు ససేమిరా అన్నారు.ట్రూ అప్ ఛార్జీల పెంపునకు కూడా అనుమతి ఇవ్వకుండా దాదాపు 1200 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించింది.విద్యుత్ అనేది రాష్ట్ర ప్రగతికి ఇంజన్ లాంటిదని ఆయన భావించారు కనుకే విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపలేదు. దాని ఫలితాలు ఇవ్వాళ తెలంగాణలో కనిపిస్తున్నాయి రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి నాలుగు రెట్లు పెరిగింది. భారీ పరిశ్రమలు, (ఎస్ఎంఎస్ఈ) లకు 24 గంటలు కరెంట్ సరఫరా చేయటంతో పరిశ్రమ వర్గాలు సంతోషంగా ఉన్నాయి. ఎస్ఎంఎస్ఈ రంగం లో తెలంగాణ సాధించిన అభివృద్ధి ని ఇటివలే కాంగ్రెస్ ప్రభుత్వమే నివేదిక విడుదల చేసింది. తెలంగాణ అభివృద్ధికి విద్యుత్ రంగంలో తీసుకొచ్చిన సమూల మార్పులు, ప్రజలపై ఎలాంటి భారం పడకుండా చేపట్టిన చర్యలే కారణం. ప్రభుత్వం విద్యుత్ ను కేవలం ఒక వ్యాపార వస్తువు గా చూడటం దురదృష్టకరం. లాంటి విద్యుత్ విషయంలో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పరిశ్రమలు (ఎస్ఎంఎస్ఈ), గృహాలకు విద్యుత్ ఛార్జీలు అడ్డగోలుగా పెంచితే మొత్తం ఆర్థిక వ్యవస్థ కుదేలవుతుంది.గతంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఐఅఖీ గారు, అప్పటి డిస్కం లు ప్రజల పైన విద్యుత్ చార్జీల భారాన్ని వేయలేదన్నారు. ప్రభుత్వం బాధ్యత మరిచి అడ్డగోలుగా డిస్కంల ద్వారా చేయిస్తున్న ఈ ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించాలని బాధ్యత కలిగిన ఈఆర్సీ ఈ విషయంలో ప్రజలు, రాష్ట్రం క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవాలనీ బీఆర్ఎస్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని వేముల తదితరులు విన్నవించారు.

బాణాసంచా దుకాణాలకు లైసెన్స్‌తప్పనిసరి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్24 (జనంసాక్షి) : నగరంలో దీపావళి పండగకు బాణసంచా విక్రయించే దుకాణాదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. రిటైల్ దుకాణాలకు రూ.11 వేలు, హోల్ సేల్ దుకాణాలకు రూ.66 వేలు లైసెన్స్ ఫీజు నిర్ణయించినట్లు కమిషనర్ ప్రకటించారు. బాణ సంచా దుకాణాలను ఫుట్‌పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయవద్దని సూచించారు. అదేవిధంగా స్టాల్స్‌కు ఏర్పాటు చేసే విద్యుత్‌కు సంబంధించి నాణ్యమైన పరికరాలు ఉపయోగించాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే అందుకు దుకాణాల యజమానులే బాధ్యత వహించాలని కమిషనర్ తెలిపారు. కాలనీలు, బస్తీలకు దూరంగా మైదానాలు, పెద్ద హాల్స్‌లో తగిన ఫైర్ సేఫ్టీతో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి స్టాల్ వద్ద చుట్టు పక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్, జీహెచ్ ఎంసీ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులు, న్యాయస్థానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించా రు. కొన్ని టపాసుల అమ్మకాలపై నిషేధం ఉందని, వాటి అమ్మకాలకు అనుమతి లేదన్నా రు. నిబంధనలు ఉల్లంఘించే దుకాణాదారుల తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

కాటమయ్య కవచాలతో గీతన్నలకు రక్షణ

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి) : గీత కార్మికుల సంక్షేమం, పరి రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మానకొండూరు నియోజకవర్గం పరిధిలోని వివిధ మండలాలకు చెందిన 250 మంది కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... కల్లు గీత ప్రమాదకమైన వృత్తి అని, తాటి చెట్లు ఎక్కి దిగేటప్పుడు ప్రమాదవశాత్తు జారిపడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నాయన్నారు. ఇలాంటి ప్రమాదా ల్లో కొందరు గాయపడగా, మరి కొందరు మృత్యువాత పడ్డారన్నారు. తాటి చెట్లపై నుంచి జారిపడకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి కాటమయ్య రక్షణ కవచాలను తయారు చేయించిందన్నారు. ఇక నుంచి ఏ ఒక్క గీత కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను అందిస్తున్నామని ప్రతి గీత కార్మికునికి రక్షణ కిట్లను అందజేయడం జరుగుతుందన్నారు. మానకొండూరు నియోజక వర్గంలో 1600 మంది గీత కార్మికులుండగా, తొలి దశలో 250 మందికి రక్షణ కవచాలు అందించామని, రెండో విడతలో మిగితా వారికి అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు. తాటి చెట్ల ప్రమాదాల నివారణ కోసం గీత కార్మికులు తప్పనిసరిగా రక్షణ కవచాలను ధరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. తొలి విడతలో రక్షణ కవచాలు పొందలేని వారు నిరుత్సాహానికి గురి కావద్దని, అందరికీ ఈ కిట్లు అందజేస్తామని ఆయన తెలిపారు. బీసీ సంక్షేమశాఖ జిల్లా అభివృద్ధి అధికారి అనిల్ ఎం.ప్రకాశ్ మాట్లాడుతూ... వచ్చే నవంబర్ మాసాంతంలోగా కల్లు గీత కార్మికులందరికీ రక్షణ కవచాలు పంపిణీ చేస్తామన్నారు. రక్షణ కవచాల పంపిణీలోమానకొండూరు నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, ఒగ్గె దామోదర్, , బత్తిని శ్రీనివాస్ గౌడ్, పడాల శంకరయ్య, గోపు మల్లారెడ్డి, గోపగోని బస్వాగౌడ్, నోముల అనిల్, ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి పి.శ్రీనివాస్ రావు, సర్కిల్ ఇన్ స్పెక్టర్ సాయిబాబా, బీసీ సంక్షేమశాఖ ఏపీసీడబ్ల్యూటి.సంపూర్ణ, హెచ్.డబ్ల్యూవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో అభివృద్ధి చేస్తున్నాం

- ఎల్ఆర్ఎస్ ఉంటేనే ఇంటి నిర్మాణానికి అనుమతి
- సుడా పరిధిలో 21వేల పైన అప్లికేషన్లు పెండింగ్
- త్వరితగతిన మాస్టర్ ప్లాన్ ను అందుబాటులోకి తీసుకువస్తాం.
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి) : చిత్తశుద్ధితో కరీంనగర్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సుడా పరిధిలోని ప్రజలు ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఎల్ఆర్ఎస్ ఉంటేనే నూతన ఇంటి నిర్మాణం కోసం అనుమతి పొందే అవకాశం ఉంటుందని, ఎల్ఆర్ఎస్ కటాఫ్ తేదీ ముగిస్తే మళ్ళీ అవకాశం వచ్చేంత వరకు వేచి చూడాల్సి వస్తుందని అన్నారు. నగరంలోని రోడ్లు భవనాల అతిథి గ్రహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడారు. 2020 ఆగస్టు 26 తర్వాత వ్యవసాయ భూముల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్లకు ఎల్ఆర్ఎస్ చేసుకునే అవకాశం కానీ, బిల్డింగ్ పర్మిషన్ కానీ తీసుకునే అవకాశం లేదన్నారు. అప్రూవల్ లేఅవుట్ ప్లాట్ లకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సుడా పరిధిలో ఇప్పటివరకు ఇంకా ఇరవై ఒక్క వేల అప్లికేషన్లు పెండింగ్లో ఉన్నాయని, పెండింగ్ అప్లికేషన్ల క్రమబద్ధీకరణ కోసం త్వరితగతిన క్లియర్ చేసుకోవాలని ప్రజలకు సూచించారు. సుడా అప్లికేషన్ లను సవరించడానికి, అనుమతి కోసం, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు లాగిన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల చివరి లోపు మాస్టర్ ప్లాన్ పై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేల సమయం తీసుకొని అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయసేకరణ కోసం సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ దిక్సూచిలా ఉంటుందన్నారు. ఇక అంగారికా టౌన్ షిప్ లో ప్లాట్లు కొన్న వారికి మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. గతంలో వేలం ద్వారా వచ్చిన నిధులతో గత పాలకులు అభివృద్ధి చేయాల్సి ఉండే చేయకపోవడం వల్ల వేలంలో ప్లాట్లు కొన్న వారంతా సొసైటీగా ఏర్పడి పలుమార్లు మాదృష్టికి తీసుకు రావడం జరిగిందని ప్రస్తుతం రెండు కోట్లతో పనులు చేయడానికి టెండర్లు పిలిచామని వెంటనే పనులు ప్రారంభిస్తామని ఈ పనులు పూర్తయ్యే లోపు మిగిత నిధులు మంజూరు కు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పలు కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికి సహకరించి, ఇప్పుడు గత నాలుగు నెలలుగా సుడా చైర్మన్ గా తన పనితీరును ఎప్పటికప్పుడు మీడియా ద్వారా చేరవేస్తున్న మీడియా ప్రతినిధులందరికీ కోమటిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో సుడా అభివృద్ధికి అందరి సహకారం అవసరమని, అందరూ ఎల్లవేళలా సుడాభివృద్ధికి సహకరిస్తారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో సయ్యద్ ఖంరొద్దిన్, కుర్ర పోచయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, లయక్, షబానా మహమ్మద్రజితా రెడ్డి, ముల్కల కవిత, తిరుమల, హసీనా, మహాలక్ష్మి, మాసుంఖాన్, సత్యనారాయణ రెడ్డి, కిరణ్ రెడ్డి, సుదర్శన్, షేహెన్షా, అస్తపురం రమేష్, కొట్టె ప్రభాకర్, బషీర్, భారీ, ఖలీల్, నదీమ్, తమ్మడి ఎజ్రా తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌లో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్

- రూ.650 కోట్ల వ్యయంతో ఏర్పాటు
- యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్24 (జనంసాక్షి) : దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రైల్వే జీఎం అరుణ్‌కుమార్‌తో రాష్ట్ర ఎంపీల సమావేశం అనంతరం రైల్ నిలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నా మన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వే బ్జడెట్‌ను పెంచామన్నారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. మరిన్ని తీసుకొస్తామన్నారు. రూ.720 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పనులు చేస్తున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్‌ను పొడిగించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి రూ.650 కోట్లు అవసరమని చెప్పారు. ఘట్‌కేసర్ వరకు ప్రస్తుతం ఎంఎంటీఎస్ సర్వీసు ఉందని.. అక్కడి నుంచి యాదాద్రి వరకు విస్తరించాల్సి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం సహకరించకున్నా ఎంఎంటీఎస్ సర్వీసును పొడిగిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో ఎంపీలు సురేష్‌రెడ్డి, కావ్య, డీకే అరుణ, రఘునందన్‌రావు పాల్గొన్నారు. పలు సమస్యలను వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈదుల నాగులపల్లి స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని ఎంపీ రఘునందన్ రావు కోరారు. కొల్లూరు, ఈదుల నాగులపల్లి రైల్వే బ్రిడ్జిని అభివృద్ధి చేయాలన్నారు. జర్నలిస్టులు, దివ్యాంగులకు రైల్వే పాస్‌లను పునరుద్ధరించాలని కోరారు. మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 అక్టోబర్ 2024

నేనూ నీ కుటుంబమే

నీ నుండి వేరుపడి
నాకు నేనుగా నిలబడి
ప్రతి క్షణం..
తిరుగుతూనే ఉన్నాను నాచుట్టూ
బంధాన్ని వీడలేక నీచుట్టూ!

నీ వెచ్చని చూపులు
స్పృశిస్తూనే ఉన్నాయి నన్ను
అప్పుడప్పుడు
ఉల్కలతో పలుకులు
ప్రేమ వీడక! బంధం మరువక!!

నీది నాది.....
తల్లీ బిడ్డల బంధమే!
కర్తవ్య పాలనలో నేను
కన్న ప్రేమతో నీవు!!

దూరంగా ఉన్నా తీరని బంధమే
నేనూ నీ కుటుంబమే!!

జగ్గయ్య.జి
9849525802

ఎందుకు?

సరిపోతుందని తెలిసీ
చాలు అనరు!

ఒప్పించడం ముఖ్యమని
ఎరిగినా నొప్పిస్తారు!

తప్పదు అని తెలిసీ
తప్పించుకునే ప్రయత్నం!

ప్రకృతి
తన ధర్మాన్ని మరువదు!
వికృతి
మనిషికే ఎందుకు?

జగ్గయ్య.జి
9849525802

రష్యా సోషలిస్ట్ విప్లవం

అక్టోబర్ అంటే ప్రపంచ వ్యాప్తంగా శ్రామిక ప్రజలకు గుర్తుకు వచ్చేది 1917 (అక్టోబర్ 25) రష్యా అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం. దాని నాయకుడు అయిన కామ్రేడ్ లెనిన్, కామ్రేడ్ స్టాలిన్‌లు గుర్తుకు వస్తారు. కామ్రేడ్ లెనిన్, కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వం వహించిన రష్యన్ కమ్యూనిస్ట్ పార్టీ (బోల్షెవిక్) సోషలిస్ట్ రాజ్య నిర్మాణం చేయడంలో ప్రపంచ శ్రామిక ప్రజలకు మార్గ దర్శకత్వం అందించింది.

వేల సంవత్సరాల వర్గ సమాజాల చరిత్రకు భిన్నంగా ఈ భూమండలంపై మొదటి సారిగా ప్రపంచాన్ని కుదిపి వేసిన రష్యా అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం ప్రపంచ శ్రామిక వర్గానికి గొప్ప ఉత్సాహం ధైర్యం ప్రేరణ కలిగించింది.పాలక భూస్వామ్య పెట్టుబడి దారీ వర్గాలు తీవ్ర భయ కంపితులు అయినారు.బానిస సమాజంలో భూస్వామ్య సమాజంలో వేల సంవత్సరాలుగా దోపిడీ పీడన అణిచివేత వివక్ష అనుభవిస్తున్న ప్రజలకు మార్క్సిజం సిద్ధాంత ఆధారంగా దోపిడీ అణిచివేతల నుండి విముక్తి లభించడం చారిత్రాత్మక మైనది .మానవ జాతి చరిత్రలో గొప్ప ప్రజా విప్లవం.దీనికి సాటి రాగలిగిన విప్లవం మరొకటి ప్రపంచంలో లేదు.

సోషలిస్ట్ విప్లవము విజయవంతం అయిన వెంటనే క్రింది నుండి శ్రామిక ప్రజాస్వామ్య వ్యవస్థ సోవియట్ వ్యవస్థను శ్రామిక వర్గ ప్రజల ప్రభుత్వ వ్యవస్థగా మార్చింది.కార్మిక వర్గ నాయకత్వంలో పీడిత వర్గాల కోసం శ్రామిక వర్గ ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా నూతన సోషలిస్ట్ రాజ్యాంగం ఏర్పాటు అయింది.సోషలిజం సమాజం కమ్యూనిస్ట్ సమాజానికి తొలి దశ మాత్రమే.సోషలిజంలో శక్తి కొద్దీ పని,పనిని బట్టి పలితం వుంటుంది.కమ్యూనిజంలో శక్తి కొద్దీ పని, అవసరం మేరకు ఫలితం అనే సూత్రం ప్రకారం పంపిణీ వుంటుంది. కామ్రేడ్ లెనిన్ నాయకత్వంలోని యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్ట్ రష్యా (యుఎస్ఎస్ఆర్) ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే పెట్టుబడి దారుల భూస్వాముల వ్యక్తిగత ఆస్తిగా వున్న ఉత్పత్తి సాధనాలను జాతీయం చేశారు. వ్యవసాయక రంగంలో పారిశ్రామిక రంగంలో మూడు రకాల విధానాలతో సోషలిస్ట్ ఆర్థిక విధానం కొనసాగింది. అవి 1) ప్రభుత్వ క్షేత్రాలు 2) సమిష్టి క్షేత్రాలు 3) వ్యక్తిగత అస్తి.

వ్యక్తిగత ఉత్పత్తి సాధనాలు చిన్న రైతులు లేదా చిన్న పరిశ్రమ దారుల దగ్గర వున్న వాటిని చైతన్య పూర్వకంగా సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలోకి ఆకర్షించాలి తప్ప బలవంతపు పద్ధతుల్లో జాతీయం చేయడం వుండదు. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలలో వచ్చే పలితాలు నిరంతరం అభివృద్ధి చేసే సోషలిస్ట్ చైతన్యం బట్టి వ్యక్తి గతముగా వుండే చిన్న ఉత్పత్తి దారులు తమ స్వంత ఆస్తులను వదులుకుని జాతీయం చేయడం వుంటుంది. వ్యక్తిగత అస్తి తగ్గకుండా పెరిగితే తిరిగి బూర్జువా వ్యవస్థలోకి పునరుద్ధరణ అవుతుంది. సోషలిస్ట్ చైతన్యం అభివృద్ధి చేసే విధానాలపై కమ్యూనిస్ట్ పార్టీ కేంద్రీకరించాలి. చైతన్య పూర్వక కృషి చేయకపోతే మితవాద ఉదార వాద పద్ధతులు అభివృద్ధి అయి సోషలిస్ట్ రాజ్యాలు తిరిగి పెట్టుబడి దారి రాజ్యాలుగా మార్పు చెందుతాయి అనేది విషాదకరమైన గుణపాఠంగా వుంది. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలో సోషలిస్ట్ పోటీ వుంటుంది. సమిష్టి క్షేత్రాలలో ప్రభుత్వ క్షేత్రాలలో ప్రణాళికబద్ధమైన ఈ పోటి పాత బూర్జువా వ్యవస్థకు భిన్నంగా పదుల రేట్ల ఉత్పత్తి పెరిగింది. విప్లవ విజయం తరువాత కుడా మొదటి ప్రపంచ యుద్ధము కొనసాగడం ,దేశ విదేశ దోపిడీ వర్గాలు ప్రైవేట్ గ్యాంగ్ లతో విచ్చిన కర మిలటరీ దాడులు ఆర్థిక వ్యవస్థను పెద్ద ఎత్తున ధ్వంసం చేసినారు.కమ్యూనిస్ట్ పార్టీ యుద్ధం కొనసాగిస్తూ వెనుక బడిన ఉత్పత్తి విధానం నుండి సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి కోసం చేసిన కృషి అమోఘం .విప్లవ విజయం రొట్టె కరువై ఆకలి చావులు సంభవించిన పరిస్థితి నుండి సామ్రాజ్య వాద ఆర్థిక వ్యవస్థలను అధిగమించి సాధించిన సోషలిస్ట్ ఆర్థిక అభివృద్ధి గొప్పది.దేశంలో నిరుద్యోగం ఆకలి ద్రవ్యోల్బణం లేదు .మార్క్స్ ఎంగెల్స్ లెనిన్ రాసిన గైడ్ లైన్స్ పై ఆధారపడి ప్రపంచంలో మొదటిసారిగా నూతన ఆర్థిక వ్యవస్థ నిర్మాణం చేయడం కమ్యూనిస్ట్ పార్టీకి ప్రజలకు కొత్త అనుభవం. సోషలిస్ట్ ఆర్థిక విధానం అభివృద్ధి చేసే క్రమంలో మార్క్సిజం అర్థం చేసుకోవడంలో అవగాహన రాహిత్యం , అనుభవం రాహిత్యం ఫలితంగా తప్పులు బలహీనతలు ఉన్నప్పటికీ ప్రపంచ ప్రజలను ఆకర్షించే బలమైన సోషలిస్ట్ దేశంగా అవతరించింది.

సోవియట్ రష్యాలో కొనసాగించిన సోషలిస్ట్ విధానాలు సంక్షిప్తంగా.. : 1) వ్యక్తిగత ఆస్తిని రద్దు చేస్తూ ఉత్పత్తి సాధనాలను జాతీయం చేసింది.

2) శ్రామికవర్గ ప్రజాస్వామ్య వ్యవస్థగా సోవియట్ రాజ్యాంగం సోవియట్ ప్రభుత్వం వ్యవస్థగా నిర్మించింది. అన్ని జాతులకు సమాన హోదా కల్పిస్తూ అన్ని భాషలను అభివృద్ధికి దోహదపడింది.

3) అసమానతలు లేని సమానత్వ సాధన కోసం రష్యన్ సోషలిస్ట్ రాజ్యం పని చేసింది.

4) క్రమ బద్ధమైన పంపిణీ వ్యవస్థ ధరలు డబ్బు చలామణి వుంటుంది.

5) అందరికీ పని కల్పించే నిరుద్యోగులు లేనట్టి ఆర్థిక వ్యవస్థ ఏర్పడింది.

6) శాస్త్రీయ పరిశోధన లను అభివృద్ధి చేస్తూ దేశాన్ని పారిశ్రామిక వంతం అయింది.

7) బానిస ,ఫ్యూడల్ ,బూర్జువా సంస్కృతులకు వ్యతిరేకంగా సోషలిస్ట్ శ్రామిక వర్గ సంస్కృతిని అభివృద్ధి చేసింది. ఏ రూపంలో నైన ఆధిపత్య భావజాలాన్ని వ్యతిరేకిస్తూ సమానత్వ సంస్కృతిని అభివృద్ధి పరిచినారు

8) శ్రమను గౌరవించే శాస్త్రీయ విద్యావిధానం కొనసాగింది.

9) స్త్రీ పురుష సమానత్వం కోసం అన్ని రకాల చర్యలు తీసుకున్నది.పితృస్వామ్య భావాలకు వ్యతిరేకం గా ఎడ్యుకేషన్ క్యాంపెయిన్ చేపట్టింది.

10) మనుషులను శ్రమను గౌరవించే విధమైన సోషలిస్ట్ స్నేహ పూర్వక పోటీ పెంచే విధమైన ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలను కొనసాగించే విధానాలు చేపట్టింది.

11) మత ప్రాతిపదికన వుండే అన్ని అసమానతలను రద్దు చేస్తూ మతం విషయంలో రాజ్యం జోక్యం కానీ మద్దతు కానీ లేకుండా లౌకిక వాదం పాటించింది.

సోషలిస్ట్ రాజ్యంలో ఎన్నికలు :

బూర్జువా ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థకు సోషలిస్ట్ ప్రజాస్వామ్య ఎన్నికల వ్యవస్థ భిన్నమైన తేడా వుంటుంది. ఈ ఎన్నికలలో కోట్లు డబ్బులను బీరు బిర్యానీలను ఎరగా వేసిన పద్ధతి వుండదు.సోవియట్ ఎన్నికలలో కులం మతం ప్రాంతం అంటూ కుల మత రాజకీయాలు లేవు.సోవియట్ ఎన్నికలలో వేల కోట్ల ప్రజల డబ్బును వృధా చేయడం వుండదు.సోవియట్ ఎన్నికలలో నెలల తరబడి ఎత్తులు జిత్తులు డైవర్షన్ పాలిటిక్స్ లేవు. సోవియట్ ఎన్నికలలో అభ్యర్థులను కొనడం అమ్మడం లేదు.సోవియట్ ఎన్నికలలో డమ్మీ అభ్యర్థులు ,కోవర్ట్ రాజకీయాలు లేవు. ఎన్నికలలో ప్రజాస్వామ్యం అనే మోసపు మాటలతో ఓటు ఆయుధం అని అగ్ర కుల భూస్వాముల పెట్టుబడి దారుల ఎన్నిక అయ్యే ధనిక ప్రజాస్వామ్యంకు భిన్నంగా శ్రామిక వర్గం తమ కోసం తాము ఎన్నిక అయ్యే ,తమ ప్రభుత్వ పాలన సోషలిస్ట్ ప్రభుత్వం నెలకొల్పింది. క్రింది నుండి సోవియట్ (శ్రామిక ప్రభుత్వం)లు ఎన్నిక అవుతాయి.క్రింది యూనిట్ తన పై యూనిట్ ను ఎన్నిక చేస్తూ తిరిగి పై యూనిట్ తన పై యూనిట్ ను క్రమంగా ఎన్నిక చేసే విధానం కేంద్ర స్థాయి వరకు కొనసాగుతుంది. .శ్రామిక ప్రజలు సోవియట్ లను ఎన్నిక చేయడంలో కార్మిక వర్గ ప్రాధాన్యత గా రైతాంగం పేటి బూర్జువా వర్గాల ప్రాతినిధ్యం మహిళ ప్రాతినిధ్యం తప్పనిసరి గా వివిధ నిష్పత్తి ప్రాతిపదికన విధిగా ఎన్నిక చేయ వలసి వుంటుంది.

కమ్యూనిస్ట్ పార్టీ సభ్యుల ప్రాతినిధ్యం విధిగా వుంటుంది. పాత భూస్వాములకు పాత పెట్టుబడి దారులకు చాలా కాలం వరకు ఓటు హక్కు కానీ ఎన్నిక హక్కు కానీ వుండదు.కుల మత ప్రాతినిధ్యం వుండదు. ప్రజల నుండి ఎన్నికయ్యే సోవియట్ ఎన్నికల విధానం శ్రామిక ప్రజల ఆర్థిక రాజకీయ సాంస్కృతిక విధానాల అభివృద్ధికి ఉపయోగ పడుతుంది.అదే నిజమైన శ్రామిక ప్రజాస్వామ్యం.ఆ విధానమే సోషలిస్ట్ రాజ్యాలుగా వున్న రష్యా చైనా ప్రజలు సుమారు నాలుగు దశాబ్దాలు దోపిడీ అణిచివేత లు లేకుండా ప్రపంచంలో అత్యున్నతంగా జీవించారు. చిన్న ఉత్పత్తి దారులు కలిగి వున్న వ్యక్తిగత అస్తి ని కంట్రోల్ చేస్తూ సోషలిస్ట్ ఆర్థిక విధానం లోకి మార్పు చెందే క్రమంలో ఉదార వాద మిత వాద వైఖరుల పలితంగా ,సామ్రాజ్య వాదుల కుట్రల పలితంగా సోషలిస్ట్ రాజ్యాలు పెట్టుబడి దారీ రాజ్యాలుగా మారిపోవడం ప్రపంచ శ్రామిక వర్గానికి తీవ్రమైన నష్టం. వేల సంవత్సరాల వర్గ దోపిడీ కొనసాగిన మానవ సమాజంలో వర్గ రహిత శ్రామిక వర్గ సోషలిస్ట్ రాజకీయాల ప్రారంభం 200 ఏండ్లు కూడా కాలేదు.

ఏ సమాజ మార్పులు అయిన వేల సంవత్సరాలు పట్టింది.భారత దేశం నుండి బ్రిటిష్ వలస పాలన నుండి స్వతంత్రం పొందటానికి సుమారు 4వందల సంవత్సరాలు పట్టింది. ఏ విప్లవం అయిన వెనుకంజలు వంకర టింకరలు లేకుండా లేదు. ప్రపంచ జనాభాలో నాలుగవ వంతు సోషలిస్ట్ రాజ్యాలను నెలకొన్న గొప్ప అనుభవం నుండి ప్రపంచ వ్యాపితంగా వుండే కమ్యూనిస్ట్ లు గుణపాఠాలు తీసుకోవడం తిరిగి పురోగమించడం తప్పనిసరిగా జరిగి తీరుతుంది. నేటి పెట్టుబడి దారి వ్యవస్థ మూలంగా మానవ సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సోషలిస్ట్ సమాజం మాత్రమే.మరో ప్రత్యామ్నాయం ఏమీ లేదు. అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం వర్ధిల్లాలి. కామ్రేడ్ లెనిన్, కామ్రేడ్ స్టాలిన్ కు విప్లవ జోహార్లు.

జంపన్న
మార్క్సిస్ట్, లెనినిస్ట్ నాయకుడు

విధ్వంసకారుల న్యూ లీడర్ బుల్డోజర్

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

భారతదేశంలో ఇప్పుడు విధ్వంసకారుల కు న్యూ లీడర్ బుల్డోజర్ రూపంలో వచ్చేసాడు. కక్ష సాధింపుల కు ఇదో మార్గం అయిపోయింది. ఇల్లు కూల్చేసి, నిలువ నీడ లేకుండా చేస్తే అయిపోతుంది. ఆ కుటుంబం సర్వనాశనం అయిపోతుంది. అందుకే బుల్డోజర్ ఇప్పుడు కొత్త లీడర్ అయింది. గతంలో కిరాయి గుండాలు, రౌడీలు చేసే పని ఈ కొత్త లీడర్ ఇప్పుడు చేయడం జరుగుతుంది. లక్షల కుటుంబాలు ఇప్పుడు, ఈ చర్యల వల్ల నిలువ నీడలేని వారు అయిపోయారు.

ఇదో డైనోసర్

గతంలో మనుషులను మింగే డైనోసర్ ఉండేది అంటారు. దాని రూపం మాత్రమే ఇప్పుడు మనం అక్కడక్కడ చూస్తున్నాము!అది మనుషులను మాత్రమే కాదు, తనకన్నా చిన్న డైనొసర్లను కూడ మింగుతుందట అలాంటి డైనోసర్ ఇప్పుడు బుల్డోజర్ రూపంలో వచ్చేసింది.ఈ బుల్డోజర్ మరీ దేంజర్ గా ఉంది.తమకు పొసగని, పడని వ్యక్తుల, ముఖ్యంగా ఒక సామాజిక వర్గంకు చెందిన వారి భవనాలను, ఇండ్లను ఏదో ఒక నెపం తో నిమిషాల్లో కూల్చిసే బుల్డోజర్ ఇది! ఈ బుల్డోజర్ నీతి కి రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యాణ, మధ్యప్రదేశ్,అసోమ్ రాష్ట్రాల్లో తెరలేపారు.ముఖ్యంగా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ బుల్డోజర్ నీతి కొనసాగుతున్నది.కొడుకు తప్పు చేస్తే,నీ ఇంటి లోని మరో పోర్షన్ లో ఉన్న వ్యక్తి ఏదైనా నేరం చేసిన కేసులో ఉంటే,ఆశిక్ష మొత్తం కుటుంబానికి వేస్తున్నారు.ఆ కుటుంబానికి చెందిన మొత్తం ఇల్లు కూల్చేసి, నేల మట్టం చేసి, ఆ కుటుంబానికి నిలువ నీడ లేకుండా చేస్తున్నారు. సామాన్యుల ఇండ్ల ను అక్రమ నిర్మాణాల పేరిట కూల్చేయడం జరుగుతున్నది. ఒక సామాన్యుడు జీవితమంతా కష్టపడి, సంపాదించి, పైసా, పైసా కూడబెట్టి ఇల్లు కట్టుకుంటాడు, ఇలా దశాబ్దాల అనంతరం వారి కల నెరవేరుతుంది. అలాంటి ఇల్లు ను, వారి చెమట, రక్తం ధారపోసి నిర్మించుకున్న ఇంటిని డైనోసర్ లాంటి బుల్డోజర్ మింగివేస్తుంది. నేల మట్టం చేస్తుంది. ఉదయపూర్ లో ఒక అటో డ్రైవర్, అతని పేరు రాషీద్ అతను ఒక వ్యక్తికీ తన ఇంటి పైన పోర్షన్ అద్దెకు ఇచ్చాడు. అతను ఇటీవల ఒక కేసులో ఇరుక్కున్నాడు, అంతే ప్రభుత్వం రాషీద్ ఇంటిని బుల్డోజర్ తో నేలమట్టం చేసేసారు. ఇలా ఎన్నో ప్రాంతాల్లో, ఎన్నెన్నో ఇండ్లను, వ్యాపార సముదాయాలను కూల్చేశారు.యూపీ లోని బెహేరాచ్ లో 23 ఇండ్లకు నోటీసు లు అతికించారట, అక్కడ హింస చెలరేగిన విషయం విదితమే.

యోగి వెంటే బుల్డోజర్

యూపీలో అయితే సీఎం యోగి ఆదిత్యనాథ్ వెంటే బుల్డోజర్ అనే పరిస్థితి ఉంది. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే ఒకరి మీద బీజేపీ కార్యకర్తలే దాడికి పూనుకున్న విషయాన్ని ఎమ్మెల్యే బహిరంగంగా మీడియా కు చెప్పిన విషయం విధితమే!చాలా చోట్ల ఒక సామాజికవర్గం పై పగపట్టినట్లే చేస్తున్నారు.ఫేక్ ఎన్కౌంటర్ లలో చంపుతున్నారు.యూపీ లోని సీఎం ఆదిత్యనాథ్ హయాంలో పదివేలకు పైగా ఎన్కౌంటర్ లు జరిగాయి. రైతుల మీద దాడులు, మహిళల మీద అత్యాచారాలు, హత్యలు కూడ ఎక్కువే! క్రైమ్ రేటు దేశంలోనే అత్యధికముగా యూపీ లోనే కనిపిస్తుంది. ముస్లింల ను పదే పదే అవమానిస్తూ మాట్లాడడం అసోమ్ సీఎం హేమంత్ బిస్వ శర్మ తర్వాత సీఎం ఆదిత్యనాథ్ కే దక్కుతుంది.ఈ ఇద్దరు రకరకాల జిహాద్ లు అంటూ ఒకే వర్గం మీద ఆరోపణలు చేస్తుంటారు. కులం, మతం పేరిట విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తూ ఉంటారు. ఆర్థికంగా ఆ కుటుంబాలను దెబ్బ తీస్తున్నారు.

కూల్చివేతల వల్ల 7 లక్షల కుటుంబాలు ఆగం

దేశంలో ఈ బుల్డోజర్ రాజకీయ నీతి కారణంగా లక్షల కుటుంబాలు ఆగం అవుతున్నాయి. దేశంలో బుల్డోజర్ కూల్చిన ఇండ్ల, భవనాల సంఖ్య ఇప్పటికి ఒక లక్ష 50 వేలకు పైగా ఉండగా, 7 లక్షల 38 వేల కుటుంబాలు ఇలా నిలువ నీడ లేకుండా అయిన దాఖలాలు ఉన్నాయి.

తెలంగాణలో కూల్చివేతలకు తేదా

అయితే తెలంగాణాలో చెరువులను, కుంటలను, నదులను, కాలువలను ఆక్రమించి కట్టుకున్న ఇండ్లను, కట్టడాలను, దీనికి ఒక ప్రత్యేక హైడ్రా విభాగం ను ఏర్పాటు చేసి, పర్యావరణ పరిరక్షణ కోసం కూల్చి వేతలు చేస్తున్నారు. హైదరాబాద్ లో మూసి చుట్టూ ఈ కార్యక్రమం మొదలు పెట్టారు. ఇక్కడ కూడ అక్కడక్కడా ఇదే సందుగా కొందరు అధికారం ను అడ్డుపెట్టుకుని కూల్చి వేతలకు పాల్పడుతున్నారు, అనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటి ఆరోపణలు రాకుండా, సామాన్యులు ఇబ్బంది పడకుండా సీఎం రేవంత్ రెడ్డి చూసుకోవాలి.

పిడికెడు ఆత్మగౌరవం కోసం కలేకురి ప్రసాద్ కవిత్వం

ఒక విప్లవాత్మక కవి, మార్క్సిస్టు విశ్లేషకుడు, దళిత ఉద్యమకారుడు. సినీ గీత రచయిత, సాహితీ విమర్శికులు, ప్రజానాట్య మండలిలో విప్లవ రచయితల సంఘంలో కీలక పాత్ర పోషించిన దళిత కవిత ఉద్యమ నాయకుడు. కలేకురి ప్రసాద్ కేవలం ఒక కవి మాత్రమే కాదు. ఆయన తమ కవిత్వం ద్వారా సమాజంలోని అణగారిన వర్గాల గొంతుగా నిలిచారు. కాలే కోరే ప్రసాద్ 1962 అక్టోబర్ 25వ తేదీన కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామంలో పేద మధ్య తరగతి ఉపాధ్యాయ దళిత కుటుంబంలో జన్మించాడు. అతను తన చిన్నతనంలో కంచికచర్లలో కోటేష్ అనే దళిత యువకుడ్ని పందిరి గుంజకు కట్టేసి పెత్తనం దారులు సజీవ దహనం చేయడంతో కలత చెందిన కాలేకూరు ప్రసాదు దళిత కవిత ఉద్యమం వైపు బాటలు వేశాడు. 70దశకంలో జరిగిన కారంచెడు ఘటనలో దళితుల మారణ కాండము వర్ణిస్తూ దళిత ఉద్యమ చైతన్య కవిత్వాన్ని రాయటం ప్రారంభించారు. వారి కవిత్వం సామాజిక అన్యాయాలను ఎండగట్టి, విప్లవ స్ఫూర్తిని నింపిన, ప్రసాద్ కవిత్వం దళితులు, కార్మికులు, రైతులు వంటి అణగారిన వర్గాల జీవితాలను ప్రతిబింబిస్తుంది. వారి కష్టాలు, బాధలు, ఆశలు ఆయన కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తాయి. ఆయన కవిత్వం జాతి, వర్గ, లింగ అసమానతలను తీవ్రంగా విమర్శిస్తుంది. ఆధిపత్య వర్గాల అణచివేతను బహిర్గతం చేసి, సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిస్తుంది. ప్రసాద్ మార్క్సిస్టు సిద్ధాంతాలను తమ కవిత్వంలో ప్రతిబింబించారు. ఆయన సమాజంలోని ఆర్థిక అసమానతలను విశ్లేషించి, విప్లవం ద్వారా మాత్రమే సామాజిక మార్పు సాధ్యమని నమ్మారు.ప్రసాద్ దళిత ఉద్యమంపై గణనీయమైన ప్రభావం చూపించారు. వారి కవిత్వం దళితుల ఆత్మస్థైర్యాన్ని పెంచి, ఉద్యమ స్ఫూర్తిని నింపింది.ప్రసాద్ కవిత్వం తెలుగు సాహిత్యంలో ఒక విప్లవాత్మక మలుపును తీసుకువచ్చింది. ఆయన కవిత్వం సామాజిక చైతన్యానికి దోహదపడింది. ఆయన కేవలం ఒక కవి మాత్రమే కాదు, ఒక సమాజ పరివర్తకుడు కూడా. కాలేకూరు ప్రసాద్ సినీ గేయ రచయితగా "కర్మభూమిలో పూసిన ఓ పువ్వా","భూమికి పచ్చని రంగేసినట్టు","చిన్ని చిన్ని ఆశలన్నీ చిందులేసలే" వంటి పాటలతో సినీ సాహిత్యంలో తనదైన సామాజిక స్పృహను తెలియజేశాడు. కలేకూరి ప్రసాద్ స్వీయరచనలు, దళిత సాహిత్యం దళిత స్త్రీసాహిత్య పరిషత్, దళితకిరణాలు, దళిత ఉద్యమం దళిత సాహిత్యోద్యమం. ఆంధ్రప్రదేశ్ దళితులు,పిడికెడు ఆత్మగౌరవం కోసం బహుజనకె రటా లు ప్రచురణ, అంటరానిప్రేమ. వంటి అనేక స్వీయ రచనలు చేసి తన జీవిత అనుభవాలను తను ఎదుర్కొన్న కుల వివక్షతను వివరిస్తూ అనేక రకాల రచనలు చేశారు. వీటితోపాటు అనేక పుస్తకాలను కూడా తెలుగులోకి అనువదించారు. స్వామి ధర్మతీర్థ రచించిన హిందూ సామ్రాజ్యవాదం చరిత్రను తెలుగులోకి అనువదించారు కలేకూరి ప్రసాద్. నేను ఎప్పుడుపుట్టానో తెలియదుగానీ వేలఏళ్ళ క్రితం ఈగడ్డమీదనే చంపబడ్డాను. తనెవరో , తన మూలాలేమిటో గుర్తించిన ఒకమూలవాసి చేసిన సాధికార ప్రకటనఇది. పిడికెడు ఆత్మగౌరవం కోసం, తనదైన జీవితంకోసం మరణం గొంతుమీద కాలేసి నిలదీసిన వైనమిది. కవిగా, కార్యకర్తగా, నాయకుగా, గాయకుడిగా, విమర్శకుడిగా, అనువాదకుడిగా, పాత్రియుడుగా, ప్రేమికుడిగా, కాముకుడిగా, సాయుధుడుగా, నిరయుధుడుగా, ఒక కొత్తరూపాన్ని ఆవిష్కరించుకుంటూ పోయినబహురూపి, సిద్ధాంతపరంగా, విప్లవవాదిగా మొదలై దళితవాదిగా, కొనసాగాడు. మార్క్సిజాన్ని అంబేద్కరిజాన్ని రెండు కళ్ళుచేసుకుని దృష్టికోణాన్ని విస్తరించుకున్నాడు. ఎక్కడా కుదురుగా నిలవకపోవడం అతనిప్రత్యేకత. అతను స్వేచ్ఛావాది, అరాచకవాది. ఒకమూసలో, ఇమిడే రకంకాదు. బంధాలకు, అనుబంధాలకు, సంకెళ్ళకు, ప్రేమలకు, పెళ్ళిళ్లకు, స్నేహాలకు, చిక్కినట్టే చిక్కి చిటికెలో మాయమయ్యేవాడు. అనేది ప్రముఖ రచయిత పైడితెరెష్ భాబు అభిప్రాయం. కలేకురి ప్రసాద్ కవిత్వం అణగారిన వర్గాలకు ఒక ధిక్కార స్వరం. అతని కవిత్వం మనల్ని సమాజంలోని అన్యాయాలను గమనించేలా చేస్తుంది, మార్పు కోసం పోరాడేలా ప్రేరేపిస్తుంది. కలేకూరి ప్రసాద్ కవిత వారసత్వం మనందరికీ స్ఫూర్తిదాయకం.

(అక్టోబర్ 25 కలేకురి ప్రసాద్ జయంతి సందర్భంగా...)

పూసపాటి వేదాద్రి
కవి సాహితి విశ్లేషకులు
9912197694

నా కండ్లు నీళ్లు తీసుకున్నాయి

మై కిసిసే నారాజ్ నహీ హూతా. ఇది నిజం. ఏ బాత్ సచ్చి హై. అవును నేను ఎవరితోనూ 'నారాజ్'గా ఉండను. నాది రాజీలేని, రాజీ పడని జీవితం. నా మీద నాకు ఎన్నడూ కూడ అసంతృప్తి లేదు. ఉన్నకాడ, ఉన్నదాంట్లో సంతృప్తిపడే, సంతృప్తిపడిన జీవితం నాది. ఎలాంటి పిర్యాదులు లేవు. ఆరోపణలు లేవు. నాతో ఎవరికైనా ఇబ్బంది ఉంటే. నామీద 'నారాజ్' ఉంటే నేనేమి చేయలేను. ఎందుకంటే 'నారాజ్' అనే ముచ్చట, మాటకు నా జీవితం లో చోటు లేదు. నా మీద కేసుపెట్టిన పోలీసుల మీద, నాకు శిక్షలు వేసిన జడ్జి మీద, నన్ను చిత్రహింసలకు గురిచేసిన, దాడులు చేసిన గుండాలు, పోలీస్ లమీద, నన్ను పరీక్షల్లో ఫెయిల్ చేసిన టీచర్ మీద, నన్ను విమర్శిస్తూ సంతోష పడిపోయిన వారి మీద నేను 'నారాజ్ 'కాలేదు. శాడిస్టుల్లా నాకు లేని అలవాట్లను, బుద్ధిని అంటగట్టి వికట నవ్వు నవ్వుకున్న వారి మీద నేను నారాజ్ కాలేదు. స్వంతోడు, బయటోడు, దోస్త్, దుష్మన్ ఎవరి మీద నేను నారాజ్ కాలేదు. నేను 'నారాజ్ 'కాలేదు. అవును నా రక్తం పంచుకుని పుట్టిన నా పెద్ద చెల్లి కౌసర్ ఇటీవల ఊపిరి విడిచి వెళ్ళిపోయినపుడు మాత్రం కొంత నా కండ్లు నారాజ్ అయి నీళ్లు తీసుకున్నాయి. నా కంటే చిన్నది, ఎన్నో కష్టాలు, నష్టాలు భరించి భర్తను, ఎదిగిన కొడుకును కండ్ల ముందే కోల్పోయిన కౌసర్ పది నెలలు కూడ బతుకలేదు. అదే రోజు నేను ప్రేమించే నా మనుమడు రయాన్(5) కు కడుపు నొప్పి వచ్చి, అది ఆపరేషన్ కు దారి తీసింది. ఆ పసిగుడ్డు బాధ చూడలేక,అందుకే కొంత నా కండ్లు, గుండె 'నారాజ్' అయ్యాయి!కండ్లు నీళ్లు తీసుకున్నాయి. కొంత 'నారాజ్' అయ్యాయి.

ఎండి. మునీర్, 9951865223

సింగరేణిలో ఉల్లంఘనలు

సింగరేణి ఎక్స్‌టర్నల్ రిక్రూట్మెంట్ ఉద్యోగాల భర్తీలో హారిజంటల్ రోస్టర్ రిజిస్టర్ నేపంతో మహిళలకు ఉద్దేశించిన 33శాతం రిజర్వేషన్ అమలలో ఉల్లంఘనలు ఉన్నాయి. సింగరేణి ఎక్స్‌టర్నల్ ఉద్యోగాల భర్తీలలో ప్రతి కేటగిరీలో 3 లేదా అంతకంటే ఎక్కువ నోటిఫైడ్ పోస్టులు ఉన్నప్పుడు మాత్రమే మహిళా అభ్యర్థులకు ఒక పోస్ట్ కేటాయించబడుతుందని సింగరేణి రిక్రూట్మెంట్ విభాగము వితండ వాదం చేస్తుంది. ఈ నిర్ణయం ప్రకారం ఓసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యుసి మహిళ అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుంది. ఎస్టేట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, వెల్ఫేర్ ఆఫీసర్, ఫారెస్ట్ ఆఫీసర్, ఐతఈడి ఆఫీసర్ తదితర పోస్టులలో ప్రతి కేటగిరీలో మూడు పోస్టుల ఖాళీలు ఏర్పడటం చాలా అరుదు. అంటే ఓసీ, ఎస్సి, ఎస్టి, బిసి వర్గాల్లో 3 లేదా అంతకంటే ఎక్కువ ఖాళీలు ఏర్పడినపుడు మాత్రమే మహిళా రిజర్వేషన్ కల్పిస్తారు. అలాంటి పరిస్థితిలో ఆయా కేటగిరీ మహిళ అభ్యర్థులకు 1 లేదా 2 పోస్టులు ఖాళీలు ఏర్పడినపుడు 33% మహిళా రిజర్వేషన్ అమలకు నోచుకోదు. ఈ పద్ధతి ద్వారా మహిళల రిజర్వేషన్ చట్టబద్ధమైన నిబంధనల ఉల్లంఘన జరుగుతుంది. గౌరవ సుప్రీంకోర్టు రాజేష్ కుమార్ దరియా vs స్టేట్ ఆఫ్ రాజస్థాన్ (అప్పీల్ (సివిల్) 3132 ఆఫ్ 2007) కేసులో ఇచ్చిన తీర్పులో హారిజాంటల్ రోస్టర్ రిజిస్టర్ పద్ధతిని సూచిస్తూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ మార్గదర్శకాలను నిర్దేశించాయి. ఆ

రాష్ట్రంలో నూతనంగా 5 క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు

- హైవే ప్రమాదాల తక్షణ వైద్య సేవల కోసం 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు
- తెలంగాణలో ఉన్న ప్రతి పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ
- నిరంతరం విద్యా కొనసాగుతూ.. టెక్నాలజీతో పోటీపడాలి
- ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి
- దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

మెడక్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి):

స్థానిక మెడక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్ లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల లోని ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర్ రాజనర్సింహ, దేవాదాయ ,ధర్మాదాయ పర్యాటక శాఖ మంత్రి కొండ సురేఖ ఎంపీ రఘునందన్ రావు, మెడక్ ఎమ్మెల్యే మదనపల్లి రోహిత్ రావ్, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి ఉచిత నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో రాష్ట్రంలో నూతనంగా 5 క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. డయాబెటిస్ క్యాన్సర్ బిపి గుండె సంబంధిత వ్యాధుల సమస్యలపై గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో మొబైల్ స్క్రీనింగ్ సెంటర్ల యూనిట్లు ఏర్పాటు చేయాలన్నారు. హైవే ప్రమాదాల తక్షణ వైద్య సేవల కోసం 74 ట్రామా కేర్ సెంటర్ల ఏర్పాటు చేయాలన్నారు.

సమాజంలోని పౌరుల భవిష్యత్తు వైద్య విద్యార్థుల చేతుల్లో ఉందని, వైద్య వృత్తి లో రోగులకు సేవలు అందించడం తృప్తి గా ఉంటుందన్నారు. 90 శాతం వైద్యం స్థానిక ప్రాంతాల్లో జరగాలని, నగరాలకు వైద్యం కోసం రోగులు వెళ్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. 220 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాల, అన్ని రకాల మౌలిక వసతులను వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రారంభించుకోవాలన్నారు.

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తికి న్యాయం చేయాలని, వైద్యవృత్తి చదువుతూనే టెక్నాలజీతో పోటీపడాలన్నారు. వైద్య సేవలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవ చేయాలని యువ డాక్టర్లకు పిలుపునిచ్చారు. ఫ్రెండ్లీ డాక్టర్ గా ఉంటూ రోగులకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వృత్తికి న్యాయం చేసిన వారు అవుతరాన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థుల సూచించారు.

ఎంపీ రఘునందన్ రావు

ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందని, పేద ప్రజలకు న్యాయం చేసి మంచి వైద్యం అందించాలన్నారు. దేశవ్యాప్తంగా ఒక లక్ష ఏడు వేల ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులో ఉన్నయాన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెడక్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని ,ఇరవై ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, సభాముఖంగా మంత్రివర్యులకు వివరించారు.

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ మెడక్ ప్రజల చిరకాల కోరిక ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, స్వతహాగా నేను వైద్యుడిని అని, మెడక్ జిల్లా ప్రజల కష్టనష్టాలు తెలిసిన వాడిగా మీ కష్టాల్లో పాలుపంచుకుంటానని, ప్రజల కష్టాలు తీరుస్తానని, నేను మాటల్లో కాదు చేతల్లో పనిచేస్తూ ప్రజల బాగోగుల కోసం పని చేస్తానని తెలియజేశారు.

ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి

ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ మెడక్ వెనకబడిన ప్రాంతానికి మెడికల్ కాలేజీ రావడం జిల్లా ప్రజల అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వైద్య కళాశాల వల్ల హైదరాబాద్ లాంటి నగరాలకు వైద్యం కోసం వెళ్లకుండా వైద్యం అందుబాటులో రావడం గొప్ప విషయం అన్నారు. ఎంబిబిఎస్ తరగతుల లో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సీట్లు దక్కడం అందులో విద్యార్థినిలు ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఓపికతో సేవ చేసే విద్యార్థులు దొరికారన్నారు. రాజకీయాలు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని, నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని ,పూర్తిస్థాయి భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభోత్సవం చేయడం సంతోషకరమని ఈ ప్రాంత ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని, విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించలని, మెడికల్ కళాశాల కోసం చాలామంది కష్టపడ్డారని వారి కష్టానికి ఫలితం దక్కిందని తెలియజేశారు.

రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

మంత్రి దామోదర్ రాజనర్సింహ

మెడక్ బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి): రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా, నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం మెడక్ జిల్లా పిల్లి కొట్యాల్ లో వైద్య కళాశాల ఎంబీబీఎస్ ప్రారంభోత్సవం అనంతరం వైద్యం వ్యవసాయం, జిల్లా గ్రామీణ అభివృద్ధి, మార్కెటింగ్ సంబంధిత అధికారులతో మంత్రివర్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలని వ్యవసాయ పరంగా రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా నిర్వహించి రైతులకు సకాలంలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎన్ని నిర్వహిస్తున్నారు కొనుగోలు సక్రమంగా నడుస్తుందా రవాణా విషయంలో తీసుకుంటున్న చర్యలు క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా అనే విషయాలను జిల్లా పౌర సరఫరాల శాఖ ద్వారా సమగ్ర నివేదికలు అడిగి తెలుసుకుని క్షేత్రస్థాయిలో లోటు పాట్లను సరిదిద్దుకొని పని చేయాలన్నారు. రుణమాఫీకి సంబంధించి ఎంతమంది రైతులు లబ్ధి పొందారు, ఇంకా ఎవరెవరికి రుణమాఫీ చేయాల్సి ఉంది, బ్యాంకులతో ఏమైనా సమస్య ఉన్నదా, అనే విషయాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందుని ఆదేశించారు, మార్కెటింగ్ శాఖ ద్వారా పత్తి కొనుగోలు సక్రమంగా నడుస్తుందా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా జనసాంద్రత ఆధారంగా కొత్త ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రతిపాదనలు పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఎం యాదగిరి

దౌల్తాబాద్ అక్టోబర్ 24(జనం సాక్షి)

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దౌల్తాబాద్ ఐకెపి ఎపిఎం యాదగిరి పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. కావున రైతులు దళారుల నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యంలో నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఐకెపి కేంద్రాలను రైతులకు అవసరమైన కనీస వసతులను సమకూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఏలకు సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్న కారణంగా రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, సిఏలు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఉత్తర్వులకు బేకాతర్..!

మొక్కుబడిగా మైనింగ్ అధికారుల దాడులు..!

న్యాల్ కల్, అక్టోబర్ 24, (జనం సాక్షి) :

కొండను తవ్వి ఎలుకలను పట్టిన చందంగా తయారైంది జిల్లాలో మైనింగ్, రెవెన్యూ అధికారుల దాడులు. అక్రమ మైనింగ్ మాఫియా దందాపై ఆకస్మిక దాడులు చేయండి. అక్రమ వ్యాపారులు ఎంతటి వారైనా ఉపేక్షించకండి. కేసులు నమోదు చేయండి అంటూ.. తాజాగా జిల్లా పాలనాధికారి వల్లూరి క్రాంతి మైనింగ్, రెవెన్యూ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే..! ఏకంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఉత్తర్వులనే బేకాతర్ చేసిన విధంగా జిల్లా మైనింగ్ అధికారులు మొక్కుబడిగా దాడులు చేశారని స్థానికులు తీవ్ర ఆరోపణలు చేస్తూ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేచ్ఛగా దందా కొనసాగిస్తున్న వ్యాపారులను గుర్తించక పోవడం పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తూతూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపు కోవడం ఇదేంటని ప్రశ్నిస్తున్నారు.

మొక్కుబడిగా మైనింగ్ అధికారుల దాడులు..?

కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం సంగారెడ్డి జిల్లా మైనింగ్ ఏడి రఘు బాబు, మైనింగ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాంలు స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, పోలీసులతో కలిసి సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామంలో అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ మాఫియా దందాపై దాడులు చేశారు. గ్రామ శివారులోని ప్రభుత్వ, ప్రైవేటు, జాతీయ ఉత్పాదక మండలి ప్రాజెక్టు పరిధిలోని వందల ఎకరాల భూముల్లో స్థానికులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులు, కర్ణాటక రాష్ట్రం, బీదర్‌కు చెందిన వ్యక్తులు పదుల సంఖ్యలో ఇదేచ్ఛగా అక్రమ దందాను నిరంతరం కొనసాగిస్తుంటారు. అయితే జిల్లా మైనింగ్ అధికారులు దాడులు చేస్తున్నట్టు ముందస్తు సమాచారంతో దందా సాగించే వ్యాపారులు పరారయ్యారు. కొందరు అధికారులు వ్యాపారస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వడం మూలంగానే వ్యాపారులు పరారయ్యారనే ఆరోపణలు గ్రామంలో చర్చించడం చర్చనీయ అంశంగా మారింది. దాడులు చేసిన మైనింగ్ అధికారులు ఎట్టకేలకు ఎర్ర రాళ్లను కటింగ్ చేసే రెండు వాహనాలను సీట్ చేసి స్థానిక హద్దునూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. దాడులు చేసిన మైనింగ్ అధికారులు మైనింగ్ మాఫియా దందాను కొనసాగించే వ్యక్తులను గుర్తించక పోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మైనింగ్ అధికారుల దాడులు కొండను తవ్వి ఎలుకలను పట్టిన చందంగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

పరిహారం పొందిన..కోర్టుకు ఆశ్రయించవచ్చు..!

నిమ్జ్ అదనపు కలెక్టర్ నాగలక్ష్మి, ఆర్డీవో రాజు

న్యాల్ కల్, అక్టోబర్ 24, (జనం సాక్షి) :

జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్)

ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం పొందినప్పటికీని.. భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేని రైతులు తిరిగి కోర్టుకు వెళ్ళవచ్చని నిమ్జ్ ప్రాజెక్టు అదనపు కలెక్టర్ నాగలక్ష్మి, జహీరాబాద్ ఆర్డిఓ రాజు భూ నిర్వాసిత రైతులకు స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామంలో కలెక్టర్ ఉత్తర్వులు మేరకు జాతీయ ఉత్పాదక మండలి ప్రాజెక్టు భూ బాధితులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో రైతులకు జనరల్ అవార్డు, కన్సల్ట్ అవార్డులపై రైతులకు అవగాహన కల్పించారు. భూసేకరణ చట్టంలో భాగంగా ప్రభుత్వం జనరల్, కన్సల్ట్ అవార్డుల ద్వారా భూ సేకరణ చేపడుతుందని వివరించారు. జనరల్ అవార్డులో రైతులు నష్టపరిహారం స్వీకరించినప్పటికిని తిరిగి మరింత పరిహారం పొందేందుకు కోర్టుకు వెళ్లే అవకాశం ఉంటుందని, అలాగే కన్సల్ట్ అవార్డులో నష్టపరిహారం పొందిన తర్వాత కోర్టుకు వెళ్లే అవకాశం ఉండదని ఈ వివరాలను రైతులకు స్పష్టంగా వివరించేందుకే ఇక్కడికి వచ్చామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు ఏర్పాటు కోసం న్యాల్ కల్, ఝరాసంగం మండలాల్లో 12000 ఎకరాల మేరకు భూసేకరణకు గాను ఈ పాటికే 5000 ఎకరాల భూసేకరణ చేపట్టి రైతులకు నష్టపరిహారం అందించడం జరిగిందని వివరించారు. గణేష్ పూర్ గ్రామంలో 109 రైతులకు గాను 566 ఎకరాల భూ సేకరణకు గాను 15 ఎకరాల మేర భూ సేకరణ చేపట్టి రైతులకు పరిహారం అందించడం జరిగింది అన్నారు.

భూమిని ఇవ్వమని కలెక్టర్ కు ఫిర్యాదు చేశాం : రైతులు

జాతీయ ఉత్పాదక మండలి ప్రాజెక్టు ఏర్పాటు కోసం మా గ్రామానికి చెందిన వ్యవసాయ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని నేరుగా జిల్లా కలెక్టర్ కే ఫిర్యాదు చేశాం. కోర్టులో కేసు వేషం. గతంలోని అనేకమార్లు అధికారులను తిరిగి పంపించాం. గ్రామ సభలను బహిష్కరించాం. తిరిగి మరి ఎందుకు వచ్చారు. ప్రాణాలైనా ఇస్తాం భూములు ఇచ్చే ప్రసక్తే లేదు. మాకు నష్టపరిహారం అవసరం లేదు. మా భూములు మాకు దక్కాల్సిందే. భూమికి భూమి ఇవ్వాల్సిందే. అవసరమైతే ప్రాణాలు ఇస్తాం. భూములు ఇచ్చే ప్రసక్తే లేదంటూ.. గ్రామానికి వచ్చిన నిమ్జ్ అధికారులకు రైతులు ప్రశ్నలతో వర్షం కురిపించారు. మా ప్రధాన జీవనాధారం వ్యవసాయ భూములే. ఏటా మూడు పంటలు పండించే భూములను లాకుంటే చూస్తూ ఊరుకునేదే లేదంటూ అధికారులను నిలదీశారు. ఇటు రైతులు అటు అధికారుల మధ్య ప్రశ్నల వర్షం కురిపించడంతో గందరగోళం నెలకొంది. కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ భూపాల్, ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావ్, గ్రామానికి చెందిన రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి
- టియుడబ్ల్యూజేఐజేయు జిల్లా మహాసభలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన జర్నలిస్టులు

మక్తల్ అక్టోబర్ 24(జనంసాక్షి)

జర్నలిస్టుల సంక్షేమంకి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టియుడబ్ల్యూజే) (ఐజేయు) నారాయణపేట జిల్లా మహాసభలకు రావాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని జర్నలిస్టు ఆహ్వానించారు. గురువారం రోజు మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనను తెలుసుకొని ఆహ్వాన పత్రాలు అందజేశారు. ఈనెల 27న నారాయణపేటలో టియుడబ్ల్యూ మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు రావలసిందిగా ఆహ్వానించగా ఎమ్మెల్యే తప్పకుండా సమావేశానికి వస్తానని చెప్పడంతో పాటు జిల్లాకు చెందిన మంత్రి ఎమ్మెల్యేలను కూడా తీసుకువస్తారని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు .జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో తనవంతు చర్చించి జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. మహాసభలను ఘనంగా జరుపుకొని జర్నలిస్టుల ఐక్యతను చాటాలని సందర్భంగా ఆయన సూచించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని ఇటీవలే హైదరాబాద్ జర్నలిస్టులకు సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఇళ్ల స్థలాల పట్టాలు అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్ల స్థలాలు అక్రిడేషన్ హెల్త్ కార్డులు ఇవ్వడానికి సంసిద్ధంగా ఉందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే అన్నారు .ఎమ్మెల్యేను కలిసి మహాసభలకు ఆహ్వానించిన వారిలో టియూడబ్లూజే జిల్లా కన్వీనర్ నారాయణరెడ్డి, జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు, వాకిటి అంజయ్య, రఘు గణప, నక్క శ్రీనివాస్, సురేష్, శివశంకర్, రాము,రవి కుమార్, శ్రీనివాస్ రావు, సురేష్ గౌడ్ ,కార్తీక్, హరికృష్ణ, తిరుపతి ఆంజనేయులు, రామకోటి, గోపాల్ ,రాఘవేందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ఘన సన్మానం

మాగనూర్ అక్టోబర్ 24 (జనం సాక్షి):

వివిధ సంక్షేమ,సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్న మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి పాండిచ్చేరిలో డాక్టరేట్ ఇచ్చినందుకు గురువారం రోజు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా పూలమాలలతో ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరిని ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు శంకర్ లింగం, నరసింహారెడ్డి, శివరాం రెడ్డి ,వాకిటి శ్రీనివాస్, రాఘవరెడ్డి, ముద్దు రాములు, తిప్పన, నర్సింలు, శేఖర్, తదితరులు ఉన్నారు.

వృద్ధాప్య పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలి

వీపనగండ్ల, అక్టోబర్ 24 (జనం సాక్షి).

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను నెలకు 2016 నుంచి 4016 రూపాయలకు వికలాంగులకు 4016 నుంచి 6016కు పెంచి ఇవ్వాలని తూముకుంట గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, సిఐటియు మండల నాయకులు బాలకృష్ణ చారి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పేదలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు మొదలగు వారికి ఇస్తున్న పెన్షన్ రూపాయలను నెలకు 2016 నుంచి 4016కు మరియు వికలాంగులకు 4016 రూపాయల నుంచి 6016 రూపాయలకు ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి చేపట్టి కాంగ్రెస్ పార్టీ, 11 నెలలు పూర్తవుతున్న, నేటికి రాష్ట్ర పాలక ప్రభుత్వం పెన్షన్ పెంచడం లేదు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా పెన్షన్ డబ్బులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగన్న, భారయ్య, బాలకిష్టమ్మ, దేవమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రమ్మ పాల్గొన్నారు.

మూతపడిన పాఠశాలను పునః ప్రారంభిద్దాం

క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు చంద్రకళ

మక్తల్ అక్టోబర్ 24 (జనంసాక్షి)

మక్తల్ మండలంలోని జక్లర్ కాంప్లెక్స్ పరిధిలో చాలాకాలంగా మూతపడి ఉన్న యర్నాగన్ పల్లి ప్రాథమిక పాఠశాల ను పునః ప్రారంభం చేయడానికి గాను మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్ సూచన మేరకు జక్లేర్ క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి చంద్రకళ, క్లస్టర్ సీఆర్పి పరిమళ, కాట్రేవుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, మంతన్ గౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరి కలిసి యార్నాగన్ పల్లి గ్రామానికి వెళ్ళి గ్రామ పెద్దలతో పాఠశాలను పునః ప్రారంభించడానికి చర్చించారు. ప్రభుత్వం ద్వారా పాఠశాలకు, విద్యార్థులకు అందజేస్తున్న సౌకర్యాల గురించి కాట్రేపల్లి పాఠశాల

ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి తల్లిదండ్రులకవి వివరించారు. గ్రామంలో మొత్తం 16 గురు విద్యార్థులు ఇతర పాఠశాలకు వెళు న్నట్టుగా గుర్తించారు. గ్రామంలో పాఠశాలను ప్రారంభిస్తే విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖతను వ్యక్తం చేశారు. అనంతరం క్లస్టర్ పరిధిలోని కాట్రేవ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న సమ్మెటీవ్ పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామకృష్ణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, మధుసూదన్ గౌడ్, నరసింహ, రాజు, వెంకటప్ప ఉపాధ్యాయులు శివకుమార్ రమేష్, రామేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, రాజేష్, పూజిత పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం

చారకొండ, అక్టోబర్ 24 (జనంసాక్షి)

తన భూ సమస్యను పరిష్కరించమని రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని చారకొండ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఆరెళ్ల యాదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చారకొండ శివారులో తమ భూమి వేరే వ్యక్తులపై పొరపాటున నమోదు అయ్యిందని తెలిపారు. అట్టి భూమిని తమ పేరుపై చేయడానికి అన్ని పత్రాలు రెవెన్యూ అధికారులకు ఇచ్చిన తమ పేరుపై భూమిని చేయకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. డ్యాకుమెంట్స్ నాకు ఇస్తే పని చేసి పెడతానని నేరుగా వెళితే పని కాదని ఇద్దరు దళారులు పని కాకుండా అడ్డుపడుతున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఏంఎస్ లిక్కర్ ఇండస్ట్రీస్ మహిళ కార్మికుల నిరసన

పుల్కల్ అక్టోబర్ 25 (జనంసాక్షి)

మండలంలోని ఇటిక్యాల గ్రామంలోని ఏంఎస్ ఇండస్ట్రీస్ ముందర మహిళా కార్మికులు యధావిధిగా రెండవ రోజు నిరసన వ్యక్తం చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా యాజమాన్యం వెట్టి చాకిరి చేయిస్తుందంటూ కార్మికులు కంపెనీ కాంట్రాక్టర్ తో వాగ్వాదానికి దిగారు. గత మూడు సంవత్సరాలుగా కార్మికులకు రావాల్సిన బోనస్ వెంటనే విడుదల చేయాలని కంపెనీలో శాంతి భద్రత కరువైందని చర్యలు తీసుకోవడంలేదని కంపెనీ కాంట్రాక్టర్‌ను నిలదీశారు. పలుమార్లు అడిగినప్పటికీ బెదిరిస్తూ ఇష్టం ఉంటే కంపెనీలో పని చేయండి లేదంటే పనిచేయకండి మానేయండి అని యాజమాన్యం కార్మికులపై దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరలుగా దసరా, దీపావళి బోనస్ గిఫ్ట్ ల పేరుతో సరిపెట్టారు. ఈసారి దీపావళి బోనస్ లేదు కంపెనీలో భద్రత లేదు అందుకని కంపెనీలో సరైన వేతనంతో పాటు బోనస్ తో పాటు కంపెనీ సౌకర్యాలు కల్పించినట్లయితే కంపెనీలో విధులకు హాజరవుతామని లేదంటే పనుల హాజరయ్యే ప్రసక్తి లేదంటూ కార్మికులు, మహిళలు కంపెనీ ముందర రెండవ రోజు ధర్నా చేపట్టారు.కంపెనీలో రెండు రకాల వేతనాలు సీనియర్ వాళ్లకు 500 రూపాయలు జూనియర్ వాళ్లకు 430 చెల్లించడం గత కొన్ని సంవత్సరాలుగా ఇచ్చే వేతనంలో కోతలేంటని మహిళా కార్మికులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడమే కాకుండా కంపెనీ విషయాలు ఎక్కడ బయట మాట్లాడిన కంపెనీ నుండి విధులను తొలగిస్తామని బెదిరించిన ఎన్నో సందర్భాలు ఉన్నాయి. పనిలో నుండి తొలగిస్తారని భయంతో ఎవరికి చెప్పుకోలేదని అన్నారు. ఆరోగ్యము సహకరించక పోయిన కంపెనీలో పని చేయాలి లేదంటే వచ్చే జీతం లో కోతలు ఉంటాయని బెదిరిస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్మికులకు అండగా సిఐటియు

ధర్నా చేపడుతున్న కార్మికులకు సిఐటియు అండగా నీలుస్తుందని హామీ ఇచ్చారు. యాజమాన్యం సమాన పనికి కనీస వేతనం చెల్లించాలని కార్మికులకు రావాల్సిన బోనస్ వెంటనే ఇవ్వాలని , కార్మిక మహిళలపై బెదిరింపులు వెట్టి చాకిరి మానుకోవాలి అంటూ కంపెనీ కార్మికులకు మద్దతుగా సిఐటియు అండగా ఉంటుందని సిఐటియు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ రెండవ రోజు హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు ఈశ్వర్ ప్రసాద్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు ధర్నాలో పాల్గొని మాట్లాడారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవు

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని

వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 (జనంసాక్షి)

పౌరులు సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన శిక్షలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనర్ పిల్లలు వాహనాలను నడపరాదని సూచించారు. మైనర్లకు బాల్యవివాహాలు చేయరాదని వివరించారు. పిల్లల చేత పనులు చేయించరాదని వివరించారు. చట్టాన్ని అతిక్రమిస్తే సమాజంలో పలు అనర్థాలు చోటు చేసుకుంటాయని మెరుగైన సమాజ నిర్మాణంలో విద్యార్థులు యువత పాత్ర ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన పెంచుకొని సన్మార్గంలో పయనించాలని వివరించారు. తలోక్ అదాలత్‌లో ఉచిత న్యాయ సేవలు ఉన్నాయని అర్హులు అయిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు సఖి

లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళా చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్గొనబోమని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా 14 సంవత్సరాల లోపు పిల్లలు పని చేయరాదని, పిల్లలను పనిలోకి పెట్టుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. ఈ సదస్సులో సఖి కేంద్రం ని కార్యనిర్వాహకురాలు ఎం కవిత న్యాయవాదులు నరేందర్ బాబు భరణి, కళాశాల ప్రధానాచార్యులు విజయ్ కుమార్, కళాశాల నిర్వహకురాలు స్వప్న, అధ్యాపకులు భాను, అశోక్ సాగర్, శివరాజ్, శేఖర్ గౌడ్, రమేష్ నాయక్, రాములు, శివ, కృష్ణయ్య మరియు లోకదాలత్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 26న చిన్న పిల్లల గుండె వ్యాధుల ఉచిత వైద్య శిబిరం

అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్

వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 (జనంసాక్షి)

గుండె సమస్యలు ఉన్న చిన్న పిల్లల కోసం అక్టోబర్ 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎండిసీ లిమిటెడ్ వారి సౌజన్యంతో హృదయ ఫౌండేషన్, హైదారాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.వైద్య శిబిరంలో పిడియాట్రిక్ కార్డియాలజీ స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారని, 2డి ఎకో సేవలు సైతం పొందవచ్చని తెలిపారు.శిబిరానికి వచ్చే వారు పాత రిపోర్టులతో పాటు, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విధిగా తెచ్చుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9154289381 నెంబర్ ను సంప్రదించవచ్చని సూచించారు.

దళితుల సమస్యలను పరిష్కరించాలి

తాడూర్ అక్టోబర్ 24(జనంసాక్షి)

డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ తాడూరు మండలం ఆకు నెల్లికుదురు గ్రామంలో డిహెచ్పిఎస్ కమిటీ వేసినా అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆయన మాట్లాడుతూ దళిత వాడలు సమస్యలు నిలయాలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్సు టెక్నాలజీ సాంకేతిక రంగాల్లో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఇంకా గ్రామీణ ప్రాంతాలలో దళితులను జంతువుల కంటే హీనంగా చూస్తున్నారని అంటరానితనం ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితవాడలలో సిసి రోడ్లు కరెంటు మంచినీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే రెండు లక్షల రుణమాఫీ నేటికీ కాక రైతంగం తీవ్ర ఆందోళనలో ఉన్నది అయినా ప్రభుత్వానికి పట్టడం లేదు గాలి మాటలతో కాలం గడుపుతున్నది. ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని గొప్పలు గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వం ఆచరణలో ఇప్పటికీ 45 శాతం పైగా రైతాంగానికి రుణమాఫీ చేయలేదు రైతు ప్రభుత్వం రైతుల పైన ఈ ప్రభుత్వానికి ఏమైనా చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. అలాగే డబ్బులు బెడ్ రూంలో గురించి ఊరించడం తప్ప ఇచ్చే పరిస్థితి లేదు చాలామంది దళిత బలహీన వర్గాలు ఇల్లు లేక గుడిసెలలో కాపురాలు చేస్తున్న పరిస్థితి ఉన్నది తక్షణం ఇల్లు కట్టుకునే స్తోమత ఉన్నవారికి ఆరు లక్షలు ఇవ్వాలి స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు కట్టి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బలహీన వర్గాల పట్ల ఏమాత్రం ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్న వారి బార్డర్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అలాగే రుణమాఫీ మొత్తం రైతులకు జేసీ ఆదుకోవాలని డబల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ళను అర్హులందరికీ ఇవ్వాలని కొత్తగా రేషన్ కార్డులు కొత్తగా పింఛన్లు మంజూరు చేయాలని అనేక కుటుంబాలు పెరిగి రేషన్ కార్డు లేక వితంతులు, వృద్ధులు, వికలాంగులు, పింఛన్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు కావున తక్షణం వారికి మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు ఊషన్న, కృష్ణయ్య, నిరంజన్, నరసింహ, బాలయ్య, శ్రీను, బాలస్వామి, బాల పేరు తదితరులతో 17 మందితో కమిటీని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు

వనపర్తి బ్యూరో అక్టోబర్ 24 (జనంసాక్షి)

సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. గురువారం నాగవరంలోని రైతువేదికలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో పీపీసీ నిర్వాహకులకు సన్న రకం వరి ధాన్యం గుర్తించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సారి ప్రభుత్వం సన్నాలకు రూ. 500 బోనస్ కల్పిస్తున్న నేపథ్యంలో ధాన్యాన్ని గుర్తించడంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి ఒక్కరూ డిజిటల్ గ్రేయిన్ కాలిబర్ మీటర్ ను తీసుకొని ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకోవాలని చెప్పారు. ఏదేనా సెంటర్ నుంచి తప్పుగా ధాన్యాన్ని లోడ్ చేసినట్లు తెలీతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అసలైన సన్నాలు వేసిన రైతులు నష్టపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే ఏఈఓ లను సంప్రదించలన్నారు. వర్ష సమాచారంపై అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని పీపీసీ ఇంచార్జ్ లకు కలెక్టర్ ఆదేశించారు.

రేషన్ దుకాణం ఆకస్మిక తనిఖీ

జిల్లా కేంద్రంలోని కేడిఆర్ నగర్ లో ఉన్న 16వ నంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణం లో సరుకులకు సంబందించిన రిజిస్టర్లు, బయోమెట్రిక్ సమయానికి లేకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈవీఎం గోదాం సాధారణ తనిఖీ

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఉన్న ఈవీఎం గోదాంలో కలెక్టర్ సాధారణ తనిఖీ చేశారు. ప్రతీనెల చేసే తనిఖీల్లో భాగంగా ఆయన రెవెన్యూ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఆర్డీవో పద్మావతి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ఏఈఓ లు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మా మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయండి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్
పలు సమస్యలతో కూడిన వినతిపత్రం మంత్రికి అందజేత
పురాతన మండలాన్ని ఆధునికంగా చేయడానికి సహకరించండి
వాణిజ్యపరంగా అభివృద్ధి కోసం సహకరించండి

వీపనగండ్ల, అక్టోబర్ 24 (జనం సాక్షి).

వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు గురువారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు మరి సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి మండల కేంద్రంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... వీపనగండ్ల మండల కేంద్రం అభివృద్ధికి నోచుకోలేదని ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదని బాధపడ్డారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంలో మండల కేంద్రాన్ని అభివృద్ధి చెయ్యాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ను కోరారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయాన్ని అద్దె భవనం నుండి సొంత భవనం నిర్మించి తరలించాలని, మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయానికి గతంలో అసంపూర్తిగా నిర్మించిన విద్యుత్ కార్యాలయాన్ని పునర్ నిర్మించాలని, మండలం మహిళా సమైక్య భవనాన్ని నిర్మించాలని, గ్రామ మహిళ సంఘం భవనాన్ని నిర్మించాలని, గ్రామ పంచాయితీ కార్యాలయానికి భవనం నిర్మించాలని, అదేవిధంగా విద్యకు అత్యంత పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనం నిర్మించాలని, గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, భవనం లేని కారణంతో కొత్తకోట కు తరలించిన వీపనగండ్ల మండల గురుకుల పాఠశాలను మండల కేంద్రానికి తీసుకురావాలని పాఠశాల భవన నిర్మాణానికి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి పాఠశాలను కేంద్రానికి తీసుకురావాలని, విద్యుత్, పశు వైద్య దావఖాన పురాతన భవనం లో ఉండడం వలన పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగఉందని అందుకే నూతన భవనాన్ని నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని, పశు వైద్యశాలకు శాశ్వత వైద్యుని నియమించాలని, 30 పడకల ఆస్పత్రిని నిర్మించిన తర్వాత వైద్యం కొంతమేరకు మెరుగుపడిందని కానీ సరైన పరికరాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందని అందుకే వెంటనే ఆసుపత్రికి పరికరాలు సమకూర్చాలని, 24 గంటల సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 24 గంటలు అందుబాటులో లేకపోవడంతో గ్రామంలో సరియైన వైద్య మంద లేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అందుకే 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా వైద్యులను నియమించాలని, ఎన్నో సంవత్సరాల నుండి గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న మండల కేంద్రం నుండి బెక్కేం గ్రామం వరకు రహదారి నిర్మించాలని కోరారు. మండల కేంద్రం నుండి కల్వరాల, కేతేపల్లి గ్రామాల మీదుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని అందుకే డబల్ రోడ్డు నిర్మించాలని, మండల కేంద్రానికి విద్యార్థులను మరియు ప్రభుత్వం ఉద్యోగస్తుల ను ప్రజల అవసరాల మేరకు అదనపు బస్సులు నడపాలని, అసంపూర్తిగా నిర్మించిన బస్టాండ్ ప్రాంగణాన్ని పూర్తి చేయాలని, బస్టాండ్ ప్రాంగణంలో మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించాలని, గోవర్ధనగిరి గ్రామము సమీపంలో ఎన్నో సంవత్సరాలుగా నిర్మిస్తున్న బ్రిడ్జి కత్వా ను వెంటనే పూర్తి చేసి గోపల్ దీన్నే మీదుగా బస్సులు నడపాలని, వ్యవసాయం సాగు చేసే రైతుల కోసం గోపల్ దీన్నే సింగోటం లింకు కెనాల్ ను వెంటనే పూర్తిచేసి రైతులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని, నీరు వృధా కాకుండా రైతులకు చివరి పంట వరకు నీరును అందించే జూరాల బీమా కాలువను మరమ్మతులు చేయాలని కోరారు. మిని మామిడికాయ విక్రయ మార్కెట్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన వన శాఖ కార్యాలయం మంజూరు చేయాలని, సివిల్ సప్లై గోదాము ను కేటాయించాలని, సి.ఐ కార్యాలయం నిర్మించాలని, సబ్ కోర్టును ఏర్పాటు చేయాలని, విద్యార్థులు మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న తర్వాత వివిధ జిల్లా కేంద్రాల వెళ్లి చదువుకునే ఆర్థిక పరిస్థితి లేనందున మండల కేంద్రం లో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, వోకేషనల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో అవసరం మేరకు సీసీ రోడ్లను వెయ్యాలని, రోడ్లకు ఇరువైపుల డ్రైనేజీ కాలువ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. మీ హాయం లోనే జరిగిన అభివృద్ధి తప్ప ఇప్పటివరకు అభివృద్ధి జరగలేదని వారు మంత్రిని కోరగా మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించి మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, ఎస్. రవీందర్ రెడ్డి,మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు బసవరాజు గౌడ్, మండల రైతు బంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు కృష్ణయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వైఎస్ వెంకటయ్య, భరత్ రెడ్డి,ముదిగొండ గోపి, అనుకలి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచాలి

వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం.ఆంజనేయులు

వీపనగండ్ల, అక్టోబర్ 24 (జనం సాక్షి).

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ను నెలకు 2016 నుంచి 4016 రూపాయలకు మరియు వికలాంగులకు 4016 నుంచి 6016కు పెంచి ఇవ్వాలని తూముకుంట గ్రామపంచాయతీ కార్యదర్శికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు, సి.ఐ.టి.యు మండల నాయకులు బాలకృష్ణ చారి వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం.ఆంజనేయులు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పేదలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటుగా వృద్ధులకు,వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, కల్లు గీత కార్మికులకు మొదలగు వారికి ఇస్తున్న పెన్షన్ రూపాయలను నెలకు 2016 నుంచి 4016కు మరియు వికలాంగులకు 4016 రూపాయల నుంచి 6016 రూపాయలకు ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి చేపట్టి కాంగ్రెస్ పార్టీ, 11 నెలలు పూర్తవుతున్న, నేటికి రాష్ట్ర పాలక ప్రభుత్వం పెన్షన్ పెంచడం లేదు అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా పెన్షన్ డబ్బులను పెంచాలని డిమాండ్ చేశారు.నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి పెంచుతున్నారు అని అన్నారు.అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుదలకు అనుగుణంగా తక్షణమే పెన్షన్ డబ్బులను పెంచాలని, లేనియెడల పెన్షన్ దారులను సమీకరించి పెద్ద ఎత్తున జిల్లా కేంద్రంలో ఆందోళన పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాగన్న, భారయ్య, బాలకిష్టమ్మ, దేవమ్మ, గోపాల్ రెడ్డి, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 అక్టోబర్ 2024
తెలంగాణ

ఫైల్ ఫోటో

నాయకుల అరెస్టుకు రంగం సిద్ధం?

ఆర్మూర్,అక్టోబర్ 24 (జనం సాక్షి): గత రెండున్నర సంవత్సరాల క్రితం ఆర్మూర్ ప్రాంతంలో ఎంపీ అరవింద్ కారుపై దాడి జరిగింది. ఆర్మూర్ మండలంలోని ఇస్సపల్లి గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఈ విషయమై ఎంపీ అరవింద్ అప్పట్లో లోక్ సభ ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేశారు.నందిపేట్ మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు వెళ్తుండగా బిఆర్ఎస్ కార్యకర్తలు సుమారు 200 మంది తమను అడ్డుకున్నారని అప్పట్లో చెప్పారు.రోడ్డుకు అడ్డంగా టైర్లు వేసి కాల్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఆర్మూరులో బీజేపీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన విషయం విధితమే.కాగా ప్రముఖ నాయకులకు ఉచ్చు బిగుస్తున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికే కొందరి నాయకుల గుండెల్లో గుబులు మొదలైంది. సుమారు 25 మందికి పైగా నాయకుల అరెస్టుకు రంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం.లోకసభ ప్రివిలేజ్ కమిటీ,అధికారులు పూర్తి దర్యాప్తు చేస్తూ క్షుణ్ణంగా విచారిస్తున్నట్టు వినికిడి.అప్పట్లో ఎంపీ ధర్మపురి అరవింద్‌పై రైతు ముసుగులో ప్రత్యక్ష దాడికి దిగిన వారిని ఇప్పటికే కొందరిని విచారించి నట్లు తెలిసింది.నాయకుల ప్రమేయంతో జరిగిన ఘటనకు జైలు ఉసలు లెక్క పెట్టాల్సిందే అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

అసైన్‌మెంట్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

కుల్కచర్ల, అక్టోబర్ 24 (జనం సాక్షి): రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అసైన్మెంట్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని అల్మాస్ ఖాన్ పెట్ గ్రామంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పరిగి శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ లింగ నాయక్ గార్లతో కలిసి రైతుల సమస్యలను అసైన్మెంట్ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా మీ దగ్గరకే వచ్చి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అసైన్ మెంట్ భూముల రైతులు ఎటువంటి తొందరపాటు పడకుండా తహసీల్దార్ మరియు ఆర్డీఓ కార్యాలయాల చుట్టూ తిరగరాదని ఆయన అన్నారు. అసైన్ మెంటు భూములకు సంబంధించి ప్రభుత్వం నుండి ఇచ్చే కాగితము మీ చేతిలో ఉంటె మీకు ఎటువంటి భయం లేకుండా ఆధారంగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అందించే రైతు భీమా, రైతు భరోసా అన్ని పతకాలకు అర్హులు అవుతారని, మీ వారసత్వానికి మీ ఆస్థి చెందుతుందని అన్నారు.మీ సమస్యలను పరిష్కరించడానికి ఎవరెవరు, ఎన్ని టీంలను ఏర్పాటు చేయాలో ప్లాన్ చేస్తామన్నారు. ప్రభుత్వ రికార్డుల ప్రకారం భూములను సరి చేయడం జరుగుతుందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర,ఏడి సర్వే ల్యాండ్ రాంరెడ్డి, సంబంధిత అధికారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో రియల్ ఆగడాలు

పేలుడు పదార్థాలతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రభుత్వ భూములు అన్యక్రాంతం

- ప్రభుత్వ భూములంటు బోర్డులు పాతిన అధికారులు
- రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని రక్షించండి.
- వాటిని తొలగించి దర్జాగా అక్రమ నిర్మాణాలు
- నిరసన వ్యక్తం చేసిన బిజెపి శ్రేణులు, ఎమ్మార్వోకు వినతి పత్రం

ప్రభుత్వ భూముల్లో పేలుడు పదార్థాలతో అక్రమ నిర్మాణాలు :

సదరు ప్రభుత్వ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మంగళవారం పేలుడు పదార్థాలతో బ్లాస్టింగ్ చేపడుతున్నారని సమాచారం రెవెన్యూ అధికారులు రావడంతో బ్లాస్టింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులు పారిపోయారు వారి వద్ద నుంచి బ్లాస్టింగ్‌కి సంబంధించిన పేర్లు పదార్థాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఎలాంటి సమాచారం లేకుండా తవ్వకాలు బ్లాస్టింగ్‌లో జరిపిన చట్టరీత్యా ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములలో మున్సిపల్‌కు సంబంధించిన కలెక్టర్‌కు సంబంధించిన ఎమ్మార్వో కార్యాలయంలో సంబంధిత పత్రాలను సమర్పించిన తర్వాతనే ప్రభుత్వ భూములలో పనులు జరపాలని తెలియజేశారు. ప్రభుత్వ భూములలో ఎలాంటి సమాచారం లేకుండా నిర్మాణాలకు దోహదపడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మార్వో రవీందర్ దత్ హెచ్చరించారు. నిర్మాణాలు జరుగుతున్న వ్యక్తులను గుర్తించి తదుపరి చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలియజేశారు.

శంషాబాద్, అక్టోబర్ 24 (జనంసాక్షి) : శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ రెవెన్యూ పరిధిలోని సాయి బాలాజీ కాలనీ పక్కన ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకొని ఉన్న సర్వే నంబర్ 626 లో 356 ఎకరాల ప్రభుత్వం భూమి కలదు. ప్రభుత్వ భూమిలో ప్రైవేటు వ్యక్తులు7 ఎకారలు 23 గుంటలు తమది ఉందం టూ రియల్ ఎస్టేట్ వ్యాపారి కేశవ నాయుడు స్థానిక నాయకులతో కలిసి కబ్జా చేశాడు. ప్రభుత్వ భూమి అంటూ గుర్తించి రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేసిన వాటిని తొలగించారు. ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ తో కలిసి ఎమ్మార్వో రవీందర్ దత్తుకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఎమ్మా ర్వోతో బిజెపి నాయకులు వాగ్వాదానికి దిగారు. ఎమ్మార్వో మాట్లాడుతూ ఎలాంటి పరిస్థితులైన 626 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి అనే సంకల్పంతోనే అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేసి అక్కడ వేసిన కంచెను తొలగించే ప్రయత్నం చేస్తామని ఒక ప్రభుత్వ అధికారిగా ప్రభుత్వ భూములను కాపాడవలసిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేశారు. గత వారం రోజుల నుంచి నడుస్తున్న ప్రభుత్వ భూమిపై రగడాను గమనించమని బీజేపీ నాయకులు ఎమ్మార్వో రవీందర్ దత్తుకు తెలిపారు. ప్రభుత్వ భూమి బోర్డుని తొలగించడంపై ఎమ్మార్వో ను నిలదీశారు. ప్రభుత్వ బోర్డును తొలగించడం పై ఎవరిపై ఎలాంటి కేసులు నమోదు చేశారు తెలపాలని ఎమ్మార్వో రవీందర్ దత్‌ను కోరారు. పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తా మని ప్రభుత్వ భూమిపై ఆక్యుపై చేసిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ప్రభుత్వ భూమిని హ్యాండ్ ఓవర్ చేసుకుంటామని ఎమ్మార్వో రవీందర్ దత్ బిజెపి నాయకులు తెలియజేశారు.

సామాన్య వ్యక్తులు 100 గజాలు 150 గజాలు భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుంటే యదేచ్ఛగా వచ్చి తొలగించేస్తున్నారు. సుమారు 100 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని కేశవ నాయుడు అనే వ్యక్తి కబ్జా చేస్తుంటే వారం రోజులు గడుస్తున్న మీరు ఏం చేశారని తోకల శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మార్వోను నిలదీశారు. రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు కొమ్ముకోస్తున్నారని ఆరోపించారు. వాటిపై స్పందించిన ఎమ్మార్వో. ప్రభుత్వ భూమిలో ఎంతటి వారైనా ఉపేక్షించమన్నారు. తప్పకుండా పూర్తిగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేస్తామన్నారు.

బోర్డు తిప్పేసిన రియల్ ఎస్టేట్ కంపెనీ

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 (జనంసాక్షి): హైదరాబాద్‌లో బిచాన ఎత్తేసిన మరో రియల్ ఎస్టేట్ కంపెనీ..స్క్వేర్ అండ్ యార్డ్స్ ఫామ్‌హౌస్, విల్లాల పేరుతో కోట్లలో మోసం చేసింది..ఫామ్‌హౌస్, విల్లా కోసం పెట్టుబడి పెడితే రెట్టింపు డబ్బులు ఇస్తామంటూ మోసం. ఈ సంస్థపై గురువారం కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసులు.. సంస్థ యజమాని బైరా చంద్రశేఖర్ తోపాటు మరో నలుగురిని అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులో ఫామ్‌హౌస్‌లు, విల్లాల పేరుతో ప్రజల వద్దనుండి రూ. 24 కోట్లు వసూలు చేసినట్టు సమాచారం. ఫామ్‌హౌస్ లు, విల్లాలపై పెట్టుబడి పెడితే రెట్టింపు డబ్బులు ఇస్తానని చంద్రశేఖర్ ఆశ చూపినట్టు తెలుస్తోంది. అతని మాటలు నమ్మి వందల మంది స్క్వేర్ అండ్ యార్డ్స్ సంస్థలో భారీగా పెట్టుబడులు పెట్టారు. గత కొద్ది నెలలుగా చంద్రశేఖర్ నుండి ఎలాంటి సమాధానం లేకపోవడంతో ఆఫీసు వద్దకు వచ్చి నిలదీయగా.. తన వద్ద డబ్బులు

లేవంటూ చంద్రశేఖర్ చేతులు ఎత్తేశాడు. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా.. స్క్వేర్ అండ్ యార్డ్స్ సంస్థపై పాలు కేసులు నమోదు చేసి, పలువురిని అరెస్ట్ చేశారు.

వుడాతో నియోజకవర్గ రూపురేఖలు మారుతాయి

స్పీకర్ సీఎంలకు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

మర్పల్లి అక్టోబర్ 24 (జనంసాక్షి)

రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం ఉండడంతో జిల్లా అభివృద్ధి కొరకు వుడా తీసుకువచ్చి జిల్లాతో పాటు వికారాబాద్ నియోజకవర్గ రూపురేఖల్ని మార్చడంమే లక్ష్యంగా పెట్టుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ప్రత్యేకంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు గురువారం మండల నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ ను అభివృద్ధి లో ముందు ఉంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వుడా ను తీసుకు వచ్చారన్నారు. జిల్లాతో పాటు స్పీకర్ ప్రసాద్ ప్రాతినిధ్యం వహిస్తున్న వికారాబాద్ నియోజకవర్గంలోని మండలాలు కూడా అభివృద్ధి చెందుతాయని వారన్నారు. నిరంతరం ప్రజల మేలు కోరే ప్రసాద్ కుమార్

ఎమ్మెల్యేగా ఉండడం మనం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి, గోపాల్, పట్నం అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుగ్రీవు, ఎం. ఈశ్వర్, రాజు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

సఫాయిల సొమ్ము స్వాహా

పొద్దున లేచిందే తడవుగా... అమ్మో చెత్త బండి ఓచ్చింది. అంటూ కారుతున్న ముక్కుతో. కాలుతున్న ఒళ్ళతో. వణుకుతున్న చలిలో ఒళ్ళు నొప్పులతో ముక్కు పోటెక్కే దుర్వాసనలో రేయింబవళ్లు కష్టపడే సఫాయిల కనీస అవసరాల కోసం గ్రాంటో స్తే... అధికారుల చేతివాటంతో స్వాహా అయింది. .. వివరాల్లోకి వెళితే.. వికారాబాద్ మున్సిపాలిటీలో వాస్తవంగా 177 కార్మికులు ఐదు జట్లుగా విడిపోయి పారిశుద్ధ్య పనులు చేస్తున్నారు. వారి కనీస అవసరాల కోసం 15వ ఆర్థిక సంఘం నిధుల కింద27.51 లక్షల పైబడి నిధుల విడుదల జరిగింది. వారి కనీస అవసరాల వస్తువుల కొనుగోలు కోసం ఈ నిధుల విడుదల జరిగింది.

కార్మికుల సంఖ్యలో తేడా... మిగతా వారంతా బినామిలే

- జాడ లేని ఈఎస్ఐ వాటాదనం
- వికారాబాద్ మున్సిపాలిటీలో గలీజ్ దందా..

వికారాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 24 (జనం సాక్షి) : ఆగస్టు 15వ తేదీ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఈ నిధులతో దాదాపు 290 మంది పారిశుద్ధ కార్మికులకు దుస్తులు సబ్బులు నూనెలు పేస్టులు బూట్లు టవల్స్ బకెట్లు దాదాపు 13 రకాల వస్తువులను పంపిణీ చేసినట్లు మున్సిపల్ అధికారులు రికార్డులో పొందుపరిచారు. వాస్తవాలను పరిశీలిస్తే177 మంది పారిశుద్ధ్య కార్మికులు రోజు పనిచేస్తున్నారు. మిగతా కార్మికులంతా బినామీ లెక్కలే. వారికి కూడా పారిశుద్ధ్య వస్తువులను అందజేసినట్లు అధికారులు రికార్డులో నమోదు చేయడం విశేషం.. రోజంతా కష్టపడి పని చేసే పారిశుద్ధ్య కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధుల విడుదల చేస్తే ఆ నిధుల్లో వాట కోసం కద్దర్ పెద్దలు కన్నేశారు. బినామీ కార్మికులను సృష్టించారు. నాసిరకం వస్తువులతో దాదాపు పది లక్షల పైబడి నిధులు స్వాహా చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తుంది. అధికారులు ఇచ్చిన లెక్కల ప్రకారం ఒక్కొక్క పారిశుద్ధ కార్మికుని పై 9500 రూపాయలు వారి కనీస వస్తువులు కొనుగోలు చేయడానికి ఖర్చు చేసినట్లు అధికారులు ఇచ్చిన లెక్కలు చెబుతున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధుల ఖర్చుపై ఒక వ్యక్తి సమాచార చట్టం కింద సమాచారాన్ని సేకరించడంతో మున్సిపల్ అధికారుల అవినీతి గుట్టు రట్టయింది . కార్మిక అవసరాల కోసం ప్రభుత్వం నిధుల విడుదల చేస్తే నాసిరకం వస్తువులు చేతుల్లో పెట్టి సొమ్మంతా వారు దోచుకపోయారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు మంజూరైన నిధుల సొమ్ము చేతికి ఇస్తే నెల రోజులు సరిపోను సరుకులు భార్య బిడ్డలకు అందేయవని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రోజంతా పని చేసిన నెల నెల జీతాలు సరిగ్గా అందవని అన్నారు ఇవే కాకుండా మున్సిపల్ అధికారుల అవినీతి లీలలు బాగానే ఉన్నాయి. కార్మికుల నెలసరి జీతము నుంచి కట్ చేసిన ఈఎస్ఐ ఫండ్ ఎక్కడ జమ చేసింది కార్మికులకు ఇంతవరకు తెలియదు. వారికి ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే ఈఎస్ఐ ఆసుపత్రికి బదులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తూతూ మంత్రంగా చికిత్స అందించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని వాపోయారు. కద్దర్ పెద్దలతో కుమ్మక్కైన మున్సిపల్ అధికారులు బినామీ కాంట్రాక్టర్లతో ఇతర పనులు చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదంతా మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ కి తెలిసి జరుగుతుందో తెలియక జరుగుతుందో తేల్చవలసిన బాధ్యత చైర్ పర్సన్ మంజుల రమేష్‌పై ఉందని కార్మికులు అంటున్నారు. ఈ విషయమై చైర్ పర్సన్ వివరణ కోరగా పారిశుద్ధ్య కార్మికులకు నాణ్యమైన దుస్తులను బూట్లను సబ్బులను ఇతర వస్తువులను అందజేశామని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడ ఇవ్వనటువంటి నాణ్యమైన వస్తువులను కార్మికులకు అందజేసినట్లు తెలియజేశారు. వారి అవసరాల కోసం 25 లక్షలు మాత్రమే ఉపయోగించామని మున్సిపల్ కౌన్సిల్లో ఏజెండా ఆమోదించామని తెలియజేశారు. ఇరవై ఏడు లక్షల పైబడి కార్మికుల కోసం ఖర్చు చేశామని అధికారులు లెక్కలు చూపించడం తనకు తెలియదని అన్నారు. మున్సిపల్ లో గత కొంతకాలంగా పాతకపోయినా కొందరి వల్ల సమస్యలు ఉన్నాయని ఒకవేళ అధికారులు ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో పారిశుద్ధ కార్మికుల కనీస అవసరాల వస్తువుల కొనుగోళ్లలో గోల్ మాల్ దీనిపై ఎవ్వరు ఏం మాట్లాడలేదని అన్నారు. తనపై బురదజల్లే ప్రయత్నం ఏమైనా జరుగుతుందేమోనని అనుమానం వ్యక్తం చేశారు. దీని పై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని పారిశుద్ధ కార్మికులు కోరుతున్నారు.

గ్రూప్ వన్ పరీక్ష సెంటర్ల వద్ద ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయండి

హైదరాబాద్ (జనంసాక్షి) : గ్రూప్ వన్ పరీక్షా సెంటర్‌లు రవాణాకు అందుబాటులో లేని ప్రాంతాలలో ఉన్నాయి. పరీక్షకు హాజరు అవుతున్న అభ్యర్థులు చాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం సమయంలో ఎలానో కష్టపడి చేరుకుంటున్నారు. కానీ పరీక్ష అయిపోయాక వాళ్ళు వాళ్ళ గమ్యస్థానాలకు చేరుకోవడానికి అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై సంజీవ కుమార్ తెలిపారు. వాళ్ళ గమ్యస్థానాలకు చేరుకోవడానికి రాత్రి సమయం అవుతుంది. మళ్ళీ మరుసటి రోజు పరీక్షకు తొందరగా చేరుకోవాలి. సమయం సరిపోవడం లేదని వివ రించారు. మానసికంగా కూడా అలసి పోతు న్నారు కావున ప్రతి పరీక్షా సెంటర్ వద్ద సాయ ంత్రం పరీక్ష ముగిసేసమయానికి పరీక్ష సెంటర్ వద్ద ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ ఎం.డి సజ్జనర్, ప్రభుత్వానికి స్కై ఫౌండేషన్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముఖ్య కూడలిలో వదిలేసినా వాళ్ళు, వాళ్ళ గమ్యస్థానాలకు కొద్దిగా త్వరగా చేరుకునే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో మత్స్యకార్మికులను కాపాడుకుందాం

తెలంగాణ రాష్ట్ర మత్స్యకార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్.

మొయినాబాద్,24(జనం సాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ఎన్నో అమలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. గురువారం నగరంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ మత్స్యకార చైర్మన్ బాకారం మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లాలోని పలు మత్స్యకారులతో కలిసి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మొయినాబాద్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మెట్టు బాలయ్య చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు గుండెపోటుతో మృతి చెందాడని పేర్కొంటూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా మత్స్యకారుల అభివృద్ధి కోసం మనందరం కృషి చేద్దామని తెలిపారు. మృతి చెందిన మెట్టు బాలయ్య కుటుంబానికి మత్స్యకార కార్పొరేషన్ ద్వారా కృషి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. సాయికుమార్‌ను కలిసిన వారిలో శ్రీరామ్ నగర్ మాజీ ఎంపిటిసి పట్నం రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మత్స్యకార చైర్మన్ బాకారం మహేందర్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ మత్స్యకారుల ప్రధాన కార్యదర్శులు ఎలుగుల యాదగిరి, వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్‌కుమార్‌రెడ్డి, మెట్టు మురళీ పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 అక్టోబర్ 2024
తెలంగాణ

మళ్ళీ కృష్ణమ్మ ఉగ్రరూపం

20 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

ఈ ఏడాది ఆరోసారి తెరచుకున్న నాగార్జునసాగర్ డ్యామ్ గేట్లు

సాగర్ జలాశయానికి 2,10,149 క్యూసెక్కుల వరద ప్రవాహం

నాగార్జునసాగర్, అక్టోబర్ 24 (జనంసాక్షి):
ఎగువ కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి వరద ప్రవాహం మళ్ళీ కొనసాగుతుండటంతో కృష్ణమ్మ ఉగ్రరూపాన్ని తలపిస్తోంది.గురువారం వరద ప్రవాహం ఒక్కసారిగా పెరగటంతో ఎన్ఎస్పీ అధికారులు నాగార్జునసాగర్ ప్రాజెక్టు 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,62,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.గత వారంరోజులుగా కొనసాగిన నీటివిడుదల వరద తగ్గుముఖం పట్టడంతో మంగళవారం రాత్రికి పూర్తి స్థాయిలో గేట్లను మూసివేశారు.అనంతరం వరద ప్రవాహం పెరగటంతో గురువారం ఉదయం మొదట 6 గేట్లను అనంతరం 10,14,16,20 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎగువ ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది.ఈ క్రమంలో గురువారం ఉదయం 8 గంటల సమయంలో డ్యామ్ రేడియల్ క్రస్ట్ గేట్లలో ఒక గేటు ద్వారా నీటి విడుదలను జల వనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. మరలా ఉదయం 10 గంటల తర్వాత మరో రెండు గేట్లు తెరచి మొత్తంగా మూడు గేట్ల ద్వారా వరద నీటిని నాగార్జున సాగర్రిజర్వాయర్ కు విడుదల చేస్తున్నారు.జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైల జలాశయానికి 1,96,177 క్యూసెక్కుల వరద నీరొచ్చి చేరుతోంది.మూడు గేట్ల ద్వారా కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 1,73,933 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 590 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 312.0450 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 28,826 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 10,200 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 6173 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా 400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.రిజర్వాయర్ నుండి మొత్తం 2,10,149 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి..

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా

జిల్లా వ్యాప్తంగా మేఘా రక్తదాన కార్యక్రమాలు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నలగొండ బ్యూరో,నల్గొండటౌన్ అక్టోబర్ 24, (జనంసాక్షి)
రక్త దానం చేయండి.. ప్రాణదాతలు గా నిలవండని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పిలుపునిచ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రక్త దానం కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి ప్రారంభించి, మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 300 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని ఎస్పీతెలిపారు.ఈ యువత ఎక్కువగా రక్త దానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు.పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయడంలో ముందు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్,ఎస్బి డి.ఎస్పి రమేష్,నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి,ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్ ఎస్బి సిఐ రాఘవరావు,1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి,2 టౌన్ సిఐ డానియల్,శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి,ఆర్.ఐలు సంతోష్,శ్రీను,సూరప్ప నాయుడు,యస్.ఐలు,సిబ్బంది మరియు యువత పాల్గొన్నారు.

ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ. 52 లక్షలు మంజూరు

- **మంత్రి ఉత్తమ్ కి ప్రత్యేక ధన్యవాదాలు**
- **అభివృద్ధికి ఆధ్యుడు మంత్రి ఉత్తమ్**

హుజూర్ నగర్, అక్టోబర్ 24 (జనంసాక్షి):
పట్టణంలోని ఈద్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి, అంతర్గత రోడ్లకు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి జీవో నెంబర్ 296, 2023-2024 తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నుండి 52 లక్షల రూపాయలు నిధులు హుజూర్ నగర్ కు మంజూరు చేపించడం జరిగింది. గురువారం ముస్లింల పక్షాన టి.పి.సి.సి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎంఏ హాజీ అబ్దుల్ మజీద్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారానే గతంలో షాదీ ఖానా మసీదుల అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధికి ఆధ్యుడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నని అన్నారు. త్వరలోనే శంకుస్థాపన పనులు జరుగుతాయని వారు తెలిపారు.

విద్యార్థులకు చిన్ననాటి నుంచే సంస్కృతి అలవర్చాలి

- **మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

హైదరాబాద్,అక్టోబర్24 (జనంసాక్షి):
భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు విద్యార్థి దశ నుంచే అలవాటు చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తెలిపారు. కాకర్ల సుబ్బారావు శతజయంతి వేడుకల్లో భాగంగా మాదాపూర్ శిల్పకళా వేదికపై ఇంటర్నేషనల్ స్కూల్ షేక్‌పేట్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కిమ్స్ ఆసుపత్రి వ్యవస్థాపకులు భాస్కర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ చిన్నారులు ఫోన్లలకు అలవాటు పడి మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని, వారిని వాటికి దురంగా ఉంచాలన్నారు. చిన్నారులకు ఏం నేర్పిస్తామో వాటినే అలవాటు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అకట్టుకున్నాయి. కాకర్ల సుబ్బారావు వైద్య రంగంలో చేసిన కృషిని వివరిస్తూ విద్యార్థులు నాటికను ప్రదర్శించారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ

ఎల్లవేళలా అండగా నిలుస్తుంది

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

అమరవీరుల కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పరామర్శించిన ఎస్పి

నల్గొండటౌన్, అక్టోబర్ 24(జనంసాక్షి)
పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లపుడూ అండగా నిలుస్తుందని జిల్లా ఎస్పి అన్నారు. 18-08-2006 సంవత్సరంలో ఆత్మకూరు యం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ నక్సలైట్ల దాడిలో మరణించిన ఏఎస్ఐ ఎండి సుల్తాన్ మోహినోద్దిన్ కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా విది నిర్వహణలో 15 మంది సంఘవిద్రశక్తులతో పోరాడి అమరులయ్యారని వారందరి త్యాగ ఫలితం ఈరోజు ప్రశాంత వాతావరణంలో విధులు నిర్వహిస్తున్నామని, వారి త్యాగాలు మరువలేని అన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఎస్.బి డి.ఎస్.పి రమేష్, అడ్మిన్ ఆర్.ఐ సంతోష్, పోలీసుఅధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు,సోమయ్య అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరున్నారు.

శుద్ధత కలిగిన నీటిని సరఫరా చేయండి

గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత్ కి జెండేగా

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 24 (జనంసాక్షి)
గ్రామాలలో శుద్ధత కలిగిన నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ హనుమంత్ కి జెండేగా ఆదేశించారు. గ్రామీణ మంచినీటి సహాయకులు శిక్షణ కార్యక్రమం భాగంగా మన జిల్లాలో 17 మండలాల్లో సెప్టెంబర్ 24,2024 నుంచి అక్టోబర్ 24 ,2024 నాలుగు విడతల్లో నాలుగు రోజుల శిక్షణ అందించడం జరిగింది. గ్రామాల్లో వాటర్ మెన్, కారోబార్ మరియు మల్టీ పర్పస్ వర్కర్స్ కు నీటి శుద్ధత గురించి, పైప్లైన్ లీకేజీలు అరికట్టడం గురించి, సింగల్ ఫేస్ త్రీ ఫేస్ మోటర్ రిపేర్లు , హ్యాండ్ పంపు రిపేర్లు, మైనర్ రిపేర్లు సొంతంగా చేసుకోవడం మరియు మేజర్ రిపేర్లు గుర్తించడం గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. గురువారంఆలేరు, మోటకొండూర్ మండలాలలో లో ఏర్పాటు చేసిన గ్రామీణ మంచినీటి సహాయకులు శిక్షణ కార్యక్రమం భాగంగా చివరి రోజై న శిక్షణ శిబిరం కు జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే మాట్లాడుతూ గ్రామాల్లో మంచినీటి వ్యవస్థను బలోపేతం చేస్తూ శుద్ధత కలిగిన నీటిని సరఫరా చేయడం మరియు పైపు లైన్ రిపేర్లు త్వరితగతిన అరికడుతూ ప్రజలకు మంచినీటిని సరఫరా అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , మిషన్ భగీరథ ఎస్ ఇ కృష్ణయ్య ఇ ఇ కరుణాకరన్ , ఆలేరు మండల్ స్పెషల్ ఆఫీసర్ , ఆలేరు మోటకొండూరు మండలాల ఎంపీడీవోలు మరియు ఎంపీవోలు, మిషన్ భగీరథ ఏ ఈ లు పాల్గొన్నారు.

తండ్రి కర్మ చేస్తూ తనయుడు మృతి

పిండ ప్రధానం అనంతరం కోనేరులో స్నానానికెళ్లి మృతి..

కుటుంబ సభ్యుల కళ్ళ ముందే నీట మునిగి మృత్యువాత..

ఆత్మకూర్ ఎస్.. జనంసాక్షి :
తన తండ్రి ఖర్మ కాండ చేస్తూ స్నానానికి వెళ్లి కోనేరులో మునిగి తనయుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పోలోజు మహేష్ చారి(22.) నెల రోజుల క్రితం అనారోగ్యం తో మృతి చెందిన తన తండ్రి ఖర్మ కాండ చేసి కోనేరులో స్నానానికెళ్లి ప్రమాద వశాత్తూ జారిపడి మృతి చెందాడు. తండ్రి రుక్నాచారికి ఇద్దరు కూతుర్లు ఒకకుమారుడు ఉండగా 15ఏళ్ళక్రితం నూతనకల్ మండలం ఎర్రపాడ్ గ్రామానికి బతుకు దెరువు కోసం వెళ్ళాడు అక్కడే బంగారం పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల రుక్నాచారి అనారోగ్యం పాలయ్యాడు. తిరిగి సొంత గ్రామమైన పాత సూర్యాపేట కు వచ్చారు చికిత్స పొందుతూ గత నెల రోజుల క్రితం రక్నాచారి మృతి చెందాడు. గురువారం బ్రాహ్మణులు చెప్పిన విధంగా తండ్రి కి ఖర్మ కాండ చేసేందుకు కొడుకు మహేష్ తో కుటుంబ సభ్యులు బంధువులు గ్రామ సమీపంలో ఉన్న చక్రయ్య గుట్ట వద్ద కెళ్ళి ఖర్మకాండు పిండప్రతాన కార్యక్రమం చేశారు. అనంతరం గుట్ట పై ఉన్న కోనేరులో కుటుంబ సభ్యుల తో స్నానానికి వెళ్లి కోనేరు ఒడ్డున మహేష్ స్నానానికి దిగాడు. ప్రమాద వశాత్తూ కాలు జారి నీటిలోకి జారాడు. మహేష్ తో పాటు బంధువులు పర్నాచారి ఆంజనేయులు స్నానం చేస్తూ కాపాడే ప్రయత్నం చేయగా మహేష్ కు ఈత రాకపోవడం తో మునిగి పోయాడు. కళ్ళముందే నీటిలో మునిగిన మహేష్ ఎప్పటికీ తేలక పోవడం తో కుటుంబ సభ్యులు బంధువులు రోదించారు. పరిసర ప్రాంతాల రైతులు వచ్చి కోనేరులో మహేష్ మృతదేహం ను తీశారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. మృతుని తల్లి పోలోజు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నవత్ శంకర్ నాయక్ తెలిపారు.

నేడు చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో అందుబాటులో ఎస్పీ

నలగొండ బ్యూరో,నల్లగొండటౌన్, అక్టోబర్24, (జనంసాక్షి):
నేడు చింతపల్లి పోలీస్ స్టేషన్లో అందుబాటులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు మీట్ యువర్ ఎస్పి కార్యక్రమంలో పాల్గొననున్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రజల వద్దకు వెళ్లి పరిష్కరించే దిశగా నేడు చింతపల్లి పోలీస్ స్టేషన్లో ఉదయం11 గంటలకు మీట్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించానున్నామని ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.బాధితుల యొక్క ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలోనే పరిశీలించి సత్వర న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను స్వయంగా కలిసి దరఖాస్తులు సమర్పించేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- **కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి మద్దతు ధర బోనస్ ఇప్పించాలి**
- **గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

సూర్యాపేట,అక్టోబర్24 (జనంసాక్షి):
రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కోరారు.తెలంగాణ రైతాంగానికి రూ. 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 475 బోనస్‌ను కూడా ఇప్పించాలని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను జగదీశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పత్తి రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వరదలకు గురైన పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తికి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అంద లేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి 10 నుంచి 12 క్వింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగానికి నష్టపరిహారాన్ని కట్టించాలని.. దానిపైన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు సిసిఐకి సంబంధించిన కేంద్రాలను ఎక్కడ కూడా ప్రారంభించలేదని.. అక్కడక్కడ ఒకటి రెండు కేంద్రాలు తెరిచినప్పటికీ వచ్చిన పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని.. ఆ వంకతో పత్తిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని దళారులకు క్వింటాను రూ. 5 వేలకు అమ్ముకుని దోపిడీకి గురవుతున్నారన్నారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని.. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుం దన్నారు. మరోవైపు వడ్ల కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు విధివిధానాలు కూడా సరిగా నిర్వర్తించలే దని తెలిపారు. ఈ విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గవర్నర్‌కు మెమొరండం అందజేసినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు.

కేంద్ర టెక్స్టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా ఎంపీ చామల

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 24 (జనంసాక్షి)
కేంద్ర టెక్స్టైల్ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా భువనగిరి ఎంపీ చావాల కిరణ్ కుమార్ రెడ్డి నియమించారు. ఈ మేరకు కమిటీ కి కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజు సింగ్ చైర్మన్ గా ఉంటారు.లోక్ సభ నుండి ఎనిమిది మంది, రాజ్యసభ నుండి నలుగురు, ఇద్దరు ఎక్స్ అఫిషియో సబ్యులతో మొత్తం 14 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో తెలంగాణ రాష్ట్రం నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి చోటు కల్పించడం జరిగింది.



వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ అజయ్ బంగాతో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (జనంసాక్షి) : అమెరికా వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగాతో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల్లో సంస్కరణల సహా పలు అంశాలపై చర్చించారు. వరల్డ్ బ్యాంక్, ఐఎంఎఫ్ వార్షిక సమావేశాల సందర్భంగా నిర్మలా సీతారామన్, అజయ్ బంగా ప్రపంచ పబ్లిక్ గూడ్స్ ప్రైవేట్ క్యాపిటల్ భాగస్వామ్యం, ఇంధన భద్రత, బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రపంచ బ్యాంక్ తరపున భారతదేశం జీ-20 ప్రెసిడెన్సీ సమయంలో బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణలపై ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ గ్రూప్ సిఫారసులపై సాధించిన పురోగతి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. భవిష్యత్తులో సిఫార్సుల అమలును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరారు.

2023 జీ-20 భారత్ ప్రెసిడెన్సీ ఆధ్వర్యంలో నియమించిన ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ గ్రూప్.. బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల సంస్కరణ కోసం సిఫారసులు చేసింది. పేదరికాన్ని అంతం చేయడం, భాగస్వామ్య శ్రేయస్సును ప్రోత్సహించడం, 2030 నాటికి ప్రపంచ ప్రజా వస్తువుల కోసం స్థిరమైన రుణస్థాయిలను మూడురెట్లు పెంచేందుకు దోహదం చేయాలని.. బహుపాక్షిక అభివృద్ధి బ్యాంకుల ఎజెండాలోని అంశాలకు మద్దతు ఇచ్చేందుకు ఇష్టపడే పెట్టుబడిదారులతో ఉద్దేశపూర్వకంగా పాల్గొనేందుకు అనువైన, వినూత్నమైన ఏర్పాట్లను అనుమతించే మూడో ఫైనాన్సింగ్ మెకానిజం రూపొందించాలని సిఫారసు చేసింది. బ్రెట్టన్ వుడ్స్ వ్యవస్థ 80వ వార్షికోత్సవం సందర్భంగా చర్చించేందుకు ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ సంయుక్తంగా నిర్వహించే కన్సల్టేటివ్ మెకానిజంపై విస్తృత సంప్రదింపుల ప్రక్రియ అవసరమని కేంద్రమంత్రి పేర్కొన్నారు.



టాటా స్టాక్స్‌కు భారీగా ఇన్వెస్టర్స్

ముంబై, అక్టోబర్ 24 (జనంసాక్షి) : దేశీయ స్టాక్ మార్కెట్లలో రెండవ త్రైమాసిక పేలవ పనితీరు స్టాక్ మార్కెట్లు భారీగా ప్రభావితం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికి తోడు మరిన్ని అంతర్జాతీయ కారణాలతో స్టాక్ మార్కెట్లలో కల్లోలం కొనసాగుతోంది. అయితే ఇలాంటి సందర్భంలోనూ టాటా గ్రూప్ కంపెనీ ఒకటి భారీగా లాభపడుతూ తన ఇన్వెస్టర్లకు లాభాలను కుమ్మరిస్తోంది. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది టాటా గ్రూప్ లిస్టెడ్ కంపెనీ అయిన టాటా కమ్యూనికేషన్స్ కంపెనీ షేర్ల గురించే. ప్రపంచ వ్యాప్తంగా ఏఐ సాంకేతికత వినియోగం పెరుగుతోంది. అయితే ఇండియాలో భారీగా డిజిటల్ ఎకో సిస్టమ్ వృద్ధి చెందుతున్న వేళ దీనిలో ఏఐ టూల్స్ మిళితం చేయాలని ప్రభుత్వ ప్రైవేటు సంస్థల ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే నేడు ముంబైలో ఎన్వీడియా ఏఐ సమ్మిట్ 2024 నిర్వహించబడింది. ఈ సమయంలో అమెరికా చిప్ మేకర్ భారతీయ సంస్థలతో భాగస్వామ్యాలను కుదుర్చుకున్న విషయాన్ని ప్రకటించింది.

ఈ క్రమంలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ భారతీయ వ్యాపార దిగ్గజం టాటా గ్రూప్ కంపెనీతోనూ ఒప్పందం కుదిరినట్లు ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో టాటా కమ్యూనికేషన్స్ షేర్లు ఫోకస్‌లో కొనసాగాయి. కంపెనీ షేర్లు ఈరోజు 4% వరకు పెరుగుదలను చూశాయి. దీంతో ఇంట్రాడేలో స్టాక్ ధర ఒక్కోటి రూ.1840.90కి చేరుకోగా చివరికి ఎన్ఎస్ఈలో రూ.1790.65 దగ్గర స్థిరపడ్డాయి. వాస్తవానికి నేడు కంపెనీ షేర్లు పెరగటానికి కారణం దేశంలో తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేసిన తర్వాత స్టాక్‌పై కొనుగోలు ఆసక్తి పెరిగింది. ఏఐ క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధునాతన వెర్షన్ ఎన్వీడియా భాగస్వామ్యంతో జరుగుతోంది. కంపెనీ ఫైలింగ్స్ ప్రకారం.. ఎన్వీడియా ఎన్ఐఎం మైక్రోసర్వీసెస్, ఎన్వీడియా ఓమ్నివేస్, ఎన్వీడియా ఇసాక్ ప్లాట్‌ఫారమ్‌ల వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ సొల్యూషన్‌లను టాటా సంస్థ ఏఐ క్లౌడ్ సమర్పణలలో ఏకీకృతం చేస్తున్నట్లు వెల్లడించింది. అలాగే టాటా కమ్యూనికేషన్స్ తన అప్‌గ్రేడ్ మొదటి దశను ఈ ఏడాది చివర్లో ప్రారంభించనుంది. ఇది దేశంలోని అతిపెద్ద ఎన్వీడియా హాపర్ జీపీయూ క్లౌడ్-ఆధారిత సూపర్ కంప్యూటర్‌లలో ఒకటిగా కూడా ఇన్‌స్టాల్ చేయబడుతుంది. అలాగే రెండవ దశ పనులు 2025లో ప్రారంభం కానున్నాయి. అలాగే గడచిన నెలరోజుల్లో టాటా కమ్యూనికేషన్స్ షేర్లు 12 శాతం క్షీణించాయి. నేడు మార్కెట్ల ముగింపు సమయంలో కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.51,030 కోట్లుగా ఉంది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ కన్సాలిడేటెడ్ నికర లాభం సంవత్సరానికి 2.98 శాతం పెరిగి రూ.227.23 కోట్లుగా నమోదైంది. ఎన్వీడియాతో అంబానీ డీల్.. అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అమెరికా దిగ్గజ చిప్ మేకర్ ఎన్వీడియాతో చేసుకున్న డీల్ గురించే. భారతదేశంలో డిజిటలీకరణ వేగంగా ముందుకు సాగుతున్న వేళ ఏఐ సాంకేతికత చాలా కీలకంగా మారిన సంగతి తెలిసిందే.

విపణి

ఐదేండ్లలో కొత్తగా 50 విమానాశ్రయాలు

- కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

న్యూఢిల్లీ, అక్టోబర్ 24 (జనంసాక్షి) : వచ్చే ఐదేండ్లలో దేశంలో 50 కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి కే రామ్మోహన్ నాయుడు చెప్పారు. భారత్ ఎయిర్ పోర్టుల్లో ఎకో సిస్టమ్ అభివృద్ధి చేయడంతోపాటు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. గత పదేండ్లలో దేశంలోని 157 విమానాశ్రయాలతో రెట్టింపు అయ్యాయని చెప్పారు. వచ్చే ఐదేండ్లలో 50 విమానాశ్రయాలు నిర్మిస్తామని, 20 ఏండ్లలో మరో 200 విమానాశ్రయాలు ఏర్పాటవుతాయని వెల్లడించారు. ఢిల్లీలో గురువారం ఎయిర్ బస్

ఇండియా సౌత్ ఏషియా ప్రధాన కార్యాలయంలో జరిగిన శిక్షణా శిబిరంలో మంత్రి మాట్లాడుతూ దేశీయ ఎయిర్ పోర్ట్ ఎకో సిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఐదేండ్లలో విమాన ప్రయాణికుల సంఖ్య రెట్టింపు అవుతుందని విమానయనశాఖ కార్యదర్శి వుమ్లున్ మాంగ్ ఔల్నాం పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో

కేరళలో 104 కిలోల బంగారం జప్తు..

- ముంబైలో ఇద్దరు స్మగ్లర్ల అరెస్ట్

తిరువనంతపురం, అక్టోబర్ 24 (జనంసాక్షి) : కేరళలో బంగారం వ్యాపారానికి ప్రసిద్ధి చెందిన త్రిసూర్‌లో రాష్ట్ర జీఎస్టీ అధికారులు 104 కిలోల బంగారం జప్తు చేశారు. దీని విలువ రూ.75 కోట్లు ఉంటుందని తెలిపారు. ఈ బంగారానికి సంబంధిత వ్యాపారుల వద్ద సరైన రికార్డుల్లేవని జీఎస్టీ అధికారులు పేర్కొన్నారు. 'టౌర్రే డెల్ ఓరే (టవర్ ఆఫ్ గోల్డ్)' అనే పేరుతో జీఎస్టీ అధికారులు 78 చోట్ల తనిఖీలు నిర్వహించారు. బుధవారం సాయంత్రం మొదలైన తనిఖీలు గురువారం వరకూ కొనసాగాయి. జ్యువెల్లరీ వ్యాపారులు గత ఆరు నెలలుగా జీఎస్టీ ఫ్రాడ్ చేశారని ఆరోపణలు రావడంతో జీఎస్టీ అధికారులు దాడులు నిర్వహించారు. కేరళ రాష్ట్ర జీఎస్టీ స్పెషల్ కమిషనర్ అబ్రహం రెజ్ ఎస్ పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ట్రైనింగ్ పేరుతో అధికారులను రప్పించారు.

బంగారం స్మగ్లింగ్ చేస్తూ ఇద్దరు అరెస్ట్

ముంబై విమానాశ్రయం పరిధిలో రూ.7.69 కోట్ల విలువైన 9.4 కిలో బంగారం స్మగ్లింగ్ చేస్తూ ఇద్దరు ప్రయాణికులు పట్టుబడ్డారని రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ (డీఆర్ఐ) గురువారం తెలిపింది. ఫేక్ గుర్తింపు కార్డులతో ఇద్దరు ప్రయాణికులు జైపూర్ నుంచి ముంబైకి వస్తున్నట్లు తమకు విశ్వసనీయ సమాచారం అందిందని డీఆర్ఐ అధికారులు తెలిపారు. వారి వద్ద గల మూడు లగేజీ ప్యాకెట్లను తనిఖీ చేయగా విదేశాల నుంచి తరలిస్తున్న 9.487 కిలోల బంగారం దొరికిందని పేర్కొన్నారు.

జాతీయం అంతర్జాతీయం

ఏపీలో కొత్త రైల్వేలైన్ ఏర్పాటు

- కేంద్ర కేబినేట్ ఆమోదించినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్24 (జనంసాక్షి) : ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అమరావతికి 57 కి.మీ.ల మేర కొత్త రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్టు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. రాజధాని నిర్మాణం జరుగనుండడంతో రైల్వే లైన్ మరింత దోహదపడనుంది రూ.2,245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్, కోల్‌కతా, చెన్నై సహా దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో రాజధాని అమరావతిని కలుపుతూ కొత్త రైల్వే ప్రాజెక్టు చేపట్టనున్నట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా నది పై 3.2 కి.మీ పొడవైన వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. ఏపీలో కొత్త రైల్వే లైన్ అమరావతి మీదుగా ఎర్రుపాలెం నుంచి నంబూరు మధ్య ఏర్పాటు కానుంది. ఈ రైల్వే లైన్‌తో దక్షిణ, మధ్య, ఉత్తర భారత్‌తో అనుసంధానం మరింత సులువు కానుంది. అమరావతి స్తూపం, ఉండవల్లి గుహలు, అమర లింగేశ్వరస్వామి ఆలయం, ధ్యానబుద్ధ ప్రాజెక్టుకు వెళ్లే వారికి సులువైన మార్గంగా అభివృద్ధి చేయనున్నారు. మచిలీపట్నం, కృష్ణపట్నం, కాకినాడ పోర్టులను అనుసంధానిస్తూ ఈ రైల్వేలైన్ ఏర్పాటు కానుంది. బిహార్‌లో రూ.4,553 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. నర్కతియాగంజ్-రక్సాల్- సీతామఢీ- దర్భంగా, సీతామఢీ- ముజఫర్‌పుర్ కారిడార్ డబ్లింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తంగా 256 కిలోమీటర్ల పొడవైన ఈ ప్రాజెక్టుతో ఉత్తరప్రదేశ్, ఉత్తర బిహార్‌లకు ప్రయోజనం చేకూరనుంది. ఏపీ, బిహార్‌లలో చేపట్టే ఈ రైల్వే ప్రాజెక్టులను నాలుగేళ్లలో పూర్తి చేయనున్నారు. అంతరిక్ష రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ఫండ్ దాదాపు 40 స్టార్టప్‌లకు తోడ్పాటు అందించే అవకాశం. అంతర్జాతీయంగా పోటీతత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ప్రోత్సహం కల్పించేలా ఈ నిధి ఉపయోగపడనుంది.

కాశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

- కాల్పుల్లో ఒకరికి తీవ్ర గాయాలు

శ్రీనగర్, అక్టోబర్24 (జనంసాక్షి) : జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. పుల్వామాలోని స్థానికులపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. గురువారం ఉదయం జిల్లాలోని త్రాల్ ప్రాంతంలో జరిపిన కాల్పుల్లో ఒక కార్మికుడు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. బటాగుండ్ గ్రామంలో టెర్రరిస్టులు కాల్పులు జరపడంతో బిజ్నోర్‌కు చెందిన శుభమ్ కుమార్ చేతికి బుల్లెట్ గాయమైందని అధికారులు వెల్లడించారు. ఉగ్రవాదుల కోసం ఆర్మి అధికారులు గాలిస్తున్నారు. ఆదివారం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కార్మికులు, ఒక వైద్యుడు మరణించిన ఘటన తీవ్రకలకలం రేపింది. నాలుగురోజుల్లోనే మరోసారి దాడికి పాల్పడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వారంరోజుల్లో ఉగ్రవాదులు మూడుసార్లు కాల్పులకు పాల్పడటం కలకలం రేపింది.

కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో నిర్మాణాలు

- నెహారెడ్డి తదితరులపై చర్యలు తీసుకున్నారో చెప్పండి
- విశాఖ గ్రేటర్ మున్సిపల్ అధికారులకు హైకోర్టు ప్రశ్న

అమరావతి, అక్టోబర్24 (జనంసాక్షి) : విశాఖ జిల్లా భీమిలిపట్నం పరిధిలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టిన వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి కుమార్తె నెహారెడ్డి ఇతర బాధ్యులపై ఏం చర్యలు తీసుకున్నారని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఏపీ హైకోర్టు ప్రశ్నించింది. ఇక ఈ వ్యవహారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారా.. అని ఆరా తీసింది. వివరాలతో నివేదిక సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. భీమిలి బీచ్ వద్ద సీఆర్‌జడ్ ప్రాంతంలో సముద్రానికి అతి సమీపంలో శాశ్వత కాంక్రిట్ నిర్మాణం చేపడుతున్నా.. అధికారులు పట్టించుకోవడంలేదని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ప్రజాప్రయోజన వాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై గురువారం విచారణ జరిపిన ధర్మాసనం సముద్రానికి అతి సమీపంలో చేపట్టిన శాశ్వత నిర్మాణాలను తొలగించాలని జీవీఎంసీని ఆదేశించింది. ఈ వ్యాజ్యం నిన్న మరోసారి విచారణకు రాగా పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపించారు. కాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూతురు నేహారెడ్డి భీమిలి బీచ్ వద్ద సీఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రహరీ నిర్మాణాన్ని చేపట్టారు. నేహా రెడ్డి సీఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ హైకోర్టులో పిల్ కూడా దాఖలు చేశారు. బీచ్‌లో కాంక్రీట్ నిర్మాణాలను అనుమతించవద్దని అధికారులకు హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. నేహా రెడ్డికి సెప్టెంబర్ 2న జీవీఎంసీ నోటీసులు జారీ చేసింది. 24 గంటల్లో ఆక్రమణలు తొలగించాలని.. లేదంటే తామే తొలగిస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసేందుకు జీవీఎంసీ అధికారులు చర్యలు తీసుకున్నారు. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలను ఉల్లంఘించి నేహారెడ్డి కాంక్రీట్ గోడను నిర్మించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులకు ఇప్పటికే హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. భీమిలి బీచ్ సమీపంలో శాశ్వత నిర్మాణాలపై జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ పిల్ వేశారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కూల్చివేత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరిస్తూ స్థాయి నివేదికను సమర్పించాలని గత నెలలో హైకోర్టు నిర్దేశిరచి ఆపై తదుపరి విచారణను సెప్టెంబరు 11వ తేదీకి వాయిదా వేసింది. భీమిలి బీచ్ సమీపంలో శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ తరఫున న్యాయవాది పొన్నాడ శ్రీవ్యాస్ వాదనలు వినిపించారు.

కెనడా ప్రధాని ట్రుడోపై అసంతృప్తి జ్వాల

- వివాదమవుతున్న పలు నిర్ణయాలు
- సొంత పార్టీ ఎమ్మెల్యేలే నిరసన గళం
- వచ్చే ఎన్నికల్లో విజయం అనుమానమన్న సర్వే

న్యూఢిల్లీ, అక్టోబర్24 (జనంసాక్షి) : కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్వపక్షంలోనే అసంతృప్తి భగ్గుమంది. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, ప్రకటనలు దేశంలో తీవ్ర అసంతృప్తిని కలుగ చేస్తున్నాయి. ముఖ్యంగా భారత్ వ్యతిరేక వైఖరి పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. అందుకే ఆయన రాజీనామా చేయాలని 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ ఓ క్లోజ్డ్‌డోర్ సమావేశం నిర్వహించింది. ఈ ఏడాది జూన్, సెప్టెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతినడానికి ప్రధాని ట్రూడో వైఖరే కారణమని అందులో సభ్యులు అసంతృప్తి వ్యక్తంచేశారు. దీనిపై ట్రూడో సన్నిహితుడిగా పేరున్న ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ మాట్లాడుతూ ఇది చాలా రోజులుగా నలుగుతున్న విషయం. ప్రజలు దీనిని బయటపెట్టడం అవసరం. ఎన్నికల్లో ఏం జరిగింది అనే విషయాన్ని ఎంపీలు నిజాయతీగా ప్రధానికి వెల్లడించారు. ఆయనకు వినడం ఇష్టం ఉన్నా లేకపోయినా వారు మాత్రం చెప్పేశారని రిపోర్టర్ల వద్ద వ్యాఖ్యానించారు. ట్రూడో రాజీనామా చేయాలన్న లేఖపై మొత్తం 153 మంది ఎంపీల్లో 24 మంది సంతకాలు చేశారని కెనడా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వెల్లడించింది. అక్టోబర్ 28 వరకు డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మైనార్టీలో ఉన్న ప్రభుత్వానికి ఇది మరింత సవాలుగా మారనుంది. జూన్, సెప్టెంబర్ ఎన్నికల్లో లిబరల్స్ బలమైన రెండు స్థానాలను కోల్పోయారు. అంతేకాదు.. పార్టీ వచ్చే ఎన్నికలకు చేసే సన్నాహాలు కూడా దారుణంగా ఉన్నాయని ఎంపీలు అభిప్రాయ పడ్డారు. పార్టీ ఎంపీ ఎరిస్కిన్ స్మిత్ మాట్లాడుతూ పరిస్థితులను చక్కదిద్దడానికి ట్రూడోకు ఇంకా సమయం ఉందని వ్యాఖ్యానించారు. మీ సహచరులు అసంతృప్తి వ్యక్తంచేసినప్పుడు దానిని వినడం చాలా ముఖ్యమన్నారు. ఈ సమావేశ సమయంలో ట్రూడో విలేకర్లతో మాట్లాడుతూ తాము బలంగా, సమష్టిగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలకు తానే నాయకత్వం వహిస్తానని వెల్లడించారు. చాలాకాలం లిబరల్స్‌తో కలిసి ప్రభుత్వాన్ని నడిపిన ఎన్‌డీపీ కూడా ఈసారి బ్రిటిష్ కొలంబియా ఎన్నికల్లో తీవ్రంగా దెబ్బతింది. అక్కడ కన్జర్వేటీవ్ పార్టీ ఎవరూ ఊహించని స్థాయిలో బలపడింది. ఇటీవల నానోస్ రీసెర్చి సర్వేలో అక్టోబర్ 15 నాటికి ప్రజల్లో 39శాతం మద్దతు కన్జర్వేటీవ్‌లకు ఉండగా.. లిబరల్స్‌కు కేవలం 23శాతం మాత్రమే ఉన్నట్లు వెల్లడైంది. ఇక న్యూడెమోక్రాట్స్‌కు 21శాతం మంది సానుకూలంగా ఉన్నట్లు తేలింది. ఖలిస్థానీ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకొని భారత ప్రభుత్వ ఏజెంట్లు పనిచేస్తున్నారని, వారికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగులతో సంబంధాలున్నాయని కెనడా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణలకు సంబంధించి కేవలం తమవద్ద గతంలో నిఘా సమాచారం మాత్రమే ఉందని ప్రధాని జస్టిన్ ట్రూడో ఇటీవల అంగీకరించారు. ఈ ఆరోపణలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతిన్నాయి. ఇదిలావుంటే వలసల నియంత్రణకు కెనడా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశంలోకి అనుమతించే వలసదారుల సంఖ్యను భారీగా తగ్గించేందుకు సిద్ధమైంది. మరోసారి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి వార్తాపత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాల ప్రకారం.. 2024లో 4,85,000 మందిని శాశ్వత నివాసితులుగా కెనడా గుర్తించింది. అయితే, 2025లో ఈ సంఖ్య 3,80,000లకు మాత్రమే పరిమితం చేసింది. 2027 నాటికి 3,65,000 మందికి మాత్రమే ప్రవేశం కల్పించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కెనడాలో తాత్కాలిక విదేశీ ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాం. కంపెనీలకు సంబంధించి కొన్ని కఠిన నిబంధనలు తీసుకురానున్నాం. నియామకాల విషయంలో కంపెనీలు స్థానికులకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదో వెల్లడించాల్సి ఉంటుంది' అని ఆయన పేర్కొన్నారు.

ఎట్టకేలకు జానీ మాస్టర్‌కు బెయిల్

- షరతులతో కూడిన బెయిల్ మంజూరు

హైదరాబాద్, అక్టోబర్ 24 (జనంసాక్షి): లైంగిక వేధింపుల కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు బెయిల్ మంజూరైంది. తనని లైంగికంగా వేధించారన్న మహిళా కొరియోగ్రాఫర్ ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రెండు వారాలుగా ఆయన చంచల్‌గూడ జైలులో ఉన్నారు. పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్లు అవార్డుల కమిటీ ప్రకటించింది. ఈ అవార్డు ఫంక్షన్ కోసం జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ కూడా పొందారు. తాజాగా మరోసారి తనకు బెయిల్ మంజూరు చేయాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. జానీ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడంటూ ఆయన అసిస్టెంట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2017లో జానీ మాస్టర్ పరిచయ మయ్యాడు. 2019లో అతని బృందంలో సహాయ నృత్య దర్శకురాలిగా చేరాను. ముంబయిలో ఓ సినిమా చిత్రీకరణ నిమిత్తం జానీ మాస్టర్‌తో పాటు నేను, మరో ఇద్దరు సహాయకులం వెళ్లాం. అక్కడ హోటల్‌లో నాపై జానీ మాస్టర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే పని నుంచి తొలగిస్తానని, సినిమా పరిశ్రమలో ఎప్పటికీ పని చేయలేవని బెదిరించాడు. దీన్ని అవకాశంగా తీసుకుని.. హైదరాబాద్ నుంచి ఇతర నగరాలకు సినిమా చిత్రీకరణకు తీసుకెళ్లిన సందర్భాల్లో పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25.10.2024

సంక్షిప్తంగా..

పోలియో మహమ్మారిని తరిమికొట్టాలి

ఆర్మూర్(జనంసాక్షి): పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరిత రెడ్డి అన్నారు.గురువారం పోలియో డే సందర్భంగా వారు మాట్లాడారు. పోలియో రహిత భారత్ గా 2014లో డబ్ల్యూహెచ్ఓ గుర్తించిందన్నారు.పిల్లల్లో ఆరోగ్యవంతమైన ప్రవర్తనకు, ఐదేళ్ల లోపు చిన్నారులకు తల్లిదండ్రులను ప్రేరేపించేలా పోలియో టీకాలపై అవగాహన పెంపొందించాలన్నారు.

కేటీఆర్‌ను సన్మానించిన నాయకులు

ఆర్మూర్ (జనంసాక్షి): టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఆర్మూర్ బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. హైదరాబాద్ నుండి అదిలాబాద్ వైపు సభకు వెళుతుండగా పెర్కిట్ జాతీయ రహదారి మార్గమధ్యంలో కేటీఆర్‌ను బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, మాజీ వైస్ ఎంపీపీ గంగాధర్, యువజన నాయకులు మీరా శ్రావణ్ లు కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు.అనంతరం కేటీఆర్ వారితో రైతు సమస్యలపై మాట్లాడారు. వివిధ మండలాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైలులోనే ప్రసవం..

రామగుండం, జనంసాక్షి: ఢిల్లీ ఆగ్రా నుండి హైదరాబాద్ వెళుతున్న తెలంగాణ ఎక్స్ ప్రెస్ రైలులో ఓ ప్రయాణికురాలికి బుధవారం 108 సిబ్బంది పురుడు పోసారు.కరీంనగర్ వెళుతున్న సోమ స్వాతి అనే మహిళకు రైలు మందమర్రి చేరుకోగానే పురిటి నొప్పులు రాగానే. 108 కు ఫోన్ చేసారు దీంతో సమాచారం అందుకున్న 108 కు చెందిన అబ్దుల్ చాంద్.పైలట్ రవి రామగుండం రైల్వేస్టేషన్ చేరుకొని ఆమెను పరీక్షించారు. అత్యవసర సమయంలో రైలులోనే ప్రసవం చేసారు.మగ శిశువు పుట్టడంతో తల్లిని. శిశువును క్షేమంగా గోదావరిఖని లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. దీంతో ప్రయాణికులు వారిని అభినందించారు.

ఫిరాయించిన వారికే ప్రత్యేక గుర్తింపు

పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు పేర్కొన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఎమ్మెల్సీ తీవ్రంగా తప్పుబట్టారు. ముఖ్య అనుచరుడి హత్యతో తీవ్ర మనోవేదనకు గురైనఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై కూడా అసహనాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. తాజాగా పార్టీలో కొనసాగుతున్న పరిణామాలను జీర్ణించుకోలేక తీవ్ర మానసిక వ్యధతో ఏఐసీసీ చీఫ్‌కు జీవన్ రెడ్డి లేఖ రాశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గురించి లేఖలో సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి , పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లకు ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఎమ్మెల్సీ లేఖ రాశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని హత్య చేశాడని వెల్లడించారు. పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామని.. కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని అడిగారు. పార్టీని కన్నతల్లి అనుకున్నానని.. పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు.పార్టీ అధిష్ఠానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా.. రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

పర్మిట్ రూంలు బార్లా..

- అనుమతులు విచ్చలవిడి..
- సౌకర్యాలు అరకొర..
- వసతులపై దృష్టి పెట్టని ఎక్సైజ్‌శాఖ

కామారెడ్డిబ్యూరో,అక్టోబర్24(జనంసాక్షి): జిల్లాలో మధ్యం షాపుల్లో ఏర్పాటు చేసిన పర్మిట్ రూములు బార్లను తలపిస్తున్నాయి.నిబంధనలను గాలికి వదిలేసి పెద్ద పెద్ద రేకుల షెడ్లు వేసి బెంచీలు, బల్లాలు వేసి యథేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నారు.ఆయా వైస్స్ షాపుల పక్కన,వెనుకాల నివాస గ-హాలు ఉన్న పర్మిట్ రూములను నడిపిస్తున్నారు.నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూములను నిర్వహించాల్సి ఉంటుంది.ఇందులో ఎలాంటి బెంచీలు గానీ,బల్లలు గానీ వేయకుండా నిర్వహించాలి. కేవలం గ్లాసులు,మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలు వేయాలని కానీ ఒక్కో వైస్స్ షాపు యాజమని పెద్ద పెద& షెడ్లను ఏర్పాటు చేసి సిట్టింలును నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్,పోలీస్ శాఖ అధికారులకు నెల నెల మాముళ్లు ముట్టజెప్పి బార్లను తలపించేలా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారనే ఆరోపణ ఉన్నాయి.వైన్‌షాపులు బార్లను తలపిస్తున్నాయి. వైన్ షాపుల వద్ద ఏర్పాటు చేస్తున్న వసతులు బార్లలో కూడా ఉంటం లేదన్న చర్చ సాగు తోంది.బార్లను మైమరిపించేలావైన్ షాపులు ఉండటం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నా రా...? అదేనండి వైన్ షాపులుఏ వైన్స్ ఏర్పాటు చేస్తున్న పర్మిట్ రూములన్న మాట.అన్ని వసతులు కల్పిసున్న ఆ పర్మిట్ రూమ్‌ల వద్ద టాయిలెట్స్ లేకపోవడం,మందుబాబాలుకు ఇబ్బందిగా మారుతోందని జోరుగా చర్చించుకుంటున్నారు.బార్లతో పోలీస్తే వైన్స్ వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూములలో నకలు వసతులు ఉండేలా వైన్స్ నిర్వాహకులు దృష్టి సారిస్తున్నారు.బార్లలో మందులోకి కావాల్సిన స్టప్ ఆర్డర్ వేసిన 20 నిమిషాల తర్వాత వస్తాయి. ఇక్కడ మాత్రం రెడిగా ఉంటయి.వాటిని క్షణాల్లో తీసుకుని పర్మిట్ రూములోకి వెళ్లి కావాల్సినంత సేపు మధ్యం సేవిస్తున్నారు. మందుబాబాలు తాపీ గా కూర్చోవడానికి బెంచీలు,టేబుల్స్ ఉండటంతో బార్లో కంటే పర్మిట్ రూంలే బెట్ అంటున్నారు మందుబాబులు.

టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేయాలి: పర్మిట్ రూంల వద్ద తినడానికి,తాగడానికి కావాల్సిన వసతులు ఏర్పాట చేస్తున్న నిర్వహకులు టాయిలెట్స్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని మందుబాబులు కొరుతున్నారు.ఈ విషయంపై ఇటీవల మందుబాబుల మధ్య జోరుగా చర్చ జరుగుతోంది.గంటల తరబడి కబుర్లు చెప్పుకుంటూ మధ్యం సేవిస్తున్న సమయంలో అర్జంట్‌గా బాత్‌రూమ్ వస్తే మాత్రం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటుందని మందుబాబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్మిట్ రూంల వద్దే టాయిలెట్స్ ఏర్పాటుచేస్తే బాగుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.పర్మిట్ రూంల్లో టేబుల్స్ పక్కనే మూత్ర విసర్జన చేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని మందుబాబులు ఆరోపిస్తున్నారు.

తినుబండారాలపై అధికారుల పర్యవేక్షణ కరువు పర్మిట్ రూములో విచ్చలవిడిగా విక్రయిస్తున్న తినుబండారాలపై సంబంధిత ఫుడ్ సెఫ్టీ అధికారుల పర్యవేక్షణ లేక పోవడంతో విక్రయదారులు నాసిరకమైన వస్తువులు విక్రయిస్తున్నారని మందుబాబులు పేర్కొంటున్నారు.ఒకరోజు క్రితం మిగిలిపోయిన గూడాలు,బెబ్బేర్లు,శనగలు, పల్లీలు,కొడిగుడ్లు తదితర దుర్వాసన వెదజల్లుతున్న తినుబండారాలను యథేచ్ఛంగా విక్రయిస్తున్నారని ఇవి వద్దు బయట నుంచి తెచ్చుకుంటామంటే అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాసిరకమైన ఆహార పదార్థాలు పెడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పర్మిట్ రూమ్ విక్రయదారులపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.

విచ్చలవిడిగా అనుమతులు జిల్లా కేంద్రంలో మధ్యం షాపుల వద్ద ఎక్సైజ్ అధికారులు విచ్చలవిడిగా పర్మిట్ రూములకు అనుమతులు ఇస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.పర్మిట్ రూములను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ వసతులను పరిశీలించాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అనుమతులు ఇచ్చి చేతులు దులుపు కొకుండా వసతులు ఎలా ఉన్నాయో కూడా అధికారులు చొరవ తీసుకోవాలని మధ్యం ప్రియులు కొరుతున్నారు.

పీడీఎఫ్ పక్కదారి..

విచ్చల విడిగా వెలుస్తున్న కొనుగోలు దుకాణాలు

కామారెడ్డిజిల్లాప్రతినిధి(జనంసాక్షి): కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోజురోజుకు పిడిఎస్ బియ్యం కొనుగోలు దుకాణాలను విచ్చల విడిగా నడిపిస్తున్నారు. ఈ కొనుగోలు దుకాణాలు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో గల శివ సాయి ట్రేడర్స్ వ్యవసాయ పంటల ఉత్పత్తి పేరుతో షాపును నెలకొల్పి , పేరుకు మాత్రమే మక్కలు ,వడ్లు, చింతపండు ,చింత గింజలు,నూకలు కొంటున్నామని చెప్పడం జరుగుతుంది. కానీ ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి పిడిఎస్ బియ్యాన్ని కొంటున్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు, కనీసం తనిఖీలు కూడా లేదు. లైసెన్స్ తీసుకోవడం ఒకటి వారు నడిపించే దందా మరొకటి పక్కదారి పడు తున్న పిడిఎస్ బియ్యాన్ని అధికారులు పట్టించు కోకపోవడం లేదు, ఇప్పటికైనా ఇలా కామారెడ్డి పట్టణంలో విచ్చలవిడిగా నూకలు, వడ్లు, చింత పండు, చింత గింజల పేర్లతో గల్లీకో దుకాణాలు నడిపిస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు..

స్థలం కేటాయించాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి) :ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ నేత మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం ఏర్పాటు కోసం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో స్థలం కేటాయించి అనుమతి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి గురువారం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సరిల్ల రతన్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. వెలిచాల జగపతి రావు 1972 నుంచి 1994 వరకు సేవలు అందించారని వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ఎంతో మంచి పేరు సంపాదించారని కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట వేశారని తెలిపారు. కరీం నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏదేని యోగ్యమైన ప్రదేశంలో కరీంనగర్ ప్రజలకు అత్యుత్తమ సేవలందించిన మహా నాయకులు జగపతిరావు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు గండి రాజేశ్వర్, మాజీ నగర ప్రధాన కార్యదర్శి సరిళ్ళ రతన్ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గండి శ్యామ్, పులి నరసింగం, కాసారపు కిరణ్, గండి గణేష్, పెద్ది రవి తదిరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి

పాలకుర్తి మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని, జనంసాక్షి: ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాలకుర్తి మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుక్కల గూడూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జయ్యారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు.అనంతరం గ్రామంలో జరుగుతున్న హెల్త్ క్యాంప్ ను తనిఖీ చేసి పేషంట్ లకి అందుతున్న సేవలు అడిగి,తగు మందులు ఇవ్వాలని ఆదేశించారు.అనంతరం అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లంబాడి తండా వద్ద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రామగుండం కార్పొరేషన్ లో ఉన్న ఐటిఐ కేంద్రం కలెక్టర్ తనిఖీ చేశారు.వాతీర్ పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐరాసలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం..

భారతీయులు గర్వించదగ్గ విషయం

మంథని(జనంసాక్షి): ఐక్యరాజ్య సమితిలో భారత దేశం శాశ్వత సభ్యత్వం పొందడం భారతీయులందరు గర్వించదగ్గ విషయమని బీజేపీ నాయకులు సత్యప్రకాశ్, సబ్బని సంతోష్‌లు అన్నారు. మంథనిలోని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 65 ఏళ్లు అధికారంలో ఉన్నా ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్యత్వం రాక పోవడానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తన బలమైన ధోరణి వినిపించక పోవడమేనన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ కేవలం 10 సంవత్సరాల కాలంలో ఐక్యరాజ్య సమితి శాశ్వత సభ్యత్వాన్ని భారతదేశానికి దక్కించిందన్నారు. ఇందుకు ప్రధాని మోదీ పాలన, ధైర్యమే కారణమన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు బాగుండాలని, సుఖః సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించేది భారతదేశమని యావత్ ప్రపంచమే గ్రహించిందన్నారు. ప్రధాని మోదీ దేశాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న రోజుల్లో యుద్ధాలు రాకుండా సైతం మోదీ చర్యలు తీసుకుంటారన్నారు. బీజేపీ పాలనతో దేశం రానున్న రోజుల్లో సూపర్ పవర్ దేశంగా మారుతుందన్నారు.బీజేపీ నాయకులు బోగోజు శ్రీని వాస్, రాపర్తి సంతోష్, చిలువేరి సతీష్, రమేష్, లక్ష్మణ్, శంకర్, అశోక్‌లు పాల్గొన్నారు.

పండ్లతోటల సాగుతో లాభాలు

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి): సంప్రదాయ పంటల సాగుతో పాటు పండ్ల తోటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలోని డ్రాగాన్ పండ్లతోట, కొత్త పల్లి గ్రామంలోని నర్సరీ, సోమార్ పేట్ లోని వరి ధాన్యం కేంద్రం, మాచారెడీ లోని సారీ సెంటర్, లక్ష్మీ రావుల పల్లి, లోని డైరీ ఫాలాలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తక్కువ నీటి వినియోగం, తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ సంపాదన కలిగిన డ్రాగన్ ఫ్రూట్స్ సాగు పై రైతులను ప్రమోట్ చేయాలని సూచించారు. కేవలం 45 రోజుల్లోనే పంట దిగుబడి వస్తుందని అన్నారు, తన ఎకరం పొలంలో పండిస్తున్న పంటను 2 టన్నుల డ్రాగన్ ఫ్రూట్ ను ఇప్పటి వరకు అమ్మి 3 లక్షల రూపాయలు సంపాదించామని లబ్ధిదారు యాసీన తెలిపారు. మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి 3 లక్షల రూపాయలు రుణం తీసుకుని డ్రాగన్ ఫ్రూట్ సాగుచేయడం జరుగుతున్నదని తెలిపారు. ఒకసారి పంటను వేస్తే 20 సంవత్సరాల పాటు పంట వస్తుందని తెలిపారు. అనంతరం కొత్తపల్లి లోని పట్టు పురుగుల యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అదే గ్రామంలో నాలుగు ఎకరాల భూమిలో కూరగాయలు, పండ్లు, చేపల పెంపకం చేపడుతున్న బోడ శ్రీకాంత్ తన తల్లి పేరున మహిళా సంఘం నుండి లక్ష రూపాయలు రుణం తీసుకుని పంటల సాగు చేసున్నానని తెలిపారు.అనంతరం లక్ష్మీ రావుల పల్లె గ్రామంలోని తుమ్మ రవళి మహిళా శక్తి పథకం క్రింద మహిళా సంఘం నుండి రుణం తీసుకొని పాల ఉత్పత్తి, వ్యాపారం ప్రారంభించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.బ్యాంకు లింకేజ్ క్రింద తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆదాయ మార్గాలు ఎంచుకొని ఆ దిశగా వ్యాపారాలు నిర్వహించుకుని ఆర్థిక అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ రావు, డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహ రావు , తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ పాల్గొన్నారు.

మేయర్‌పై అనర్హత వేటు వేయాలి

జిల్లా కలెక్టర్‌కు కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ ఫిర్యాదు

కరీంనగర్ ప్రతినిధి, (జనంసాక్షి): అక్రమ లేఅవుట్ల ద్వారా ప్రభుత్వ భూమి అయిన స్మశాన వాటిక, చెరువు శిఖం స్థలాల కబ్జాకు పాల్పడిన కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు పై చర్యలు చేపట్టి అనర్హత వేటు వేయాలని కోరుతూ 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ గురువారం జిల్లా కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ గా ఉన్న యాదగిరి సునీల్ రావు కార్పొరేషన్ పరిదిలోని రేకుర్తి 18వ డివిజన్లో సర్వే నెం. 65ని ప్రభుత్వ భూములు అయిన దళితులు స్మశాన వాటిక, చెరువు శిఖం భూముల్లో ఎలాంటి లే-అవుట్ భూమిని అక్రమంగా కబ్జాకు పాల్పడమే కాకుండా గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో యాదగిరి సునీల్ రావు పేరుతో 4 డాక్యుమెంట్లు (5494/2023, 5495/2023, 5496/ 2023, 5497/2023), ఆయన భార్య అపర్ణ పేరుతో 5 డాక్యుమెంట్లు (5498/2023, 5499/2023, 5500/2023, 5501/2023, 5502/2023) రిజిష్టర్ చేయించుకున్నారు. ఈ స్థలానికి ఆనుకొని ఉన్న సర్వే నెం. 55లో గతంలో గ్రామ పంచాయితీ నిధులు రూ.15 లక్షలతో దింపుడు కల్లం గద్దె, బోరు బావి, స్నానాల గదులను నిర్మించి అప్పటి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా 2017 జనవరి 13న ప్రారంభించారు. ప్రభుత్వ భూమి అని తెలి సి కూడా భాధ్యత గల మేయర్ పదవిలో ఉండి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని మున్సిపల్ అధి కారుల సహకారంతో ఆ నిర్మాణాలను ఉద్దేశ్యపూ ర్వకంగా తొలగించారు. ఇలా స్మశాన వాటిక, చెరువు శిఖం కబ్జాకు పాల్పడడమే కాకుండా, 9 వేర్వేరు ప్లాట్లను కొనుగోలు చేసి వాటికి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేసి రహదారులను కూడా మింగేశారు. ఇలా అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడమే కాకుండా, అందులో ప్రభుత్వ భూములైన దళితుల స్మశాన వాటికలో నిర్మాణాలు కూల్చడంతో పాటు చెరువు శిఖం కూడా మింగేసిన మేయర్ పై మున్సిపల్ ఆక్ట్ 2019 సెక్షన్ 66(2) ప్రకారం చర్యలు చేపట్టి అనర్హత వేటు వేయాలని వినతిపత్రంలో కోరారు.

మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):ఇన్స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్,ఐ.యస్.ఆర్.డి, స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలంలో మహిళ సమాఖ్యా సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాదృమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మానసిక ఆరోగ్యం, అంశాల పై సమావేశంలో పాల్గొని గురువారం అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి మాట్లాడుతూ ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చిందని, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారని, ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నా యని, భావి భారతం ఆరోగ్య భారత దేశంగా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయిందన్నారు. విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారని, ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండా చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని, సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదని, అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయన్నారు. మానసికంగా ఆరోగ్యం ఉంటుందని కొలమానం ఒత్తిడి లేకుండా, చిన్న చిన్న విషయాలకు కోపగించుకోవడం, పని భారం మరియు పని చేస్తున్న సమయంలో సమయానికి పని కాకుంటే అధికారులు కొప్పడతారని, చిన్న చిన్న విషయాలకు గొడవపడి ఒంటరిగా ఉండడం,విద్యార్థులు చదువులో వెనకబడటం, పరీక్షల్లో తప్పడం ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు చేయడం మానసికంగా ఆరోగ్యంగాలేని కారణంగా ఇలాంటివి ఉన్నప్పుడు మానసిక ఆరోగ్య నిపుణులను సంప్రదించాలని, లేదా టెలి మానస్ సేవలు ఉచిత కాల్ సదుపాయం 14416, సామాజిక ఆరోగ్యం ఇరుగు పొరుగు వారు ఆరోగ్యంగా ఆనందంగా సంతోషంగా జీవిస్తే మనం కూడా అలలనే జీవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, ఎపీఎం శ్రీనివాస్, సంస్థ ప్రతినిదులు సాయి శ్రద్ధ, ఐశ్వర్య బాయి,వివిధ గ్రామాల అధ్యక్షులు, సి సిలు తదితరులు పాల్గొన్నారు.

వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

బాలసదనం,సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మిక తనిఖీ..

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) : హాస్టళ్ల నిర్వహణలో అధికారులు, సూపరింటెండెంట్లు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. గురువారం కరీంనగర్‌లోని బాలసదనం, సఖిసదన్, శిశుగృహ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ వసతి గృహాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. పిల్లలు, శిశువులు, వర్కింగ్ ఉమెన్స్ వివరాలను అడిగితెలుసుకున్నారు. హాస్టల్‌లో పిల్లల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వసతిగృహంలో ఉండేవారి అన్ని వివరాలను రికార్డు చేయాలని ప్రతి రికార్డును పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వసతిగృ హాల సూపరింటెండెంట్లు, వార్డెన్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శిశుగృహలోని శిశువుల కోసం అవసరమైన అన్ని సౌకర్యాలూ కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. బాలసదనం పాత భవనం స్థానంలో నూతన భవన నిర్మ

అదరగొట్టిన సుందర్

బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా

- రెండో టెస్ట్‌లో టీమిండియా ఆధిపత్యం
- న్యూజిలాండ్ 259 ఆలౌట్.. భారత్ 16/1

న్యూజిలాండ్‌తో రెండో టెస్ట్ లో టీమిండియా ఆధిపత్యం చెలాయి స్తోంది. గురువారం పుణె వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో ముందుగా బౌలింగ్‌లో సత్తా చాటిన టీమిండియా.. అనంతరం ఆచితూచి బ్యాటింగ్ చేసింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ 11 ఓవర్లలో వికెట్ నష్టానికి 16 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(0) డకౌటవ్వగా.. యశస్వి జైస్వాల్(6 బ్యాటింగ్), శుభ్‌మన్ గిల్(10 బ్యాటింగ్) మరో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టీమ్ సౌథీ ఓ వికెట్ తీసాడు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 79.1 ఓవర్లలో 259 పరుగులకు ఆలౌటైంది.డెవాన్ కాన్వే(141 బంతుల్లో 11 ఫోర్లతో 76), రచిన్ రవీంద్ర(105 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 65) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిచెల్ సాంట్నర్(51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 33) పర్వాలేదని పించాడు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్(7/59), రవిచంద్రన్ అశ్విన్(3/64) కివీస్ పతనాన్ని శాసించారు. 147 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే ఇన్నింగ్స్ ఆఫ్ స్పిన్నర్లే 10 వికెట్లు తీయడం ఇదే తొలిసారి.టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను ఓపెనర్లు టామ్ లాథమ్(15), డెవాన్ కాన్వే నిదానంగా నడిపించారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. తన తొలి ఓవర్‌లోనే టామ్ లాథమ్(15) వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్ కూడా జిడ్డు బ్యాటింగ్‌తో కాన్వేకు అండగా నిలిచాడు. అతన్ని అశ్విన్ కీపర్ క్యాచ్‌గా బోల్తా కొట్టించాడు. ఈ వికెట్ విషయంలో ముందుగా అంపైర్ నాటౌట్ ఇచ్చాడు. కానీ షార్ట్ లెగ్‌లో ఫీల్డింగ్ చేసిన సర్ఫరాజ్ ఖాన్.. రోహిత్ శర్మతో పట్టుబట్టి రివ్యూ తీసుకున్నాడు. రిప్లేలో బంతి బ్యాట్‌కు తాకినట్లు తేలడంతో విల్ యంగ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి రచిన్ రవీంద్ర రాగా.. న్యూజిలాండ్ 92/2 లంచ్‌బ్రేక్‌కు వెళ్లింది.సెకండ్ సెషన్‌లో డెవాన్ కాన్వే 109 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. రచిన్‌తో కలిసి ఆచితూచి ఆడిన అతను సెంచరీ దిశగా మారాడు. క్రీజులోప్రమాదకరంగా మారిన ఈ జోడీని అశ్విన్ విడదీసాడు. కాన్వేను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 62 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాన్వే ఔటైనా.. టామ్ బ్లండెల్‌తో కలిసి డారిల్ మిచెల్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. 83 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 59 పరుగుల భాగస్వామ్యంతో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని వాషింగ్టన్ సుందర్ విడదీసాడు. స్టన్నింగ్ డెలివరీతో రచిన్ రవీంద్రను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఈ వికెట్ న్యూజిలాండ్ పతనాన్ని శాసించింది. టామ్ బ్లండెల్‌ను కూడా ఇదే తరహాలో సుందర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో న్యూజిలాండ్ 201/5 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. చివరి సెషన్‌లోనూ వాషింగ్టన్ సుందర్ చెలరేగాడు. డారిల్ మిచెల్(18), టామ్ బ్లండెల్(3), గ్లేన్ ఫిలిప్స్(9), మిచెల్ సాంట్నర్ (33), టీమ్ సౌథీ, ఆజామ్ పటేల్‌లను పెవిలియన్ చేర్చి న్యూజిలాండ్ ను తక్కువ స్కోర్‌కే పరిమితం చేశాడు. కాగా వాషింగ్టన్ సుందర్ వికెట్ల వేటను ప్రారంభించాడు. మిగిలిన అన్ని వికెట్లను తన ఖాతాలోనే వేసుకుని కెరీర్‌లో ఉత్తమ గణాంకాలు అందుకున్నాడు. సుందర్ సాధించిన ఏడు వికెట్లలో అయిదు బౌల్డ్ చేయడంతోనే సాధించాడు. బంతిని గింగరాలు తిప్పుతూ న్యూజిలాండ్ బ్యాటర్లను బోల్తాకొట్టించాడు. అయితే ఇద్దరు కలిసి కివీస్ 10 వికెట్లు తీసిన అశ్విన్-సుందర్.. అరుదైన ఘనతలు సాధించారు. టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో అన్ని వికెట్లను పడగొట్టిన తొలి కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్ల భారత జోడీగా సుందర్ - అశ్విన్ రికార్డు సాధించారు. 92 ఏళ్ల భారత టెస్టు క్రికెట్ చరిత్రలో అంతకుముందు వరకు ఓ ఇన్నింగ్స్‌లో పది వికెట్లను కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్నర్లే తీయలేదు. ఈ ఆల్‌టైమ్ రికార్డును యాష్-వాషింగ్టన్ నెలకొల్పారు. కాగా, భారత్ గడ్డపై టెస్టుల్లో తొలి రోజు మొదటి ఇన్నింగ్స్‌లో పది వికెట్లు స్పిన్నర్లే తీయడం ఇది ఆరోసారి. ఈ ఘనతను అంతకంటే ముందు భారత్ నాలుగు సార్లు సాధించగా, ఇంగ్లండ్ ఒక్కసారి సాధించింది. ఇదే ఏడాది ధర్మశాల వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో భారత్ స్పిన్నర్లు తొలి రోజు పది వికెట్లు పడగొట్టాడు. అలాగే 1973లో (వర్సెస్ ఇంగ్లండ్), 1964లో (వర్సెస్ ఆస్ట్రేలియాపై), 1956లో (వర్సెస్ ఆస్ట్రేలియా) తీశారు. 1952లో భారత్‌పై ఇంగ్లండ్ స్పిన్లర్లు ఈ ఘతన సాధించారు.

వాషింగ్టన్ సుందర్.. ఆటతోనే సమాధానం

తొలి టెస్ట్ ను టీమిండియా కోల్పోయింది. బెంగళూరు వేదికగా జరిగిన ఆ టెస్టులో భారత్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో టీమిండియా పూణేలో జరుగుతున్న రెండో టెస్టుకు పకడ్బందీగా బరిలోకి దిగింది. రాహుల్, కులదీప్ యాదవ్, సిరాజ్ కు విశ్రాంతి ఇచ్చింది. వారి స్థానంలో వాషింగ్టన్ సుందర్, గిల్, ఆకాష్ దీప్ కు స్థానం కల్పించింది. ఇందులో గిల్, ఆకాష్ దీప్ విషయంలో పెద్దగా విమర్శలు రాలేదు. వాషింగ్టన్ సుందర్ ను జట్టులోకి తీసుకోవడం పట్ల చాలామంది నొసలు చిట్లించారు. అసలు అతడికి అవకాశం ఎందుకు ఇచ్చారంటూ సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశారు. అతడు పెద్దగా ఆడటం లేదని.. అతడి స్థానంలో ఇంకెవరికైనా అవకాశం కల్పించి ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. అయితే ఇలాంటి విమర్శకులందరికీ వాషింగ్టన్ సుందర్ తన ఆట తీరుతోనే సమాధానం చెప్పాడు. స్పిన్ కు సహకరిస్తున్న పూణే మైదానంపై బంతిని గింగిరాలు తిప్పాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 7 వికెట్లు పడగొట్టాడు. దీంతో తాను ఇలాంటి బౌలర్ నో.. తనను ఎందుకు ఎంపిక చేశారో విమర్శకులందరికీ అదిరిపోయే సమాధానం చెప్పాడు. న్యూజిలాండ్ జట్టు ఒకానొక దశలో 58 ఓవర్లకు 197/3 వద్ద పటిష్టమైన స్థితిలో నిలిచింది. ఆ సమయంలో రచిన్ రవీంద్ర (65), దారిల్ మిచెల్ (18) క్రీజ్ లో ఉన్నారు. 59 వ ఓవర్ లో బౌలింగ్ కు వచ్చిన వాషింగ్టన్ సుందర్.. తొలి బంతికే రచిన్ ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత బ్లండెల్ (3) ను కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. మిచెల్ ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. సాంట్నర్(33), సౌతి(5), ఆజాజ్ పటేల్(4) ను కూడా క్లీన్ బౌల్డ్ చేసి న్యూజిలాండ్ ఆట కట్టించాడు. మధ్యలో సాంట్నర్ కనుక 33 పరుగులు చేయకపోయి ఉంటే న్యూజిలాండ్ మరింత తక్కువ స్కోరుకే ఆల్ అవుట్ అయి ఉండేది. దాదాపు 45 నెలల విరామం తర్వాత జట్టులోకి వచ్చిన సుందర్.. అద్భుతమైన ప్రదర్శన చేశాడు. అక్షర్ పటేల్ ఉండగా.. వాషింగ్టన్ సుందర్ ఎందుకు? అని ప్రశ్నించిన వారందరికీ తన బౌలింగ్ తోనే సమాధానం చెప్పాడు. రవీంద్ర జడేజా, బుమ్రా వంటి బౌలర్లు వికెట్లు తీయలేక ఇబ్బంది పడుతున్నచోట.. ఏకంగా 7 వికెట్లు సాధించి తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు వాషింగ్టన్ సుందర్..

రెండో టెస్ట్‌కు సిరాజ్‌ను పక్కనపెట్టేసింది

మహమ్మద్ సిరాజ్ భారత తుది జట్టు నుంచి వేటుకు గురయ్యాడు. న్యూజిలాండ్ తో పుణె వేదికగా గురువారం ప్రారంభమైన రెండో టెస్ట్‌కు టీమిండియా మేనేజ్‌మెంట్ సిరాజ్‌ను పక్కనపెట్టేసింది. బెంగళూరు వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సిరాజ్ దారుణంగా విఫలమవడంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు మాత్రమే తీసిన సిరాజ్.. రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు. సిరాజ్ స్థానంలో యువ పేసర్ ఆకాశ్‌దీప్‌కు అవకాశం కల్పించారు. అయితే ఈ మార్పు అందరూ ఊహించినదే. ఎందుకంటే సొంతగడ్డపై సిరాజ్ ప్రదర్శన మరీ పేలవంగా ఉంది. ఈ ఏడాది పూర్తిగా ఫామ్ కోల్పోయిన సిరాజ్.. టెస్ట్‌ల్లో చెత్త గణంకాలు నమోదు చేశాడు. అయితే సిరాజ్ ఫామ్ కోల్పోవడానికి ప్రధాన కారణం దేశవాళీ క్రికెట్ ఆడకపోవడమేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో 4 మ్యాచ్‌లు ఆడిన సిరాజ్.. కేవలం 6 వికెట్లు మాత్రమే తీసాడు. సొంతమైదానం అయిన హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సిరాజ్ ఒక్క వికెట్ కూడా తీయలేదు. వైజాగ్ వేదికగా జరిగిన రెండో టెస్ట్ నుంచి అతనికి విశ్రాంతి ఇవ్వగా.. మూడో టెస్ట్ తొలి టెస్ట్‌లో రెండు వికెట్లు తీసాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ తీయలేదు. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌లోనూ సిరాజ్ దారుణంగా విఫలమయ్యాడు. మరోవైపు ఆకాశ్‌దీప్ మాత్రం దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో జట్టులోకి వచ్చాడు. ఇటీవల ముగిసిన దులీప్ ట్రోఫీలో 9 వికెట్లు తీసిన ఆకాశ్ దీప్.. బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్‌లో ఆకట్టుకున్నాడు.

ధోనీ వల్లే నా కెరీర్ నాశనమైంది!

భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి

భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి తన కెరీర్ ధోని వల్లే నాశనం అయిందని సంచనల ఆరోపణలు చేశాడు. 'ఇది జరిగి చాలా కాలం అయ్యింది. గడిచిపోయిన దాన్ని తిరిగి తవ్వకూడదని అనొచ్చు. కానీ నాకు ఇప్పటికీ, ఎప్పటికీ ఈ బాధ ఉంటుంది... టీమిండియా క్రికెటర్‌గా సరిగ్గా రాణించలేకపోయా ననే లోటు, నన్ను జీవితాంతం వెంటాడుతూనే ఉంటుంది.దానికి నేనేం చేయలేను. ఇది జీవితం.. అన్నీ మరిచిపోయి ముందుకు వెళ్లాల్సిందే.. నేను నా ఆటో బయోగ్రఫీ రాస్తే అందులో కచ్చితంగా అన్నీ బయటపెడతాను. నేను ప్లేయర్‌గా మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆడించకుండా కూర్చోబెట్టారు. అలా అవకాశం ఇవ్వకుండా నా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బ తీసి, క్రికెటర్‌గా నన్ను ఎదగకుండా కుట్ర చేశారు.. వెస్టిండీస్‌పై సెంచరీ చేసిన తర్వాత మళ్లీ మరో మ్యాచ్ ఆడడానికి 6 నెలల సమయం పట్టింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సురేష్ రైనా వంటి ప్లేయర్లు ఫెయిల్ అవుతున్నా కూడా వారికి వరుస అవకాశాలు దక్కాయి. సెంచరీ చేసిన తర్వాత 8 నెలల వరకూ నాకు ఎందుకు అవకాశం ఇవ్వలేదో ధోనీ ఇంతవరకూ సమాధానం చెప్పలేదు. నా క్రికెట్ కెరీర్ నాశనం అవ్వడానికి ధోనీయే కారణం.. ఆ ఫ్రస్టేషన్ నాలో ఎప్పటికీ పోదు.. ' అంటూ కామెంట్ చేశాడు భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి... 2008లో అంతర్జాతీయ ఆరంగ్రేటం చేసిన మనోజ్ తివారి, మొదటి మ్యాచ్‌లో 2 పరుగులు చేసి బ్రెట్ లీ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. మొదటి 5 మ్యాచుల్లో తక్కువ స్కోర్లకే అవుటైన మనోజ్ తివారి, 2011 డిసెంబర్‌లో జరిగిన వన్డే మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై సెంచరీ బాదాడు. 104 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచిన మనోజ్ తివారి, మళ్లీ మ్యాచ్ ఆడేందుకు 2012 జూలై వరకూ వెయిట్ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత 6 మ్యాచులు ఆడినా ఓ హాఫ్ సెంచరీ మినహా పెద్దగా పర్ఫామెన్స్ చూపించకపోవడంతో మళ్లీ టీమిండియా నుంచి పిలుపు దక్కించుకోలేకపోయాడు మనోజ్ తివారి.. మొత్తంగా తన కెరీర్‌లో 12 వన్డేలు, 3 టీ20 మ్యాచులు ఆడిన మనోజ్ తివారి, వన్డేల్లో ఓ సెంచరీ, ఓ హాఫ్ సెంచరీతో పాటు 5 వికెట్లు కూడా తీశాడు. 119 ఫస్ట్ క్లాస్ మ్యాచుల్లో 51.78 సగటుతో 27 సెంచరీలు, 35 హాఫ్ సెంచరీలతో 8752 పరుగులు చేసిన మనోజ్ తివారి, 163 లిస్టు ఏ మ్యాచుల్లో 5466 పరుగులు చేశాడు.

అశ్విన్ సిరాజ్ ఖాతాలో మైలురాయి

భారత క్రికెట్ జట్టు వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇప్పుడు టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్ క్రికెట్ జట్టుతో పుణెలో జరుగుతున్న రెండో టెస్టు సిరీస్‌లో అతను ఈ రికార్డును సాధించాడు. దీంతో పాటు ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) చరిత్రలో కూడా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. న్యూజిలాండ్‌పై మూడో వికెట్ తీసిన అశ్విన్ ఈ మైలురాయిని సాధించాడు. అశ్విన్ దింతో ఆస్ట్రేలియా దిగ్గజం నాథన్ లియాన్ (530)ను అధిగమించి ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక టెస్టు వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా నిలిచాడు. సుదీర్ఘమైన టెస్ట్ ఫార్మాట్‌లో ముత్తయ్య మురళీధరన్ (800), షేన్ వార్న్ (708), జేమ్స్ అండర్సన్ (704), అనిల్ కుంబ్లే (619), స్టువర్ట్ బ్రాడ్ (604), గ్లెన్ మెక్‌గ్రాత్ (563) మాత్రమే అశ్విన్ కంటే ఎక్కువ వికెట్లు తీశారు. ఇక మరోవైపు అశ్విన్ డబ్ల్యూటీసీ మూడు రౌండ్స్‌లో కలిపి మొత్తం 39 మ్యాచ్‌లు ఆడాడు.

అందులో అతను దాదాపు 20 సగటుతో 189 వికెట్లు పడగొట్టాడు.ఈ లిస్ట్ లో అశ్విన్ తర్వాత ఆస్ట్రేలియా స్పిన్నర్ 43 టెస్టుల్లో 26.70 సగటుతో 187 వికెట్లు పడగొట్టాడు. ఈ జాబితాలో 22.81 సగటుతో 175 వికెట్లు పడగొట్టిన ఆస్ట్రేలియా ఆటగాడు పాట్ కమిన్స్ మూడో స్థానంలో ఉన్నాడు. అయితే, అశ్విన్ మినహా మరే భారత బౌలర్ కూడా 150 వికెట్లను అందుకోలేకపోయారు. ఇక ప్రస్తుతం జరుగుతున్న టీమిండియా, న్యూజిలాండ్ రెండో టెస్ట్ మ్యాచ్ లో 4 వికెట్లు కోల్పోయి 198 పరుగులతో ఆడుతోంది.

భూమిని కోల్పోతున్న నిర్వాసితులకు

మార్కెట్ ధర నిర్ణయించాలి

రాజ్యసభ సభ్యుడు కేఆర్ సురేష్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 24 (జనం సాక్షి): సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్నీ పార్టీల ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో రాజ్యసభ సభ్యుడు కేఆర్.సురేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే ప్రయాణి కుల భద్రత, ఆస్పత్రి సౌకర్యాలను పెంచాలని సూచించారు.లోకల్ ప్యాసింజర్ రైల్వేల సమయపాలన లేక తీవ్ర జాప్యం జరుగుతుంద ని అన్నారు. జాప్యం కారణంగా రైల్వేలపై ప్రజలు విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని సమావేశంలో మాట్లాడారు. కొత్త రైల్వే లైన్ కారణంగా సామాన్య ప్రజలు, రైతులు భూ సేకరణలో భూములు కోల్పోతున్నారని చెప్పారు.భూమి ధరలు అమాంతం పెరుగుతున్నందున మార్కెట్ ధరను నిర్ణయించాలంటే రైల్వే ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, స్థానిక ప్రజాప్రతినిధులను, నాయకులను చేర్చాలన్నారు.

మచ్చ బొల్లారం డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట: కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్ అక్టోబర్ 24 (జనం సాక్షి): అల్వాల్ 133 డివిజన్ మచ్చ బొల్లారం లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ తెలిపారు. గురువారం మహాత్మా గాంధీ నగర్ లో రూ. 10 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో వేల కోట్ల రూపాయలతో డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సృజయ్, కాలనీవాసులు నరహరి, చిన్నయ్య, నరేష్, సత్యనారాయణ, నరేందర్ సింగ్, వెంకట్, మరియు నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సందీప్ రెడ్డి, దేవేందర్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ లీకేజీలను పరిశీలించిన ఏఈ రజిత

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24 (జనం సాక్షి) ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమి నేడు గ్రామంలో మిషన్ భగీరథ రజిత గ్రామంలోని మిషన్ భగీరథ లీకేజీలను పరిశీలించడం జరిగిందివాటిని పరిష్కరించి దిశగా కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి పాఠశాల విద్యార్థుల కోసం మేటీల మాదాపూర్ నుండి విద్యార్థులు బస్సు సౌకర్యం లేక నడుచుకుంటూ రావడం జరుగుతుంది ఇట్టి విషయం గమనించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి ఇబ్రహీంపట్నం డిఎం తో మాట్లాడారు వెంటనే స్పందించిన డిఎం రెండు రోజుల్లో బస్సు వచ్చేటట్టు ఏర్పాటు చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యాదగిరి నాయకులు జంగయ్య తదితరులు పాల్గొన్నారు

పర్యవేక్షణ లేక.. కళావిహీనంగా యాకూత్ పురా

- నియోజకవర్గంలోని ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని అధ్వానంగా పార్కులు

చంపాపేట్ అక్టోబర్ 24 (జనంసాక్షి) : జీహెచ్ఎంసీ అధికారుల పర్యవేక్షణ లోపం.. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా యాకూత్ పురా నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ ఉద్యానాలు అధ్వానంగా మారాయి. స్థానికులకు పచ్చదనం తోపాటు ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కులు.. నిర్వహణలేమితో కళావిహీనంగా దర్శనమిస్తు న్నాయి. వాటిల్లో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో సందర్శకులు అవస్థలు పడుతున్నారు. ఐఎస్ సదన్ డివిజన్లోని వార్డు 38 పార్కు, చౌరస్తాలోని జీహెచ్ఎంసీ పార్కుతోపాటు ఇతరప్రాం తాల్లోని ఉద్యానాలూ అభివృద్ధికి నోచుకోవడం లేదు. పార్కు ల్లోని మహిళలకు టాయిలెట్ లేక, మహిళలకు పాదచర్లకు వాకార్ ట్రాక్ మరమ్మతు చేయలేక, గడ్డి చెత్తాచెదారం తీసివేయక అధ్వానంగా కనిపిస్తున్నాయి. దీంతో వాటిల్లోకి నడక కోసం వచ్చే వాకర్లు, ఆహ్లాదం కోసం వస్తున్న సందర్శకు లకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై ఫిర్యాదు చేస్తున్నా సంబంధితశాఖ అధి కారులు పట్టించుకోవడం లేదని వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైనా ప్రజాప్రతినిధులు, ఉన్న తాధికారులు స్పందించి పార్కుల్లోని సమస్యలను పరి ష్కరించాలని కోరుతున్నారు.

ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని వార్డు నెంబర్ 38 ఉద్యానం దుస్థితి . పార్కు సీనియర్ సిటిజన్ల ఉద్యానంగా పేరుగాంచింది. ప్రస్తుతమిది నిర్వహణలేమితో సమస్యలకు నిలయంగా మారింది. పార్కులోని వాకింగ్ ట్రాక్ అధ్వానస్థితికి చేరడంతో.. ఉదయం నడక కోసం వచ్చే వృద్ధులు, మహిళలు అసౌకర్యానికి గురవుతున్నారు. పార్కు ముందు కాలిబాట పరిసరాల్లోనూ చెత్తచెదారం పేరుకుపో యింది. మరోవైపు, పగిలిపోవడంతో మ్యాన్ హెూల్ తేలడంతో నిల్వలతోనూ వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. ్ఐ ఎస్ సదన్ డివిజన్ చౌరస్తాలో ఉన్న జీహెచ్ఎంసీ పార్కులోని వాట ర్ ఫౌంటేన్ నిరుపయోగంగా మారింది. ఇది కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇందులోకూడా వ్యర్థాలు భారీగా పేరుకుపోవ డంతో సందర్శకులు ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు.. ఏపుగా పెరిగిన చెట్లకొమ్మలను సకాలంలో వాకర్ ట్రాక్ మరమ్మతు చేయలేక, మహిళలకు టాయిలెట్ లేక, చెత్త మరమ్మతు తీయలేక, నరికివేయకపోవడంతోనూ ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాకర్స్ చెబుతున్నారు.

కొండమల్లేపల్లిపై కాలుష్య భూతం

- కాలుష్య కేంద్రాలుగా డంపింగ్ యార్డులు..
- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు..



కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డుల్లో నిర్వహణ సరిగ్గా లేక కాలుష్య కేంద్రాలుగా మారిపోయాయి.వ్యర్థాల పునర్వినియోగం లేక చెత్తంతా పేరుకుపోయి చుట్టుపక్కల నివాసుల వారికి ఇబ్బంది కల్గుతోంది. దోమలు, ఈగల కారణంగా అనేక రోగాల బారిన పడుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే దుష్పరిణామాలు తప్పవని గ్రామ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

కొండమల్లేపల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి) : కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని డంపింగ్ యార్డుల్లో నిర్వహణ అస్తవ్యస్తం గా మారింది. వీటిని అధికారులు గంపగుత్తగా చెత్త వేసే ప్రదేశాలుగా మాత్రమే చూస్తున్నారు. వ్యర్థాల పునర్వినియోగాన్ని విస్మరించారు.పట్టణ ప్రాంతంలోని వివిధ వార్డుల నుంచి వచ్చిన చెత్తను రీసైక్లింగ్ చేయడం గ్రామపంచాయతీ బాధ్యత.నిబంధనల ప్రకారం ఎక్కడికక్కడ తడి, పొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉంటుంది.డంపింగ్ యార్డులోకి వెళ్లేముందు ప్రతి వాహనాన్ని సరిచూసుకోవాలి. తడిచెత్తను వర్మీకంపోస్టుకు తరలించి సేంద్రియ ఎరువులుగా మార్చాలి.పొడి చెత్తలోని గాజు, ప్లాస్టిక్ సీసాలు, సంచులు వేరుచేసి మట్టి, ఇసుకతో ఎరువులు తయారు చేయాలి. పట్టణంలో ఎక్కడా ఈ విధానం అమలు కావడం లేదు.డంపింగ్ యార్డుల్లో రీసైక్లింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు అవసరమైన సిబ్బంది అందుబాటులో లేకపోవ డమే ఇందుకు ప్రధాన కారణం.కొండమల్లేపల్లి పట్టణంలో జాను నాయక్ తండాకు వెళ్లి దారిలో పశువుల సంత కొంత దూరాన గ్రామపంచాయతీ అధికారులు డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. పట్టణంలోని అన్ని వార్డుల చెత్తను సేకరించి పశువుల సంత దగ్గర ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేయాలి. కానీ చెత్తను సేకరించే వారు దూరాన ఉన్న డంపింగ్ యార్డ్‌కు వెళ్లక పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ ప్రజలు నివాసం ఉంటున్న పరిసరాల వెనుక భాగాన డంపింగ్ ను ఏర్పాటు చేసుకొని గ్రామంలోని చెత్త మొత్తం పోగేశారు.పోగేసిన డంపింగ్ చెత్తకు అగ్గి పెడుతుండడంతో గత రెండు రోజులుగా విపరీతమైన పొగ, దుర్వాసన వస్తోంది.దాంతో శివజ్యోతి నగర్‌లో నివాసం ఉన్న ప్రజలందరికీ పొగ చుట్టేస్తోంది. వీటి నుంచి విడుదలయ్యే పొగతో జ్వరాలు, దగ్గు, జలుబు, శ్వాసకోస వ్యాధులు వస్తున్నాయి. జనావాసంలోనే చెత్తను కాల్చడంతో దట్టమైన పొగతో మూడు సంవత్సరాల లోపు చిన్నారులకు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధుల కు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి శివజ్యోతి నగర్ కాలనీలో ఉన్న డంపింగ్ ను నిషేధించాలని ప్రజలు అధికారులకు విన్నవించుకుంటున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ తో వస్తున్న దుర్వాసనల నుండి ప్రజలను కాపాడాలన్నారు.

జిహెచ్ఎంసి పారిశుధ్యంపై అడిషనల్ కమిషనర్ సమీక్ష

రాజేంద్రనగర్,అక్టోబర్24(జనంసాక్షి) : రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కార్యాలయంలో గురు వారం పారిశుద్ధ్య అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాల యంను సందర్శించి, నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ కె. రవికుమార్ జిహెచ్ఎంసి పరిధిలో చెత్త సేకరణ పాయింట్ల వద్ద ఎప్పటికప్పుడు తొలగించుట, నవంబర్ నెల మొదటి వారం నుండి 100 శాతం డోర్ ప్రారంభించబ

అందర్నీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలి

- మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడే మహిళా సాధికారత
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- 2047 వరకు వికసిత్ భారత్ కావాలి
- ఐదేండ్లలో సాగులోకి 30 లక్షల ఆయకట్టు : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట ప్రతినిధి, అక్టోబర్ 24 (జనంసాక్షి) : సమాజంలోని అందరినీ అభివృద్ధిలో భాగస్వాముల్ని చేయాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. సూర్యాపేట కలెక్టరేట్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌లతో కలిసి జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో ఆయన గురువారం పాల్గొన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్‌కు తెలిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలలో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళలను సమాజానికి తెలియజేయాలని అప్పుడే ఇతరులు వారిని స్ఫూర్తిగా పొంది అభివృద్ధి చెందుతారని అన్నారు.మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని, సమాజంలో ఉన్న చివరి మనిషి వరకు అభివృద్ధి ఫలాలు చేరాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశంలోని ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వామ్యం అయితే వికసిత్ భారత్ సాధ్యమన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయని, ప్రత్యేకించి విద్యలో 2024లో పదో తరగతిలో 96.91శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు.విద్యార్థులకు తరగతి గదుల్లో విద్యతోపాటు చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, చిన్న చిన్న పరికరాల వంటివి తెలియజేస్తే వారు ఇంకా విజ్ఞానవంతులు కావడానికి అవకాశం ఉందని అన్నారు.ప్రతి విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ద్వారా వారు ఎక్కువ జ్ఞానాన్ని పొందేందుకు ఆస్కారం ఉందన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని చెప్పారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లాలోని ముఖ్యమైన దేవాలయాలు, మసీదులు, బౌద్ధ స్థలాలు, చర్చిలతోపాటు, గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం ,విద్య, వ్యవసాయం, ఉద్యానం,సంక్షేమం ,నీటిపారుదల, విద్యుత్, పౌర సరఫరాలు తదితర ముఖ్యమైన శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలను పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాలలో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్ తో పంచుకున్నారు.పేరిణి రాజ్ కుమార్ ,వాలీబాల్ ప్లేయర్ సుధాకర్ రెడ్డి, నేషనల్ కబడ్డీ ప్లేయర్ రవీందర్ రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు గ్రహీత మధుసూదన్ రావు, విద్యారంగంలో కృషి చేసిన వెంకటేశ్వర్లు ,కాటుకూరి చంద్రారెడ్డి, తూము శ్రీనివాసరావు, వీర మహాదేవ్, ఉమారాణి పంచాయతీ కార్యదర్శి ,కొత్త భద్రయ్య చారి, షేక్ ముస్తఫా ,డాక్టర్ ఆనంద్, డాక్టర్ నందగోపాల్, అడ్వకేట్ శశిధర్, ప్రొగ్రెసివ్ ఫార్మర్ శేషు కుమార్, ఉత్తమ వ్యవసాయ జర్నలిస్టు ఎం.గోపయ్య ,కవి పెద్దిరెడ్డి గణేష్ ,థియేటర్ ఆర్టిస్టు వేముల వెంకటేశ్వర్లు, షీలా అవలీల, కవి, ఉపాధ్యాయుడు, రచయిత జి.వెంకటేశ్వర్లు, సిమెంటు ఇండస్ట్రీ డివిఎస్సార్ రాఘవరావు, వేముల నాగరాజు ,కెమికల్ ఇంజనీర్ రమేష్ బాబు, సాగర్ సిమెంట్ రమణమూర్తి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు దివ్య భవాని, ఎడవల్లి అనిల్ కుమార్ తదితరులు మాట్లాడారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ,జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్ నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన,సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ,తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఘనంగా సన్మానించారు.

ఐదేండ్లలో సాగులోకి 30 లక్షల ఆయకట్టు
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోళ్లకై 20 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో ఖరీఫ్ పంట రికార్డ్ స్థాయిలో దిగుబడి కానున్నట్లు పేర్కొన్నారు.దాదాపు 150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందన్న అంచనా వేస్తున్నట్లు తెలిపారు.గురువారం సూర్యాపేట కలెక్టరేట్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ జిల్లా అధికారులతో పాటు జిల్లాకు చెందిన వివిధ రంగాలలో నిష్ణాతులు,స్వాతంత్ర్య సమర యోధులు,సమాజ సేవకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసంలో రాష్ట్రంలో నీటిపారుదల అభివృద్ధిని, సూర్యాపేట ప్రాశస్త్యాన్ని గవర్నర్ కు వివరించారు.ముందెన్నడూ లేని రీతిలో తెలంగాణా రాష్ట్రంలో సన్నాలు పండించినందుకు గాను 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సశ్యశ్యామలంగా రూపుదిద్దేందుకు గాను నీటిపారుదల రంగం మీద 28వేల కోట్లు ఖర్చు పెడుతుందన్నారు.ప్రాజెక్ట్ ల నిర్మాణాలతో పాటు అనకట్టల ఆధునీకరణ పనులను వేగవంతంగా జరిపేందుకు గాను ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం కొత్తగా సాగులోకి లక్ష ఎకరాల కొత్త ఆయకట్టును సాగులోకి తేవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అన్నారు. మొత్తం ఈ ఐదేండ్ల కాలంలో 30 లక్షల కొత్త ఆయకట్టును సాగులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.జనవరి నుండి రాష్ట్రంలో తెల్ల కార్డు దారులందరికి సన్న బియ్యం అందించనున్నట్లు చెప్పారు. సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చేస్తామన్నారు. చారిత్రాత్మకమైన నేపథ్యానికి సూర్యాపేట బలమైన పునాదులు వేసిందన్నారు.జాగీర్దారులకు, జమీందారుల,వ్యతిరేకంగా ఉద్యమించింది ఈ గడ్డ మీద నుండే నని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గవర్నర్ దృష్టికి తీసుకువచ్చారు.

ఏసిబి వలలో అవినీతి చేపలు

- కాంట్రాక్టర్ నుండి డబ్బులు డిమాండ్..
- రూ. 20వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఉద్యోగులు..
- జయశంకర్ జిల్లాలో ఘటన..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ఏసీబీ వలలో మూడు అవినీతి చేపలు చిక్కాయి. ఒక కాంట్రాక్టర్ నుండి లంచంగా డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు గురువారం వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వివరాలిలా ఇలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న పంచాయతీ రాజ్ శాఖ ఈఈ సంపతి దిలిప్ కుమార్, కలెక్టరేట్ లోని పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్, ఏటీవో తహలాల్ల చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ వలపదాసు శోభారాణిలు ఏసీబీకి చిక్కారు. మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన సదానందం అనే కాంట్రాక్టర్ తాను పంచాయతీరాజ్ కు సంబంధించి చేసిన రోడ్డు పనులకు రూ.4.20 లక్షలు రావాల్సి ఉన్నది. దీనికి బిల్లులు చెల్లించేందుకు ముగ్గురు కలిసి రూ. 20వేలు డిమాండ్ చేశారు. దీంతో సదర్ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో గురువారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కలెక్టరేట్ లోని పంచాయితీ రాజ్ శాఖలో తనిఖీలు నిర్వహించి, విచారణ చేపట్టారు. తదుపరి వీరిని వరంగల్ కోర్టులో హాజరుపర్చనున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా కోటి విరాళం



హైదరాబాద్, అక్టోబర్ 24 (జనంసాక్షి) : ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు అందుతూనే ఉన్నాయి. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం అందజేసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్‌లు ఇందుకు సంబంధించిన చెక్‌ను అందజేసారు. దీనికి స్పందిస్తూ వారికి సిఎం రేవంత్ అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

- సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 24 (జనంసాక్షి) : సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. డబ్బు సంపాదించడానికి, ఖ్యాతిని పెంపొందించడానికి కొన్ని సంవత్సరాలు పడుతుందని, అదే దానిని మొత్తం అకస్మాత్తుగా నాశనం చేయడానికి కొన్ని నిమిషాల సైబర్ నేర సంఘటన చాలు అని అన్నారు. కానీ దాని ప్రభావం నుంచి కోలుకోవటానికి ఒక జీవితం మొత్తం పడుతుందని తెలిపారు. అందుకే సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరమని, ఆశపడితే మోసపోయినట్లేనని తెలిపారు. ఇటీవల కాలంలో చదుకున్న వాళ్లే ఎక్కువగా సైబర్ నేరాల భారిన పడుతున్నారని గుర్తు చేశారు. ఉద్యోగస్తులు, పారిశ్రామికవేత్తలు, డాక్టర్లు, కార్పొరేట్ సెక్టార్, రియల్టర్స్, మరి ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఈ మోసాలకు గురవుతున్నారని, లక్షలు, కోట్ల రూపాలను సైబర్ నేరగాళ్ల పాలు చేస్తున్నారని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్లు తయారు చేసే వాళ్లు సైతం మోసపోతున్నారంటే ఈ నేరాల పట్ల ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్ బాధితులు అత్యాశ కానీ, తొందరపాటుతో కానీ, భయం తో కానీ, ఓవర్ కాంఫిడెన్స్, అర్జెన్సీ వల్ల కానీ లేదా అది నిజమైన బిజినెస్ అని నమ్మడం మూలానా వాళు ళ సైబర్ నేరస్థులు కారు అని అంచనాతో మోసపోతుంటారని తెలిపారు. పార్ట్ టైం జాబుల పేరిట(మహిళలతో సహ),పెట్టుబడులు, ట్రేడింగ్ ల పేరుతో పెద్దమత్తంలో ఎంత డబ్బు పోగొట్టుకుంటున్నారో మనం చూస్తున్నామన్నారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930 నెంబర్‌కు కాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఇథనాల్‌పై ఐక్యంగా తిరుగుబాటు

పెద్ద ధన్వాడకు పెద్దఎత్తున తరలివచ్చిన రైతులు, ప్రజలు

- ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బైటాయింపు
- పోలీసులు సముదాయించినా ససేమీరా అంటూ ఆందోళన
- పరిస్థితిపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్, పోలీసు అధికారులు!

రాజోలి/జోగులాంబ గద్వాల, అక్టోబర్ 24 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడలో ఏర్పాటు చేసేందుకు పూనుకున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ఊరూవాడా కదిలింది. కాలుష్య భూతాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తరిమికొడతామని రైతులు, స్థానికులు భీష్మించారు. గురువారం ఉదయం నుంచే ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల కలిగే నష్టాలను బహిరంగంగా చర్చకు పెట్టారు. ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసులు, రాజోలి మండల పోలీసులు కూడా ఆరా తీసినట్టు తెలిసింది. పనులు జరిగేచోట ఆందోళనలు జరగనున్నాయనే సమాచారంతో పోలీసులు ఉదయాన్నే అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ క్రమంలో పెద్దధన్వాడతో పాటు చిన్న ధన్వాడ, నాసునూరు, నౌరోజీ క్యాంప్, తాండ్రపాడు తదితర గ్రామాల నుంచి ఒక్కొక్కరుగా ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. ఉదయం 8 గంటల నుంచే బైటాయించి ఫ్యాక్టరీకి వ్యతిరేక నినాదాలు చేశారు. కాలుష్యం వెదజల్లనున్న పరిశ్రమను ఇక్కడి నుంచి వెంటనే తరిమివేయాలని, తమ ప్రాణాలను రక్షించాలని డిమాండ్ చేశారు. నీళ్లు, గాలి కలుషితమైతే తమ మనుగడకే ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని సద్దుమణిగించేందుకు యత్నించినా రైతులు ససేమీరా అన్నారు. చివరకు మూకుమ్మడిగా ఫ్యాక్టరీని తరలించాలని పత్రాలపై సంతకాలు చేసి తహసీల్దార్, పోలీసు అధికారులకు అందజేశారు.

ఆరాతీసిన జిల్లా ఉన్నతాధికారులు

పెద్ద ధన్వాడలో ప్రజల నుంచి ఎదురవుతున్న వ్యతిరేకతను, అక్కడి పరిస్థితిని గురించి జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కూడా ఆరా తీసినట్టు తెలిసింది. వందలాది మంది అక్కడికి చేరుకోవడంతో అసలు విషయాన్ని రెవెన్యూ అధికారుల ద్వారా తెలుసుకున్నట్టు సమాచారం. అయితే కంపెనీకి ఉన్న అనుమతి పత్రాలను చూపకుండా ఫ్యాక్టరీ పనులు చేస్తున్నారని, ఆ పేపర్లు ఇస్తేనే అసలు నిజాలు తెలుస్తాయని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సోమవారం జిల్లా కలెక్టర్‌ను కూడా సంప్రదించి ఫ్యాక్టరీ పనులు ఆపాలని విన్నవిస్తామని తెలిపారు. మరోవైపు అనుమతి పత్రాలు చూపెట్టిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించుకోవాలని తహసీల్దార్ సైతం సూచించారు.

దర్యాప్తు చేసి నివేదిక పంపుతాం..

ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఎటువంటి పనులనైనా ప్రోత్సహించబోమని తహసీల్దార్ రామ్మోహన్, సీఐ టాటాబాబు, ఎస్ఐ జగదీశ్వర్ తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణ ప్రదేశంలో ప్రత్యేక బృందం దర్యాప్తు జరిపి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు పోలీస్, రెవెన్యూ సిబ్బంది హామీనిచ్చారు.

హుజూరాబాద్‌లో శేఖర్‌రావు ప్రచారం

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి) : హుజురాబాద్ నియోజకంలోని జమ్మికుంట, ఈల్లందకుంట, హుజూరాబాద్, పలు ప్రాంతాలలో ఓటు అవగాహన కార్యక్రమం గురించి పట్టభద్రులను కలిసి ఓటు నమోదు చేసుకోవాలని యాదగిరి శేఖర్ రావు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా, అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం 2000 రూపాయలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 1,82,000 మంది ప్రవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 10 లక్షల బీమా కోసం, పదిలక్షల ఆరోగ్య సంరక్షణ కోసం ఆ నిధులను ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయుల తరపున మాట్లాడే గళం గా ఉండడానికి తాను ముందుకు వచ్చానని అన్నారు. 22 సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థల సమస్యలపై పోరాటం చేశానని అన్నారు. ఇంతే కాకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసిన విషయం అందరికీ విధితమేనని అన్నారు. తాను ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నట్లు తనకు అన్ని విద్యార్థి సంఘాల, రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల మద్దతు ఉందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా తమకు తెలిసిన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని అలాగే మీ సమస్యలపై పోరాటం చేసే మీ వెన్నంటి ఉండే యాదగిరి శేఖర్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శేఖర్ రావు తో పాటు, జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత సుధాకర్ రావు, ట్రస్మా నాయకులు సంపత్ రావు, ప్రతాపరెడ్డి, మల్లారెడ్డి, వకులాభరణం వెంకటేశ్వర్లు, కోమల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బత్తుల రాజ్ కుమార్, కోటేశ్వర్, మాడిశెట్టి ప్రసాద్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు
'అల్ఫోర్స్' విద్యార్థులు ఎంపిక

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి) : ఫుట్బాల్ క్రీడ విశ్వ క్రీడని, ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని ఈ క్రీడలో పాల్గొనడానికి ఆసక్తి చూపుతానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల కాలంలో గోదావరిఖనిలో నిర్వహించినటువంటి జోనల్ స్థాయి ఎస్.జి.యఫ్ అండర్ 14 ఫట్బాల్ ఎంపిక పోటీలలో పాఠశాలకు చెందిన యన్. నిశితల్, 8తరగతి, డి. సహస్రరెడ్డి, 9వ తరగతి, యం.డి ముక్రామ్, 8వ తరగతి, హేమంత్, 9 వ తరగతి లు అసమాన ప్రతిభను కనబరచడమే కాకుండా త్వరలో మహబూబ్ నగర్ లో నిర్వహించబోయే ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా విద్యార్థులకు పుష్పగుచ్చాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ఘనవిజయాల వైపు ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370